ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

నిజామాబాద్ : fb.com/vaartha

Published from Nizamabad, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

7-3-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 36 పేజీలు: 10+4 వెల: 6.50


దేశంలోనే తొలిసారి మత్స్యకారుల పార్టీ 5లో

గ్యాస్ సిలిండర్ల పేలుడు: ఐదుగురు సజీవ దహనం

## కుండపోత.. మంచువాన


పాక్‌లో 35 మందిపైగా మృతి

మరో 43 మందికి తీవ్ర గాయాలు



**పెషావర్, మార్చి 6:** పాకిస్థాన్‌లోని వాయవ్య దిక్కున ఉన్న ఖైబర్‌ఫక్తూన్‌క్వాప్రావిన్స్‌లో గడచిన ఐదురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, విపరీతమైన మంచు కుండపోతకు 35 మంది చనిపోయినట్లు అదికారులు వెల్లడించారు. భారీ వర్షాలకు తోడు తీవ్రస్థాయిలో మంచుకుస్తుండటం కూడా ప్రజలకు తీరని ఇక్కట్ల పాలుచేసింద.ఇ రోడ్డు, రైలు మార్గాలు పాకిస్థాన్‌లో అనేక చోట్ల దెబ్బతిన్నాయి. ఉత్తరంవైపున ఉన్న గిల్గిట్ బాల్టిస్టాన్‌ప్రాంతంలో ఈ నష్టం మరింతగా ఉంది. కారకోరమ్ హైవేకు అనుసంధానంగా ఈప్రాంతం ఉంది. బాల్టిస్టాన్ రోడ్డుతోపాటు ఇతర మేజర్ రోడ్లన్నీ కూడా మూడురోజులుగా స్తంభించిపోయాయి. వేలాదిగా పర్యాటకులు, ప్రయాణీకులు, వర్తకులు వివిధ కూడళ్లలో నిలిచిపోయారు. నైరుతి ప్రాంతంలో భారీ ఎత్తున మంచుకురుస్తూ పగటి పూటను మొత్తం మాయం చేసింది. క్వెట్టాతోపాటు బెలూచిస్తాన్‌లోని ఇతర ఉత్తర ప్రాంతాల్లో హిమనీనదాలను తలిపంచేటట్లుగా మంచుకురుస్తోంది. 35 మంది చనిపోగా 43 మంది గాయాలపాలయానయరు. వర్షాలు, మంచుకారణంగా అనేక చోట్ల ప్రమాదాలు జరిగాయని వెల్లడించారు. పాకిస్తాన్‌ప్రకృతి వైపరీత్యాల నివారణ సంస్థ పిడిఎంఎ ఒక ప్రకటన చేస్తూ ఖైబర్‌ఫక్తూన్‌క్వా ప్రాంతంలోనే ఈ వైపరీత్యం ఎక్కువ ఉందని 46 ఇళ్లు పూర్తిగా ధ్వంసం అయినట్లు వెల్లడించింది. చార్‌సద్దా, దిగు దిర్, ఎగువ దిర్, మలాకాండ్, మహ్మండ్, బన్ను, ఖైబర్, బజౌర్, నౌషేరా, పెషావర్ ప్రాంతాల్లో ఈప్రభావం ఎక్కువ ఉంది.

# రాష్ట్రాభివృద్ధికోసం మోడీనైనా ఎదిరిస్తా



బుధవారం మహబూబ్‌నగర్‌లో 'ప్రజాదీవెన సభకు హాజరైన ప్రజలు

ఎలాంటి కేడీనైనా లెక్కచేయను

పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా తేవడంలో బిఆర్ఎస్, బిజెపి విఫలం

11న 'ఇందిరమ్మ ఇళ్లు' ప్రారంభం

3 నెలల్లో 30 వేల ఉద్యోగాలిచ్చాం

2034 దాకా కాంగ్రెస్ దే అధికారం

పాలమూరు 'ప్రజాదీవెన' సభలో సిఎం రేవంత్



సభలో అభివాదం చేస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని కేడీ కేసీఆర్‌ను అయినా, ఢిల్లీలోని ప్రధాని మోడీని అయిన రాష్ట్రాభివృద్ధి కోసం ఎదురిస్తామని, పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వని, తీసుకురాని బీఆర్ఎస్, బీజేపీలకు పాలమూంరులో ఓట్లు అడిగే హక్కు లేదని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. >>2



బుధవారం హైదరాబాద్‌లో ఎన్‌డిఎస్ఎ బృందంతో సమావేశమైన మంత్రి ఉత్తమ్

## ఈ బ్యారేజికి దారేది?

ఎన్‌డిఎస్ఎ బృందంతో మేడిగడ్డపై చర్చించిన మంత్రి ఉత్తమ్

నివేదిక ఆధారంగా నిర్మాణసంస్థపై చర్యలు

నెల రోజుల్లో తాత్కాలిక నివేదిక ఇవ్వాలని కోరిన మంత్రి

**హైదరాబాద్,మార్చి 6,ప్రభాతవార్త :** ప్రపంచంలోని అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ బ్యారేజిల సామర్థ్యంను గణచేయడానికి పరీక్షలు నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి నలమడ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. జాతీయ ఆనకట్టల భద్రతా ప్రాధికార సంస్థ చంద్రశేఖర్ అయ్యర్‌తో ఏర్పాటు చేసిన ఆరుగుసభ్యుల బృందం హైదరాబాద్‌కు రాగా వారితో రాష్ట్రనీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమావేశమై కాళేశ్వరం ప్రాజెక్టు వివరాలు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.మేడిగడ్డ ప్రాజెక్టు ప్రారంభం నుంచి >>2

నేడు మేడిగడ్డకు ఎన్‌డిఎస్ఎ బృందం 7లో

## రేవంత్ ప్రజలనే కాదు.. కాంగ్రెస్‌నూ మోసగిస్తున్నారు 7లో

100 రోజుల పాలనలో ఏముందని ప్రజలు ఓటేయాలి?

మీడియాతో చిట్‌చాట్‌లో మాజీ మంత్రి హరీష్

## అక్టోబర్‌లో గ్రూప్-1 పరీక్షలు 2లో

గ్రూప్‌ల పరీక్ష తేదీలు ప్రకటించిన టిఎస్‌పిఎస్సీ






కోల్‌కతాలో బుధవారం అండర్‌వాటర్ మెట్రో టన్నెల్ మార్గాన్ని ప్రారంభించిన అనంతరం విద్యార్థులతో కలిసి రైల్లో ప్రయాణించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

# నీటి అడుగున మెట్రో..

## ప్రారంభించి ప్రయాణించిన ప్రధాని మోదీ

**కోల్‌కతా, మార్చి 6:** భారత్‌లో తొలిసారిగా నీటి అడుగున మెట్రో రైలు పరుగులు పెట్టింది. పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలో నిర్మించిన తొలి అండర్‌వాటర్ మెట్రో టన్నెల్ మార్గాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి అందులో ప్రయాణించారు. ఎస్‌ప్లనేడ్ నుంచి హౌడా మైదాన్ స్టేషన్ వరకు ప్రధాని వెళ్లారు. ప్రధాని వెంట బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సుకాంత మజుందార్, ఎమ్మెల్యే సువేందు అధికారి మెట్రో రైలులో ప్రయాణించారు. ఈ సందర్భంగా మెట్రో సిబ్బందితో ప్రధాని ముచ్చటించారు. నదీగర్భ రైలు ప్రయాణ విశేషాలను సిబ్బంది వివరించారు. దీంతో పాటు రాష్ట్రంలోని పలు మెట్రో ప్రాజెక్టులను మోదీ బుధవారం ప్రారంభించారు. దేశంలో తొలిసారి 1984లోనే మెట్రో సేవలు మొదలైంది కోల్‌కతా నగరంలోనే. తాజాగా నీటి అడుగున మెట్రో రైలు పరుగులతోనూ మరో సరికొత్త రికార్డును తన ఖాతాలో వేసుకుంది. కోల్‌కతా ఈస్ట్-వెస్ట్ మెట్రో కారిడార్ కింద దాదాపు రూ.120 కోట్ల వ్యయంతో ఈ సొరంగ రైలు మార్గాన్ని హుగ్లీ నది దిగువన నిర్మించారు. కోల్‌కతా ఈస్ట్-వెస్ట్ మెట్రో మార్గం పొడవు మొత్తం 16.6 కిలోమీటర్లు కాగా, 10.78 కిలోమీటర్లు భూగర్భంలో ఉంటుంది. ఇందులో హౌడా మైదాన్ నుంచి ఎస్‌ప్లనేడ్ స్టేషన్ల మధ్య 4.8 కిలోమీటర్ల మేర ఉన్న లైనులో భాగంగా 520 మీటర్ల పొడవైన అండర్‌వాటర్ మెట్రో టన్నెల్ నిర్మించారు. నదిలోని ఈ దూరాన్ని 45 సెకన్లలో దాటే మెట్రోరైలు కోల్‌కతా ప్రయాణికులకు సరికొత్త అనుభూతిని అందిస్తుంది.

# 12న రాష్ట్రానికి అమిత్ షా

**హైదరాబాద్, మార్చి 6 ప్రభాతవార్త:** కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలంగాణకు వస్తున్నారు. ఎల్‌బి స్టేడియంలో బూత్ కమిటీ అధ్యక్షులు, ముఖ్యనేతల సమావేశం ఈ నెల 12వ తేదీన జరగనుంది, ఈ సమావేశంలో అమిత్ షా పాల్గొననున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పార్టీ నేతలకు దిశానిర్దేశం చేయనున్నారు. రాష్ట్రంలో ఈ సారి లోకసభ ఎన్నికల్లో మెజారిటీ సీట్లు గెలుచుకునే లక్ష్యం గా బిజెపి వ్యూహాలు రచిస్తోంది. ఇప్పటికే పార్టీ అగ్రనేతలు తెలంగాణాపై ఫోకస్ పెట్టారు. ఇప్పటికే 17 లోకసభ నియోజకవర్గాలను కవర్ చేస్తూ బిజెపి నేతలు విజయ సం కల్పయాత్ర చేపట్టిన సంగతి తెలిసిందే. మరో వైపు ఇతర పార్టీల్లోని అసంతృప్త నేతలను తమ పార్టీలోకి తీసుకుని వచ్చేందుకు కసరత్తు చేపడుతున్నారు. తాజాగా ప్రధానమంత్రి నరేంద్రమోడి రాష్ట్రంలో పర్యటించి నేతల్లో ఉత్సాహం నింపారు. ఈనెల 12వ తేదిన కేం ద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్రానికి వస్తు న్నారు. ఎల్‌బి స్టేడియంలో జరిగే బిజెపి బూ త్ కమిటీ అధ్యక్షులు ఆపైస్థాయి నేతల సమా వేశానికి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. పార్లమెంటు ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై నేతలకు వివరించనున్నారు. 17 ఎంపి సీట్లే లక్ష్యంగా పనిచేయాలని నేతలకు దిశానిర్దేశనం చేయనున్నారు.

## ఈ బ్యారేజికి దారేది?

>> నెలకొన్న బాలారిష్టాలు గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో పెరిగిపెరిగి అక్టోబర్ 21న ఏడో బ్లాక్ పియర్స్ కుంగిపోయి ప్రస్తుతం ఆ బ్యారేజ్ శిథిలావస్థకు చేరిన తీరును నిపుణుల కమిటీకి వివరించారు. మేడిగడ్డ బారేజ్ లక్షల కోట్ల మూలధనవ్యయంతో నిర్మించడం వల్ల అది పేకమేడలే కూలిపోవడాన్ని యోచించి జలశక్తి మంత్రిత్వశాఖకు ఒక నిపుణుల కమిటీ పంపాలని లేఖరాసి కోరామని అందుకు స్పందించి కమిటీ వేయడం హర్షణీయమని ఆయన అన్నారు.మేడిగడ్డ పిల్లర్లు కుంగిపోయిన అంశం పునరుద్ధరణచేసే అంశం నిపుణులు నిర్ధారించుకొని నివేదిక ఇవ్వడానికి తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాల సమాచారం అందిస్తుందని ఆయన ఈ సందర్భంగా నిపుణుల కమిటీ హామీ ఇచ్చారు. ఎన్‌డీఎస్‌ఎ నిర్దేశించిన విధివిధానాల ప్రకారం నాలుగునెలలు నివేదిక ఇవ్వడానికి పట్టే అవకాశం ఉన్నప్పటికి దానిని వర్షాకాలంలోగా మరమ్మత్తు చేసేందుకు వీలై నంత త్వరగా తాత్కాలిక నివేదిక నెలరోజులలో ఇవ్వాలని ఆయన కోరారు. బ్యారేజి డ్యామేజికి బాధ్యులు ఎవరు? డ్యామేజి అవ్వడానికి కారణాలు ఏమిటి? తెలిపే వర్షాకాలం రాకముందే బ్యారేజిని మరమ్మత్తు చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన నిపుణులకు వివరించారు.వర్షాలు రాకముందు శిథిలమైన మేడిగడ్డ నిర్మాణను సంరక్షణ చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై కూడా సూచనలు చేయాలని మంత్రి నిపుణులను కోరారు. ఎన్‌డీఎస్‌ఏకు పూర్తి సహకారం రాష్ట్ర నీటిపారుదలశాఖ అధికారులు ఇవ్వాలని ఆయన ఆదేశించారు. రాష్ట్రప్రభుత్వం ఆహ్వానం మేరకు కమిటీ వచ్చిందని ఆయన గుర్తుచేశారు.గురువారం ఉదయం మేడిగడ్డకు అనంతరం అన్నారం, రేపు రాత్రి రామగుడకు వెళ్తుతారని ఆయన తెలిపారు. శుక్రవారం సుందిళ్ల బ్యారేజిని సందర్శిస్తారని క్షేత్రస్థాయిలో మూడు రోజులు నిపుణుల కమిటి అధ్యయనం చేసుందని ఇఎన్‌సి నాగేందర్ ఆధ్వర్యంలో చంద్రశేఖర్ కమిటి పర్యటనలకు ఏర్పాటు జరుగుతాయనిఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు. ఎన్‌డిఎస్‌ఎ నివేదిక ఆధారంతో నిర్మాణసంస్థపై చర్యలు తీసుకొంటామని మంత్రి అన్నారు. ఎల్ అండ్ టి సంస్థ పలు రాష్ట్రాలలో అనేక వ్యాపారాలు చేస్తోందని రిపేరు చేస్తే మళ్లీ అందుబాటులోని రానంత లోపభూయిష్ఠంగానిర్మాణాలు చేసిన సంస్థకు బాధ్యత ఉండాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మేము చట్టప్రకారం ముందుకు వెళ్ళుతామని జుడిష్యల్ విచారణపై తర్వలోనే ముందడుగు పడుతుందని ఆయన తెలిపారు.

# అక్టోబర్‌లో గ్రూప్-1 పరీక్షలు

## గ్రూప్‌ల పరీక్ష తేదీలు ప్రకటించిన టిఎస్‌పిఎస్సీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి , హైదరాబాద్,మార్చి6:** గ్రూప్స్ ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు టిఎస్‌పిఎస్సీ శుభవార్త చెప్పింది. గ్రూప్స్ పరీక్ష తేదీలను టిఎస్‌పిఎస్సీ ప్రకటించింది. గ్రూప్-2,గ్రూప్-3 పరీక్ష తేదీలు,గ్రూప్-1 మెయిన్స్ తేదీలను ప్రకటించింది. ఆగస్టు 7,8 తేదీల్లో గ్రూప్-2 పరీక్షను నిర్వహించనున్నట్లు పబ్లిక్ సర్వీస్ కమిషన్ తెలిపింది. నవంబర్ 17,18 తేదీల్లో గ్రూప్-3 పరీక్షను నిర్వహించనున్నారు. అక్టోబర్ 21 నుంచి గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించనున్నట్లు టిఎస్‌పిఎస్సీ ప్రకటన విడుదల చేసింది. గ్రూప్-1కు 563 పోస్టులు,గ్రూప్-2కు 783 పోస్టులు,గ్రూప్-3కి 1388 పోస్టుల భర్తీకి టిఎస్‌పిఎస్సీ పరీక్షలు నిర్వహించనుంది. ఇప్పటికే గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను జూన్ 9వ తేదీన నిర్వహించనున్నట్లు టిఎస్‌పిఎస్సీ ప్రకటించింది. అందుకు సంబంధించి గత నెల 24వ తేదీన నోటిఫికేషన్‌ను పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసింది. గతంలో ఈ గ్రూప్-1 పరీక్ష పేపర్ లీకేజ్ వ్యవహారం,పరీక్షల్లో సరైన నిబంధనలు పాటించలేదన్న కారణంగా రద్దు చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ నోటిఫికేషన్‌కు సంబంధించిన ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతుండగా,మార్చి 14 వరకు అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్‌లో అప్లికేషన్లను స్వీకరిస్తున్నారు. దరఖాస్తుల్లో ఏమైనా పొరపాట్లు ఉంటే మార్చి 23న ఉదయం 10 గంటల నుంచి మార్చి 27న సాయంత్రం 5 గంటల వరకు సరి చేసుకోవచ్చని టిఎస్‌పిఎస్సీ నోటిఫికేషన్‌లో తెలిపింది. గత నోటిఫికేషన్‌లో దరఖాస్తు చేస్తున్న అభ్యర్థులకు ఫీజు మినహాయింపును కూడా ఇచ్చారు. జనవరి 6,7 తేదీల్లో జరగాల్సిన గ్రూప్-2 పరీక్షల(టిఎస్‌పిఎస్సీ గ్రూప్-2)లను ఇప్పటికే టిఎస్‌పిఎస్సీ వాయిదా వేసింది. ఈ పరీక్షకు సుమారు 5లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. అయితే మొదట గతేడాది ఆగస్టు 29,30 తేదీల్లో గ్రూప్-2 పరీక్ష నిర్వహించడానికి టిఎస్‌పిఎస్సీ సన్నాహాలు చేసింది. అయితే ఆ సమయంలో మరికొన్ని పోటీ పరీక్షలు ఉన్నందున వాయిదా వేయాలని అభ్యర్థులు డిమాండ్ చేయడంతో నవంబర్ 2,3 తేదీలకు వాయిదా వేశారు. ఈ క్రమంలో ఎన్నికల షెడ్యూల్ రావడంతో జనవరి 6,7 తేదీలకు మార్చారు. అయితే ప్రభుత్వం మారడం. టిఎస్‌పిఎస్సీ కమిషన్ సభ్యులు రాజీనామా చేయడంతో కొత్త కమిషన్ కొలువు తీరింది. ఆ తర్వాత ఆ తేదీలలో కూడా జరగాల్సిన పరీక్షలను వాయిదా వేసి ఇప్పుడు ఆగస్టు 7,8 తేదీలకు టిఎస్‌పిఎస్సీ మార్చింది.

# రాష్ట్రాభివృద్ధికోసం మోడీనైనా ఎదిరిస్తా

>> మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ కళాశాల మైదానంలో డీసీసీ అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి అధ్యక్షతన సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన పాలమూరు న్యాయ యాత్ర ముగింపుగా ఏర్పాటు చేసిన పాలమూరు ప్రజా దీవెన సభకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. పదవులు కాదు..కార్యకర్తలే శాశ్వతం అన్నారు. హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా బూర్గుల రామకృష్ణరావును చేసింది కాంగ్రెస్ పార్టీ అని, నేడు పాలమూరు ముద్దు బిడ్డ ముఖ్యమంత్రి అయ్యే తనకు అవకాశం ఇచ్చింది కూడా కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీ అని చెప్పారు. తనకు లక్షల కోట్లు లేవని, తాతలు ముత్తాతల రాజకీయ వారసత్వం కూడా లేదన్నారు. 2006లో మిడ్జిల్ మండలం నుంచి స్వతంత్ర అభ్యర్థి జెడ్పీటీసీగా నిలబడితే గెలిపించారని గుర్తు చేశారు. కొడంగల్ బిడ్డలు తనను రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని, దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ నియోజకవర్గం మల్కాజ్‌గిరి నుంచి ఎంపీగా గెలిచానంటే అది పాలమూరు బిడ్డల ఆశీర్వాదమే అన్నారు. మోడీ అయినా కేడీ అయినా తాను కొట్లాడానికి సిద్ధమన్నారు. మోడీ ఎదురుగానే తాను మొన్న జరిగిన సభలో రాష్ట్రానికి కావాల్సిన అన్ని రకాల అభివృద్ధి పనులను అడిగిని విషయాన్ని గుర్తు చేశారు. పాలమూరు రంగారెడ్డి జాతీయ హోదా, మెట్రో రైలు పూర్తి చేయాలని, సభలోనే కోరాను తప్పా భయపడో లోపలి ఇంట్లో కాళ్ల పట్టుకొని అడగలేదన్నారు. మోడీకి రేవంత్‌రెడ్డి ఏం వినతి పత్రం అందించారని కొంత మంది సన్నాసులు మాట్లాడుతున్నారని కానీ దేశ ప్రధానిగా మోడీ రాష్ట్రానికి రాష్ట్ర ముఖ్యమంత్రిగా తన బాధ్యత నిర్వర్తించానని స్పష్టం చేశారు. మోడీ తెలంగాణ అభివృద్ధికి సహకరించకుంటే దేశం మొత్తం తిరిగి కొట్లాడుతానని రాష్ట్రాభివృద్ధే తనకు ముఖ్యమని తేల్చి చెప్పారు. హరీశ్, కేటీఆర్‌ను చూస్తే బీఆర్‌ఎస్ అంటే బిల్లా రంగా సమితిలా ఉందన్నారు. కేసీఆర్ కుటుంబం పందికొక్కుల్లా రాష్ట్రాన్ని దోచుకుతిన్నారని ఆరోపించారు. పదవి పోతే వాళ్లకు ఏం చేయాలో అర్థం కావట్లేదని అందుకే ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో కేడీ, కేంద్రంలో మోడీ పదేండ్లు అధికారంలో ఉన్నారని, పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇచ్చారా అని ప్రశ్నించారు. ఒక్క కొత్త ప్రాజెక్టు ప్రారంభించలేదని, పీయూకు నిధులు ఇచ్చారా, యువతకు కొలువులు,ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇచ్చారా అని ప్రశ్నించారు. పాలమూరు బిడ్డలు గెలిపిస్తే ఎంపీగా గెలిపిస్తే జిల్లాకు అన్యాయం చేశాడు తప్పా ఆదుకోలేదని సీఎం దుయ్యబట్టారు. తాను కేసీఆర్ కాదని, రేవంత్‌రెడ్డి అని..హోష్‌లో ఉండేవాన్ని జోష్‌తో పని చేస్తానన్నారు. ఇవాలా తన కొడుకును సీఎం చేద్దామనుకుంటూ పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి కావడం జీర్ణించుకోలేకపోతున్నాడని కేసీఆర్‌ను ఉద్దేశించి అన్నారు. అసెంబ్లీకి రావడానికి చేతకాదు కానీ నల్గొండ సభకు కేసీఆర్ ఎలా వెళ్తాడని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ హయాంలో పదేండ్లలో 100ఏండ్ల విధ్వంసం సృష్టించరాని ఒక్కొక్కటిగా సమస్యను తీర్చుకుంటూ ముందుకుసాగుతున్నామన్నారు. నేటికీ ఏ ఒక్క రోజు కూడా తాను రెస్ట్ తీసుకోలేదని, మంత్రులు కూడా సచివాలయంలో అందుబాటులో ఉంటున్నారని చెప్పారు. మూడు నెలలు, ఆరు నెలల్లో తెలంగాణలో ప్రభుత్వాన్ని పడగొడుతామని కేడీ కేసీఆర్, ప్రధాని మోడీ అంటున్నారని ఎవరికి అన్యాయం చేశామని, ఏమిటీ ఈ దుర్మార్గమని ప్రశ్నించారు. 10ఏండ్లు ముఖ్యమంత్రిగా కేసీఆర్ , ప్రధానిగా మోడీ ఉండొచ్చు కానీ పేదల ప్రభుత్వం కాంగ్రెస్ వస్తే మాత్రం మూడు నెలలు ఉండనీయరంటా ఇదేనా ప్రజాస్వామ్యం అని ప్రశ్నించారు. పాలమూరు బిడ్డ సీఎం కుర్చీలో కూర్చుంటే ఓర్వలేరా అని ప్రశ్నించారు. నాలుగు కోట్ల ప్రజల్లో తాను లేనా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం జోలికి వస్తే ఉరికించి కొడతామన్నారు. 1994 నుంచి 2004 వరకు టీడీపీ , 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని, 2014 నుంచి 24వరకు కేసీఆర్ అధికారంలో ఉన్నాడని, 2024 నుంచి 2034 వరకు కాంగ్రెస్ ప్రభుత్వ రాష్ట్రంలో ఉంటుందని రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ఈనెల 11న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభిస్తామని, ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మొదటి తారీఖునే జీతాలు అందజేశామని, 5ఎకరాల రైతులకు రైతు భరోసా పథకం అమలు చేశామన్నారు.3నెలల్లో 30వేల ఉద్యోగాలుఇచ్చి నిరుద్యోగులకు భరోసానిచ్చామన్నారు.11062డీఎస్సీ పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేసిన విషయాన్ని గుర్తుచేశారు. గ్రూప్1 నోటిఫికేషన్ ఇచ్చామని చెప్పారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థిగా చల్లా వంశీచంద్‌రెడ్డి, స్థానిక సంస్థల ఎమ్మెల్సీగామన్నె జీవన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేఖించిన కేసీఆర్ చెంత ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ చేరడం సరికాదని చెప్పారు. ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, జి మధుసూదన్‌రెడ్డి, వాటికి శ్రీహరి, పర్ణికారెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, జనంపల్లి అనిరుధ్‌రెడ్డి,రాజేశ్‌రెడ్డి, మేఘారెడ్డి, వీర్లపల్లి శంకర్, ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, రాజ్యసభ సభ్యుడు అనిల్‌యాదవ్ పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది: 07-03-2024,గురువారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం,ఉత్తరాయనం
శిశిర ఋతువు, బహుళ పక్షం
ద్వాదశి తె 1:21 , ఉత్తరాషాఢ మ 1:02
వ,సా 04:39 -6:05,
దు:ఉ 10:28 - 11:15,2)మ 3:13-4:00
శుభసమయం - లేదు
రాహుకాలం - మ . 01:30-3:00 వరకు

## వార్తాఫలం

**మేషం**:మిత్రుల సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. వస్త్ర లాభం పొందుతారు.

**వృషభ**:ధన, వస్తు, లాభాలు పొందుతారు. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**మిథునం**:విద్యార్థులకు నూతన విద్యావకాశాలు లభిస్తాయి. ప్రయాణాలలో అసౌకర్యం.

**కర్కాటకం**: బంధువులను కలిసి, ఆనందంగా గడుపుతారు. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**సింహం**: భాగస్వామ్య వ్యాపారాలలో ఆటంకాలు చిరాకు కలిగిస్తాయి.వస్త్రలాభం పొందుతారు.

**కన్య**: ఇతరుల విషయాల్లో జోక్యం వద్దు.ఋణాలు కొంత వరకు తీరుస్తారు.

**తుల** : ఆర్థిక పరిస్థితి కొంత వరకు మెరుగుపడుతుంది. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**వృశ్చికం**:మిత్రులను కలిసి కష్టసుఖాలనుపంచుకుంటారు.స్నేహితుల సహకారాలు అందుతాయి.

**ధనుస్సు**: భాగస్వామ్య వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

**మకరం** :క్రయవిక్రయాలలో ప్రోత్సాహం పొందుతారు. ఆహ్వానాలు లభిస్తాయి.

**కుంభం**:కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందుతాయి. శుభ వార్త వింటారు.

**మీనం** కుటుంబసభ్యులతో ఏర్పడిన విభేదాలు తొలగుతాయి. వస్త్ర లాభం పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కేం, హైదరాబాద్

# నేడు ఢిల్లీకి రేవంత్‌రెడ్డి, ఉత్తమ్

**హైదరబాద్,మార్చి6,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం ఢిల్లీకి వెళ్లనున్నారు. ఏఐసిసిసిలో జరిగే స్క్రీనింగ్ కమిటీ సమావేశానికి సిఎం హారుకానున్నారు. ఆయన తోపాటు కేంద్ర కాంగ్రెస్ ఎన్నికల సభ్యుడుగా వ్యవహరించే మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కూడా వెళ్ళుతున్నారు. లోక్‌సభ అభ్యర్థుల ఎంపిక కసరత్తును ఏఐసిసి పూర్తిచేసింది. ఒకటి 2రోజుల్లో మెజార్టీ లోక్‌సభ స్థానాలను ఏఐసిసి ప్రటకటించనున్నది.ఇప్పటికే రాష్ట్ర స్థాయిలో అభ్యర్థుల ఎంపిక కసరత్తు ముగిసింది. మరో వైపు గురువారం కాంగ్రెస్ కూడా ఎంపి అభ్యర్థుల తొలిజాబితా విడుదల అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అభ్యర్థుల ఎంపిక బాధ్యాత రేవంత్‌కు అదిష్ఠానం అప్పగించింది. ప్రస్తుతం రాష్ట్ర పరిస్థితులను రేవంత్ హైకమాండ్‌కు వివరించనున్నారు.గెలుపుగుర్రాలకు సీట్లు ఇస్తామని హస్తం నేతలు అంటున్నారు.తొలిజాబితాలో స్థానం దక్కించుకోవాలని ఔత్సాహికులు ప్రయత్నాలు చేస్తున్నారు. తెలంగాణలో ఏకాభిప్రాయం ఉన్న సీట్లు నేడు ప్రకటించే అవకాశం ఉంది.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:06/03/24

DAY - SINGAM SERIES Dr No:229
1st Prize Rs.100000/- 325908
2nd Prize Rs.7000/- 92065
3rd Prize Rs.3500/-
00549 21548 29160 39531 43193
43821 89311 94241 95746 95888
4th Prize Rs.200/-
1460 4146 4792 4935 6127 6674 6833
7258 7897 8742
5th Prize Rs.100/-
4157 4453 4768 4795 5729 6044 7303
7832 8962 9521
6th Prize Rs.50/-
0191 1301 2926 3868 5769 7152 8367
0204 1465 2935 3929 5783 7358 8450
0296 1497 2996 4202 5825 7470 8530
0447 1676 3183 4203 5880 7498 8561
0455 1718 3413 4210 5890 7533 8969
0508 1761 3441 4238 5959 7645 9047
0598 1976 3468 4267 6004 7801 9254
0715 2112 3514 4759 6043 7917 9732
0842 2196 3520 4829 6284 7928 9764
0991 2289 3548 4952 6598 7967 9877
1023 2333 3572 5171 6625 8016
1111 2464 3575 5306 6766 8082
1114 2482 3583 5428 6826 8131
1173 2711 3692 5495 7014 8287
1193 2739 3790 5689 7027 8340

DAY - KUIL SERIES Dr No:229
1st Prize Rs.100000/- 266719
2nd Prize Rs.7000/- 05272
3rd Prize Rs.3500/-
02294 24289 34705 38967 43070
51890 52742 53022 56268 90335
4th Prize Rs.200/-
1168 1850 2382 2391 5206 6546 6599
7042 7722 9168
5th Prize Rs.100/-
0234 0566 0955 4533 4665 7728 7883
8000 9456 9640
6th Prize Rs.50/-
0015 1796 3632 4866 5893 7831 9104
0153 1874 3798 4944 6076 7899 9164
0180 1996 3851 5072 6132 8118 9235
0183 2013 3981 5086 6326 8177 9321
0197 2172 4089 5138 6382 8256 9505
0350 2352 4209 5315 6545 8486 9572
0520 2376 4246 5330 6741 8550 9715
0555 2608 4314 5433 6792 8570 9772
0603 2910 4467 5494 6985 8676 9799
0707 2962 4694 5664 7208 8796 9879
0835 2980 4699 5703 7257 8925
0977 3043 4709 5710 7367 8985
1286 3224 4809 5757 7398 9052
1454 3270 4829 5758 7571 9073
1587 3571 4844 5798 7662 9078

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:06/03/24

DAY - ROSA SERIES Dr No:229
1st Prize Rs.100000/- 663352
2nd Prize Rs.7000/- 25182
3rd Prize Rs.3500/-
07747 09842 11592 13117 19826
23169 36029 41763 86695 90873
4th Prize Rs.200/-
1007 1685 1770 3779 3814 4458 4614
5595 6658 8950
5th Prize Rs.100/-
1724 2218 3020 3088 3818 4555 4562
8603 9189 9755
6th Prize Rs.50/-
0129 1581 2814 4552 6390 7971 9412
0168 1840 2915 4612 6624 8347 9524
0173 1882 2916 4744 6898 8388 9530
0202 1994 2990 4925 6952 8397 9560
0526 2043 3259 5199 7051 8484 9730
0528 2057 3262 5211 7134 8527 9738
0538 2143 3319 5256 7176 8548 9833
0556 2285 3409 5321 7220 8631 9876
0755 2333 3755 5362 7366 8732 9973
0975 2466 3782 5408 7433 8751 9983
1126 2514 3830 5428 7486 8844
1170 2547 4182 5634 7505 8940
1338 2632 4263 5697 7614 8986
1412 2689 4305 6038 7648 9005
1532 2720 4355 6121 7834 9248

DAY - DEAR SERIES Dr No:229
1st Prize Rs.100000/- 557706
2nd Prize Rs.7000/- 51006
3rd Prize Rs.3500/-
11702 26377 29410 31520 34766
48752 60009 88584 92493 93900
4th Prize Rs.200/-
0676 0885 0927 1678 2031 2303 6014
7198 8205 9235
5th Prize Rs.100/-
0252 0299 1898 3461 3875 4527 6079
6872 7712 8255
6th Prize Rs.50/-
0229 2005 4000 5631 6695 7531 9213
0241 2036 4057 5644 6719 7565 9226
0690 2075 4164 5722 6783 7586 9253
0737 2080 4266 5798 6874 7639 9428
0822 2091 4350 5840 6923 7770 9434
0884 2219 4498 5856 6973 7791 9506
1142 2543 4517 5946 7064 7990 9685
1234 2847 4744 5992 7067 8143 9764
1318 2927 4758 6089 7129 8346 9777
1372 3043 4956 6166 7140 8424 9825
1387 3350 4959 6181 7165 8442
1399 3460 5088 6364 7231 8766
1553 3571 5427 6428 7372 8797
1583 3821 5549 6475 7468 8828
1914 3848 5554 6533 7508 8846

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:06/03/24

DAY - THANGAM SERIES Dr No:229
1st Prize Rs.100000/- 117302
2nd Prize Rs.7000/- 92929
3rd Prize Rs.3500/-
06731 13362 14864 39093 47731
54851 63173 79309 82761 92344
4th Prize Rs.200/-
2838 3915 4188 5328 6609 6720 7826
8029 8447 9769
5th Prize Rs.100/-
1042 1586 1930 3609 3873 4546 5526
6532 6944 9976
6th Prize Rs.50/-
0198 1818 3536 4810 6024 7481 9250
0210 1874 3545 4923 6033 7591 9296
0274 1922 3569 4954 6287 7662 9325
0283 2076 3602 5107 6380 8045 9353
0466 2631 3634 5184 6413 8074 9504
0531 2748 3742 5274 6417 8088 9507
0561 2830 3801 5350 6667 8530 9551
0585 2879 3972 5523 6668 8605 9691
0844 3022 4022 5615 6873 8641 9914
0901 3061 4062 5670 6897 8746 9991
1085 3110 4086 5731 6969 8784
1290 3168 4498 5759 7181 8846
1376 3175 4564 5795 7240 9053
1383 3235 4665 5847 7351 9134
1530 3357 4798 5991 7430 9208

DAY - VAIRAM SERIES Dr No:88
1st Prize Rs.50000/- 479550
2nd Prize Rs.7000/- 25622
3rd Prize Rs.3500/-
12232 16371 20624 25197 27066
37857 37879 46397 52261 75156
4th Prize Rs.200/-
0216 1593 3041 4025 5119 6416 7651
7797 9483 9735
5th Prize Rs.100/-
1747 1918 2953 4702 4818 6396 7448
8022 9132 9736
6th Prize Rs.50/-
0192 1606 3905 5113 6389 7534 8433
0196 1633 4153 5389 6418 7547 8434
0259 1878 4265 5585 6455 7643 8476
0322 1955 4319 5770 6567 7738 8587
0384 1982 4333 5804 6718 7757 8608
0433 2560 4462 5890 6725 7785 8809
0564 2569 4550 5933 6731 7865 8962
0569 2598 4552 5993 6798 8061 9394
0622 2612 4573 6000 6967 8080 9580
0761 2685 4641 6022 6989 8104 9589
0762 2823 4779 6034 7147 8217
0998 2920 4915 6048 7288 8253
1061 3136 4944 6233 7383 8320
1432 3773 4981 6336 7408 8397
1447 3892 4988 6366 7504 8429

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:06/03/24

DAY - NALLANERAM SERIES Dr No:229
1st Prize Rs.50000/- 475814
2nd Prize Rs.7000/- 93265
3rd Prize Rs.3500/-
02114 09329 11570 26059 32025
40475 53883 65169 73293 92284
4th Prize Rs.200/-
0071 0117 1605 2970 3010 3384 3653
4137 6995 9598
5th Prize Rs.100/-
0201 0781 1702 4096 6835 7646 7692
7851 7996 9037
6th Prize Rs.50/-
0020 1868 3297 4790 5987 7512 9306
0043 1930 3539 4891 6148 7600 9325
0149 1993 3670 5032 6467 7634 9475
0459 2111 3734 5053 6469 7757 9491
0560 2127 3824 5067 6488 8227 9508
1042 2128 3865 5073 6514 8353 9617
1133 2181 4023 5190 6536 8381 9663
1178 2522 4114 5216 6564 8409 9865
1361 2537 4159 5247 6787 8497 9880
1377 2762 4216 5273 6988 8509 9889
1415 2886 4267 5376 7023 8648
1602 2954 4626 5543 7306 8682
1769 3075 4666 5611 7320 8691
1796 3237 4684 5667 7354 8993
1842 3266 4766 5718 7381 9143

DAY - MANI SERIES Dr No:88
1st Prize Rs.50000/- 719102
2nd Prize Rs.7000/- 71391
3rd Prize Rs.3500/-
02337 14011 14771 19807 36209
47156 52413 69500 94716 99466
4th Prize Rs.200/-
2516 2528 3348 3569 4613 5057 5674
5811 6785 8851
5th Prize Rs.100/-
0168 0827 0834 1336 3322 4513 5803
5970 6494 8054
6th Prize Rs.50/-
0192 1759 3395 4991 6914 8157 9371
0269 1765 3426 5093 6946 8235 9404
0277 1915 3433 5146 6979 8306 9456
0344 2004 3757 5558 6998 8406 9472
0373 2391 3778 5787 7011 8515 9586
0420 2397 3802 5948 7017 8562 9665
0854 2458 3886 6001 7280 8664 9728
0872 2502 3897 6386 7298 8801 9751
1002 2650 4228 6467 7373 8805 9831
1046 2666 4358 6486 7500 8901 9922
1184 2854 4429 6536 7576 9010
1340 3142 4561 6690 7584 9128
1531 3219 4738 6734 7882 9184
1686 3251 4747 6836 7963 9307
1712 3265 4955 6911 8152 9309

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:06/03/24

DAY - KUMARAN SERIES Dr No:229
1st Prize Rs.50000/- 428951
2nd Prize Rs.7000/- 56529
3rd Prize Rs.3500/-
05839 20505 26941 37329 50500
60898 70029 71031 84971 98055
4th Prize Rs.200/-
1815 1845 4343 4522 5837 6548 7354
7448 7474 8597
5th Prize Rs.100/-
0382 3941 4155 4277 4426 6545 7611
8023 9347 9928
6th Prize Rs.50/-
0098 1602 2869 4051 5857 7518 9521
0176 1604 2978 4073 5903 7531 9529
0215 1618 3111 4238 5952 8070 9558
0258 1699 3179 4312 5993 8237 9561
0260 1874 3329 4374 6068 8270 9648
0334 1963 3346 4786 6171 8569 9696
0417 1983 3351 4847 6331 8730 9713
0426 2034 3390 4899 6674 8857 9767
0595 2141 3402 5003 6708 9071 9782
0801 2162 3657 5170 6830 9083 9949
1029 2204 3750 5180 6853 9276
1072 2309 3760 5321 7000 9284
1154 2344 3819 5544 7138 9316
1293 2498 4009 5600 7186 9337
1457 2561 4038 5844 7423 9407

DAY - VISHNU SERIES Dr No:229
1st Prize Rs.50000/- 934370
2nd Prize Rs.7000/- 64428
3rd Prize Rs.3500/-
05666 14885 15630 16612 23642
26584 38577 68105 68302 87150
4th Prize Rs.200/-
0510 0565 2351 2870 3506 5538 5774
7075 7431 8267
5th Prize Rs.100/-
3311 3993 4494 4597 5532 6442 7178
8632 9761 9855
6th Prize Rs.50/-
0000 1289 3662 4810 6215 7619 9366
0097 1425 3675 5244 6383 7635 9369
0173 1640 3992 5466 6475 7643 9375
0327 1684 4009 5561 6518 7877 9484
0338 1815 4032 5609 6588 8075 9493
0443 1917 4041 5621 6593 8077 9614
0479 2027 4076 5679 6666 8377 9641
0595 2093 4232 5720 6904 8461 9802
0604 2322 4344 5919 7020 8489 9804
0770 2382 4377 5990 7156 8563 9972
1011 2484 4404 6058 7275 8851
1089 2606 4434 6086 7544 8864
1130 2736 4442 6124 7586 8977
1137 2860 4561 6131 7598 9017
1178 2869 4579 6193 7601 9132

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:06/03/24

SWARNALAXMI SERIES Dr No:229
1st Prize Rs.50000/- 971547
2nd Prize Rs.7000/- 93910
3rd Prize Rs.3500/-
14524 25822 47216 58610 69485
71115 71972 82589 82734 93471
4th Prize Rs.200/-
0030 0886 2643 2848 3030 3768 7133
7234 8782 9915
5th Prize Rs.100/-
0633 0846 3625 3934 4453 4619 5881
6417 6635 7309
6th Prize Rs.50/-
0042 1152 3265 4525 5800 6907 8940
0084 1402 3286 4546 5809 7038 9077
0245 1495 3431 4554 5858 7046 9128
0369 1688 3462 4622 5887 7366 9299
0444 1708 3468 4663 6020 7452 9334
0540 1823 3512 4706 6044 7595 9396
0726 1865 3643 5075 6101 7704 9420
0766 2134 3698 5098 6132 7854 9447
0794 2264 3735 5146 6207 7910 9662
0856 2273 3833 5341 6316 8082 9879
0913 2557 3914 5369 6325 8217
1030 2875 3965 5395 6338 8425
1087 2888 4044 5419 6355 8495
1126 2978 4168 5510 6434 8688
1132 3245 4446 5760 6880 8710

DAY - LION SERIES Dr No:88
1st Prize Rs.50000/- 479246
2nd Prize Rs.7000/- 81936
3rd Prize Rs.3500/-
13311 13995 24899 35578 46483
57389 68678 79914 81491 92525
4th Prize Rs.200/-
0115 0425 2307 3429 4616 4678 5309
8345 9388 9483
5th Prize Rs.100/-
2057 2664 3282 3617 5251 5379 7631
8603 9144 9172
6th Prize Rs.50/-
0030 0950 2590 4632 5810 7249 8810
0031 1065 2663 4664 6034 7362 8856
0091 1198 2886 4712 6123 7558 9046
0149 1223 3253 4814 6210 7640 9076
0238 1268 3286 4834 6303 7725 9536
0239 1343 3316 4955 6443 7877 9678
0330 1493 3403 5096 6475 8044 9744
0385 1649 3519 5177 6502 8057 9819
0525 1696 3730 5299 6595 8114 9925
0628 1912 4005 5308 6747 8273 9999
0644 1933 4023 5498 6816 8322
0685 2190 4083 5687 6840 8570
0821 2392 4225 5701 6848 8587
0907 2441 4581 5702 7065 8662
0949 2551 4617 5767 7217 8693

# ఎల్‌ఆర్‌ఎస్‌పై భగ్గుమన్న బిఆర్‌ఎస్

## -రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు



హైదరాబాద్‌లో బుధవారం ఆందోళన చేస్తున్న బిఆర్‌ఎస్ నాయకులను అడ్డుకుంటున్న పోలీసులు

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త నెట్‌వర్క్:** భూమి క్రమబద్ధీకరణ పథకం (ఎల్‌ఆర్‌ఎస్)ను ఉచితంగా చేస్తామని చెప్పి ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మాటతప్పిందని ఆరోపిస్తూ భారత రాష్ట్ర సమితి (బిఆర్‌ఎస్) బుధవారం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను నిర్వహించింది. గతంలో ఎల్‌ఆర్‌ఎస్ అంటే ప్రజలను దోచుకోవడమేనని ఆరోపణలు చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం డబ్బులు ఎందుకు వసూలు చేస్తోందని నేతలు ప్రశ్నించారు. వెంటనే ఎల్‌ఆర్‌ఎస్ క్రమబద్దీకరణకు డబ్బువసూలుచేసే విధానాన్ని విడనాడాలని వారు డిమాండ్ చేశారు. ఎల్‌ఆర్‌ఎస్‌ను నిరసిస్తూ బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించారు. ఈ పథకాన్ని ఉచితంగా అమలుచేసే వరకు పోరాటం కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. హైదరాబాద్‌లోని హెచ్‌ఎండిఏ కార్యాలయం వద్ద మాజీ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్, ఎమ్మెల్యే మాగుంట గోపీనాథ్, దానం నాగేందర్, మేయర్ విజయలక్ష్మిలు ఆందోళనలో పాల్గొన్నారు, ఉప్పల్ జీహెచ్‌ఎంసీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. కూకట్‌పల్లిన్ల జీహెచ్‌ఎంసీ కార్యాలయం వద్ద కార్పొరేటరున్ల కమిషనర్‌ను కలవడానికి ప్రయత్నించడంతో పోలీసులు వారిని అడ్డుకోవడంతో కొంతసేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది. బడంగ్‌పేట మున్సిపల్ కార్యాలయం ముందు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. గతంలో బిఆర్‌ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సీతక్క ఎల్‌ఆర్‌ఎస్‌కు డబ్బులు కట్టవద్దని కోర్టులో కేసు వేశారని సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఇప్పుడు ఆ విషయం మరిచి భారీ మొత్తంలో ఫీజుల రూపంలో ప్రజలను దోపిడీ చేస్తున్నారని ఆమె ఆరోపించారు. కోరుట్లలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ అధ్యక్షుడు ఆరూరి రమేష్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధర్నాను చేపట్టారు. కొల్లాపూర్ ఆర్డీవో కార్యాలయం ముందు మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్థన్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు. మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఎల్‌ఆర్‌ఎస్ వల్ల 25 లోల మందికి నష్టం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఉచితంగా ఎల్‌ఆర్‌ఎస్ అమలుచేస్తామని చెప్పి ప్రస్తుతం సుమారు 20 వేల కోట్ల రూపాయల భారం ప్రజలపై వేసేందుకు సిద్ధపడుతోందని ఆరోపించారు. మెట్‌పల్లిలో జరిగిన నిరసన కార్యక్రమంలో కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పాల్గొన్నారు. జనగామలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. వందరోజుల్లోనే కాంగ్రెస్ పార్టీ ప్రజల నిరసనకు గురౌతోందని అన్నారు. ఇచ్చిన హామీలు అమలుచేయకపోగా ప్రస్తుతం ఎల్‌ఆర్‌ఎస్ పేరుతో దోపిడీకి దిగిందని ఆరోపించారు. భువనగిరిలో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచరన్ల రామకృష్ణారెడ్డి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎల్‌ఆర్‌ఎస్ ఫీజుల వసూళ్లు నిలిపివేయకపోతే తీవ్ర పరిణామాలు చవిచూడాల్సి వస్తుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.



బుధవారం హెచ్ఎంసీ కార్మికులకు చీరలను అందజేస్తున్న కేంద్రమంత్రి దర్శన జర్దోష్ విక్రమ్ తదితరులు

# మహిళలకు సాధికారత కల్పించిన ప్రధాని మోడీ

## కేంద్రమంత్రి దర్శన జర్దోష్ విక్రమ్

**హైదరాబాద్ (గచ్చిబౌలి), మార్చి 6 ప్రభాతవార్త:** మహిళలకు సాధికారత కల్పించిన ఘనత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీదని కేంద్ర రైల్వే, జౌళీశాఖ సహాయ మంత్రి దర్శన జర్దోష్ విక్రమ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని కొండాపూర్ మజీద్‌బండలో గల బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శక్తి వందన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమానికి చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వరరెడ్డితో కలిసి కేంద్ర మంత్రి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. కేంద్రమంత్రి మాట్లాడుతూ మన జనాభాలో 50శాతం మంది మహిళలు ఉన్నారని, ప్రపంచంలోనే 65శాతం యువత ఉన్న దేశం భారత్ అని అన్నారు. చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వరరెడ్డి మాట్లా డుతూ 2047 నాటికి భారత్‌ను నెంబర్ వన్ దేశంగా మార్చాలని ప్రధాని మోడీ సంకల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మారబోయిన బిక్షపతియాదవ్, నాయకులు రవికుమార్, కసిరెడ్డి భాస్కర్‌రెడ్డి, శిల్పారెడ్డి, సమత, సాహు శ్రీలత, రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



బుధవారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో ప్రసంగిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

# నేటి పిల్లలే రేపటి భవిష్యత్: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

## పసిపిల్లల తల్లులకు మోడీ కిట్స్ పంపిణీ

**హైదరాబాద్ (ముషీరాబాద్), మార్చి 6, ప్రభాతవార్త:** ఈనాటి పిల్లలే రేపటి భారతదేశ భవిష్యత్తు అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. బుధవారం ముషీరాబాద్‌లోని కశిశ్ ఫంక్షన్‌హాల్ నందు నిర్వహించిన హెల్తీ బేబీ షో కార్యక్రమానికి రాజ్యసభసభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్‌తో కలసి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పసిపిల్లలకు, తల్లులకు మోడీ కిట్స్ పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రధాని మోదీ ఆదేశాల మేరకు పిల్లల పౌష్టిక ఆహారం కోసం అనేక కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ఈరోజు ముషీరాబాద్‌లో చేపట్టిన మోదీ కిట్స్ పంపిణీ కార్యక్రమం భవిష్యత్తులో అన్ని ప్రాంతాలలో నిర్వహిస్తామని అన్నారు. అనంతరం లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో డిబిఎల్ డైరెక్టర్ పి.వి.రాజారాం, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు విజయలక్ష్మి, ముషీరాబాద్ బీజేపీ నేత పూస రాజు, కార్పొరేటర్‌లు రచనశ్రీ, రవిచారి, సుప్రియాగౌడ్, మహంకాళి జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి బెయిల్ పిటిషన్ దాఖలు చేసిన శివబాలకృష్ణ

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** అవినీతి కేసులో ఎసిబి అధికారులు అరెస్టు చేసిన హెచ్ఎండిఎ మాజీ డైరక్టర్, రేరా మాజీ కార్యదర్శి శివబాలకృష్ణ మరోసారి ఎ సిబి కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఆయన తరపు న్యాయవాది బుధవారం నాడు ఈ పిటిషన్ దాఖలు చేశారు. గత జనవరి నెల 25వ తేదీన శివబాలకృష్ణను ఆదాయానికి మించి ఆస్తులు కలిగివున్న కేసులో ఎసిబి అధికారులు అరెస్టు చేయడం తెలిసిందే. హెచ్ఎండిఎ డైరక్టర్‌గానూ, రేరా కార్యదర్శిగానూ రెండు పదవుల్లో ఏళ్ల తరబడి కొనసాగిన శివబాలకృష్ణ 250 కోట్ల రూపాయల అక్రమాస్తులను సంపాదించినట్లు ఎసిబి గుర్తించడం తెలిసిందే. దీనిపై పక్కా సమాచారం సేకరించిన తరు వాత దాడులు నిర్వహించి సుమారు వంద కోట్ల రూపాయల నగదు, నగలు, స్థిర, చరాస్తులను ఎసిబి జప్తు చేయడం విదితమే. దీని తరువాత శివబాలకృష్ణను కస్టడీలోకి తీసుకుని విచారించిన తరువాత అతను పలు రియల్ ఎస్టేట్ సంస్థల్లో పదుల కోట్ల రూపాయల మేరకు పెట్టుబడులుగా పెట్టాడని, ఇదంతా అక్రమ సంపాదనగా ఎసి బి తేల్చింది. ప్రస్తుతం శివబాలకృష్ణ చంచల్‌గూడ జైలుల్లో రిమాండు ఖైదీగా వున్నాడు. ఎసిబి కస్టడీ విచారణ తరువాత ఒకసారి శివబాలకృష్ణ బెయిల్ కోసం కోర్టును అ భ్యర్థించగా ఎసిబి వ్యతిరేకించడంతో న్యాయస్థానం తిరస్కరించింది. మొదటి బెయిల్ పిటిషన్ దాఖలు చేసి నెల రోజులు కావస్తుండడంతో బుధవారం ఆయన రెండవసా రి బెయిలు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ఎసిబి కోర్టు దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఎసిబి అధికారులను ఆదేశించింది. కాగా శివబాలకృష్ణ రెండవ బెయిల్ పిటిషన్‌పై ఎసిబి అధికారులు సోమవారం నాడు ఎసిబి కోర్టులో కౌంటర్ దాఖలు చేసే వీలుంది. ఈసారి కూడా శివబాలకృష్ణ బెయిల్ పిటిషన్‌ను ఎసిబి అధికారులు వ్యతిరేకించే వీలుంది.

# నటి జాను వ్యవహారంలో హైకోర్టు కీలక ఆదేశాలు

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** నగరంలోని బంజారాహిల్స్ పరిధిలో టాలీవుడ్ నటి సౌమ్యా జాను, హోంగార్డు మధ్య నెలకొన్న వివాదంపై హైకోర్టు కీలక ఆ దేశాలు జారీ చేసింది. గత నెల 24వ తేదీన క్రితం తన వాహనంపై జాను రాంగ్ రూట్లో రావడంతో అక్కడే విధుల్లో వున్న హోంగార్డు దీనిని అడ్డుకోవడంతో ఇద్దరి మధ్య వివాదం రాజుకుంది. అనంతరం ఇద్దరి మధ్య గొడవ జరిగింది. కాగా నటి తనను దూషించడంతో పాటు దౌర్జన్యం చేసిందని హోంగార్డు చేసిన ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదవడం తెలిసిందే. అయితే దీనిపై జాను స్పందిస్తూ హోంగార్డు తనను అకారణంగా దూషించాడని పేర్కొంది. దీని తరువాత పోలీసులు నటి జానును విచారణకు పిలవగా ఆమె రాకుండా తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను బుధవారం విచారించిన హైకోర్టు నటి జానుకు సిఆర్‌పిసి 41 కింద నోటీసులు ఇవ్వాలని ఆదేశించింది. దీంతో పాటు ఈ నెల 11వ తేదీలోపు జాను పోలీసుల ఎదుట విచారణకు హాజరు కావాలని ఆదేశించింది.

# కాళేశ్వరం అవినీతికి బాసటగా నిలిచిన మోడీ విధానాలు

## తెలంగాణకు ఐటిఐఆర్ కాంగ్రెస్ ఇస్తే దానిని రద్దు చేశారు

## కాంగ్రెస్‌పై బురదచల్లడం తప్ప రైతుల ఆదాయం రెట్టింపు చేయని ప్రధాని

### రాష్ట్ర నీటిపారుదల, పౌరసంబంధాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**హైదరాబాద్,మార్చి 6,ప్రభాతవార్త:** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ అవినీతికి కేంద్రంలో పాలిస్తున్న బిజెపి,ప్రధానమంత్రి నరేంద్రమోడీ విధానాలు బాసటగా నిలిచాయని లోపభూయిష్ఠంగా నిర్మించిన ఆప్రాజెక్టుకు కార్పొరేషన్‌లు ఏర్పరుచుకొని రూ.84వేల కోట్ల రుణం తీసుకొనేలా కెసిఆర్ కుటుంబానికి సహకరించారని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల మంత్రి నలమడ ఉత్తమ్ కుమార్‌రెడ్డి విమర్శించారు. ఎన్‌డిఎస్‌ఏ సమావేశంకు ముందు జలసౌధాలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు అవినీతిలో బిజెపి మోడీ పాత్ర ఉందని ఆరోపించారు. కాళేశ్వరం బిఆర్ఎస్‌కు ఏటిఎంగా మారటానికి మోడీ కారణమని పదేళ్ళు బిజెపి కెసిఆర్‌తో అలయ్‌బలయ్ చేసుకున్నారని గుర్తుచేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు కోసం వేల కోట్లు లోన్స్ ఇప్పించి ఇప్పుడు అవినీతి అని ఆయన గగ్గోలు పెట్టడం ఆశ్చర్యం కలిగిస్తుందని అన్నారు.పదేళ్ళు అధికారంలో ఉండి కాళేశ్వరంపై ఎందుకు సిబిఐతో విచారణ జరిపించలేదని ఉత్తమ్ ప్రశ్నించారు. ప్రధాని మోడీ మా ప్రభుత్వంపై విచిత్ర ఆరోపణలు చేశారని ఆయన మాటల్లో నిజం లేదని అన్నారు. మేము రాగానే విజిలెన్స్ విచారణ చేశాం జ్యూడిషియల్ విచారణ కూడా చేయిస్తాం అని ఆయన ప్రకటించారు. పదేళ్ళు ప్రధానమంత్రిగా ఉండి ఇప్పుడు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం వారి చిత్తశుద్ధిని వ్యక్తీకరిస్తున్నదని ఎద్దేవా చేశారు. తెలంగాణకు ఐటిఐఆర్ కాంగ్రెస్ ఇస్తే మోడీ ప్రధానమంత్రి అవగానే దానిని రద్దు చేసి తెలంగాణ ద్రోహిగా ప్రజల ముందు నిలబడ్డారని ఆయన విమర్శించారు. తెలంగాణకు విభజన హామీలు అమలు చేయడంలో బిజెపి శీతకన్ను వేసిందని దుయ్యబట్టారు. దేశ ప్రజలకు ఇచ్చి ఏ హామీ కూడా ఆయన అమలు చేయలేదని 2020వరకు రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని వారి బ్రతుకులు వివాదాస్పద రైతుచట్టాలతో అగమ్యగోచరం చేశారని దుయ్యబట్టారు. పేదలకు ఇండ్లు అన్నారు ఎవరికి ఇచ్చారని ఉత్తమ్ నిలదీశారు. కాంగ్రెస్‌పై బురదచల్లడం తప్ప వేరే ఉద్దేశ్యం లేదని ఆయన అన్నారు. బిజెపికి మమ్మల్ని విమర్శించే నైతికవిలువలు, అర్హతలేవని ఆయన అన్నారు.

# మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిపై కేసు నమోదు

## విధులకు ఆటంకం, బెదిరించారని అల్వాల్ డిసి శ్రీనివాస్ రెడ్డి ఫిర్యాదు

**అల్వాల్, మార్చి 6 ప్రభాతవార్త:** మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిపై అల్వాల్ పోలీసులు కేసు నమోదు చేశారు. బుధవారం జిహెచ్ఎంసి అల్వాల్ సర్కిల్ కార్యాలయం ఎదుట ఎల్ఆర్ఎస్‌పై బిఆర్ఎస్ పార్టీ ధర్నా నిర్వహించింది. ధర్నా సందర్భంగా కార్యాలయానికి తాను వచ్చినప్పుడు ఎమ్మెల్యే అతని అనుచరులు అడ్డుకున్నారని డిసి పేర్కొన్నారు. నలభై నిమిషాలుపాటు కారులోనే ఉండి బయటకి రాగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి నీ సంగతి చూస్తాఅంటూ బెదిరించారని డిసి శ్రీనివాస్‌రెడ్డి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపారు. విధులకు ఆటంకం, బెదిరింపులకు సం బంధించిఎమ్మెల్యేపైపోలీసులుకేసునమోదు చేశారు.

# 18 నుంచి టెన్త్ పరీక్షలు

## స్కూళ్లకు చేరిన హాల్ టిక్కెట్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి6:** తెలంగాణలో పదో తరగతి పరీక్షల హాల్ టిక్కెట్లు గురువారం విడుదల కానున్నాయి. ఈనెల 18వ తేదీ నుంచి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రింటెడ్ హాల్ టిక్కెట్లను స్కూళ్లకు అధికారులు పంపించారు. అలాగే స్కూళ్ల యాజమాన్యాలతో సంబంధం లేకుండా వెబ్‌సైట్ నుంచి విద్యార్థులు నేరుగా హాల్ టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించనున్నారు. ఈ పరీక్షల కోసం 2,676 సెంటర్లను ఏర్పాటు చేయగా, 5.08లక్షల మంది విద్యార్థులు హాజరవ్వనున్నారు. పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు టెన్త్ పరీక్షలు జరగనున్నాయి. మరోవైపు 18వ తేదీనే ఇంటర్ పరీక్షలు ముగియనున్నాయి. ఇక టెన్త్ పరీక్షలలోనూ నిమిషం నిబంధనలో మార్పు చేశారు. గ్రేస్ పిరియడ్‌ను ఐదు నిమిషాలకు పెంచారు. మార్చి 18: ఫస్ట్ లాంగ్వేజ్(తెలుగు,కాంపోజిట్ కోర్సు), 19న సెకండ్ లాంగ్వేజ్(హిందీ), 21న థర్డ్ లాంగ్వేజ్(ఇంగ్లీష్), 23న మ్యాథమెటిక్స్,26న సైన్స్ పేపర్-1,(ఫిజిక్స్), 28న సైన్స్ పేపర్-2 (బయాలజీ),30నసోషల్ స్టడీస్,ఏప్రిల్1న ఒకేషనల్‌కోర్సు(సంస్కృతం,అరబిక్‌మొదటి పేపర్), ఏప్రిల్2న ఒకేషనల్ కోర్సు(సంస్కృతం,అరబిక్ రెండోపేపర్) పరీక్షలు ఉండనున్నాయి.

# యాసంగి మిల్లింగ్ గడువు మే 15 వరకూ పెంపు

## రాష్ట్ర సర్కార్ లేఖకు స్పందించిన కేంద్రం

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** తెలంగాణలో గత ఏడాది యాసంగికి సంబంధించి మిల్లింగ్ గడువు పొడిగిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది మే నెల 15వ తేదీ వరకూ గడువును పొడించినట్లు కేంద్ర ప్రభుత్వ డిప్యూటీ సెక్రటరీ దీపేంద్రసింగ్ తాజాగా రాష్ట్ర సర్కార్‌కు ఉత్తర్వులు పంపించారు. 2022-23 సంవత్సరంలోని యాసంగి మార్కెటింగ్ సీజనుకు గాను రైతుల నుండి సేకరించిన ధ్యానంలో 66.84 లక్షల టన్నులను మిల్లింగ్ చేసే బాధ్యతను రాష్ట్రంలోని మిల్లర్లకు అప్పగించింది. ఇందులో 45.09 లక్షల టన్నుల కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎమ్మార్)ను భారత ఆహార సంస్థ ఎఫ్‌సిఐకు అప్పగించాల్సి ఉండగా, ఇప్పటి వరకూ మిల్లర్లు కేవలం 17.78 లక్షల టన్నులను మాత్రమే సరఫరా చేశారు. ఇంకా 27.31 లక్షల టన్నుల కస్టమ్ మిల్లింగ్ రైస్‌ను భారత ఆహార సంస్థకు అప్పగించాల్సి ఉంది.

ఈ నేపథ్యంలో ఇప్పటికే పలు మార్లు కేంద్రం ఈ బియ్యాన్ని సరఫరా చేసేందుకు గడువును పలు మార్లు పొడిగిస్తూ వచ్చింది. అయితే ఈ గడువు కూడా ముగియడంతో తెలంగాణ ప్రభుత్వం మరికొంత సమయం పొడిగించాలని కేంద్రాన్ని కోరింది. మే 15వ తేదీ వరకూ సిఎమ్మార్ గడువును పెంచినట్లయితే అప్పటికి పెండింగ్‌లో ఉన్న 27.31 లక్షల టన్నులను అప్పగిస్తామని గత నెల 23న కేంద్రానికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం లేఖ రాసింది. ఈ నేపథ్యంలో కేంద్రం అందుకు మే 15 వరకూ గడువును మరోసారి పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్
HGCL కార్యాలయ భవనం, 2వ అంతస్తు, ఖాజాగూడ రోడ్, ORR కు పక్కన, నానక్‌రామ్‌గూడ, హైదరాబాద్-500104, ఇ-మెయిల్ : cgmhgcl@gmail.com
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
టెండర్ ప్రకటన నం.13/CGM(T)/HGCL/DGM(T)-IV/2023-24 తేది: 04.03.2024
హైదరాబాద్ నానక్‌రామ్‌గూడ వద్ద HGCL బిల్డింగ్ ప్రహరీ గోడకు సౌరశక్తి ఫెన్సింగ్ మరియు వ్యూ కట్టర్స్ నెలకొల్పడం మరియు సరఫరా పని కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫారం పై టెండర్లు కోరబడుతున్నవి. టెండర్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్‌కు ప్రారంభ తేది: 07.03.2024. టెండర్ దాఖలుకు చివరి తేదీ, సమయం: 21.03.2024 మ.3.00గం. వరకు. టెక్నికల్ బిడ్ తెరచుటకు తేదీ, సమయం : 21.03.2024 మ.3.30గం. వద్ద. తదుపరి వివరాలకు https://tender.telangana.gov.in లాగాన్ అవ్వండి. బిడ్ ప్రకటనకు సంబంధించిన ఏ సవరణ, తాజా తేదీలయినా ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫాంపై ప్రచురింపబడును.
సం/-. చీఫ్ జనరల్ మేనేజర్ (టెక్) HGCL.
DIPR.No.11362-PP/CL/Advt/1/2023-24 తేదీ: 06.03.2024

आईआरईएल (इंडिया) लिमिटेड IREL (ఇండియా) లిమిటెడ్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
CIN : U15100MH1950GOI008187 Website : www.irel.co.in
ISO 9001: 2015, ISO 14001: 2015 & ISO 45001 : 2018 Company
Azadi Ka Amrit Mahotsav
Ref: ADVT.NO.23-24/17 టెండర్ ప్రకటన తేది: 07.03.2024
IREL, OSCOM ఈ క్రింది ఐటమ్‌లు/ఉద్యోగం పని వివరణలకు ప్రతిపాదన కొరకు అభ్యర్థన కోరుతోంది

| బిడ్ నం. | పని ఉద్యోగం/ఐటమ్ వివరణ |
|---|---|
| GEM/2024/B/4688407 | మైనింగ్ ఏరియాలో వివిధ పనులకు ఆపరేటర్‌లు మరియు ఇంధనంతో సహా లోడర్ మరియు ఎక్స్‌కవేటర్ అద్దెకు తీసుకొనుట |
| GEM/2024/B/4681103 | TSP ఉత్పత్తి హేండిల్ చేయుట |
| GEM/2024/B/4679865 | HDPE పైప్ యొక్క సరఫరా |
| GEM/2024/B/4683231 | మైనింగ్ యొక్క మెకానికల్ నిర్వహణ కొరకు AMC |

బిడ్డర్ టెండర్ డాక్యుమెంట్‌ను http:irelco.in, http://gem.gov.in, నుండి లేదా https://eprocure.gov.in/eprocure/app నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. ఏ సవరణ/పై టెండర్ల పొడిగింపు ఏదైనా పైన పేర్కొన్న వెబ్ సైట్‌లలో మాత్రమే వుంచబడును.
CBC 48129/12/0077/2324 సం/-. GM & HEAD, MMD, OSCOM.

# హస్తినకు చేరిన ఆదిలాబాద్ రాజకీయం

## టికెట్ కోసం బిఎల్ సంతోష్‌ను కలిసిన ఎంపి సోయం

**హైదరాబాద్, మార్చి 6 ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడి ఆదిలాబాద్ పర్యటన అనంతరం రాజకీయాలు రసవత్తంగా మారాయి. జిల్లాలో టికెట్ ఆశించేవారి సంఖ్య విపరీతంగా పెరగడంతో మొదటి జాబితాలో సిట్టింగ్ ఎంపి స్థానం గల్లంతు అయింది. సిట్టింగ్‌ల స్థానాలు పదిలం అని మొదట అదిష్టానం ప్రకటించింది. కానీ మొదటి జాబితో సోయం పేరు ప్రకటించలేదు. దీంతో తొలి జాబితాలో సిట్టింగ్ టికెట్టు రాకపోవడంతో ఆదిలాబాద్ ఎంపి సోయంబాపురావు తీవ్ర నిరుత్సాహంలో ఉన్నారు. అధిష్టానంతో తాడోపేడో తేల్చుకునేందుకు బుధవారం ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. మధ్యాహ్నం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బిఎల్ సంతోష్‌నుకలిసి జిల్లా రాజకీయ పరిస్థితుల గురించి వివరించారు. ఆదివాసిగిరిజనుల ప్రాబల్యం అధికంగా ఉన్న తన పార్లమెంటు నియోజకవర్గం లో 39శాతం ఓటు బ్యాంకు పెరిగిందని, తాను గెలిచిన తరువాత నలుగురు జెడ్‌పిటిసిలు, ఎంపిపిలు, ఆ తరువాత నలుగురు శాసనసభ్యులు బిజెపి తరుపున గెలిచారని ఆయనకు వివరించారు. పార్టీ కోసం, జిల్లా సమస్యల కోసం పాటుపడిన తనకు తొలి జాబితాలో టికెట్టు దక్కలేదంటూ వాపోయారు. సర్వే రిపోర్టుల ప్రకారం పార్టీకి పెరిగిన ఆదరణ సంస్థాగత అంశాలపై మరోసారి టికెటు విషయంలో పునరాలతోచిస్తామని బిఎల్ సంతోష్ హామి ఇచ్చినట్లు ఎంపి సోయం బాపురావు వివరించారు. ఆదిలాబాద్ బిజెపి టికెట్ కోసం 43మంది ఆశావాహులు దరఖాస్తులు చేసుకున్నారని, వడపోత కార్యక్రమం కొనసాగుతుందన్నారు. రెండో జాబితాలో అయినా తన పేరు ప్రకటించాలని సంతోష్‌ను కోరారు.

# ఎన్టీపీసీ కరెంట్‌లో తెలంగాణకు 85 శాతం

## ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ కేదార్‌రంజన్

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని రామగుండం నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ)లో ఉత్పత్తి చేసే కరెంటులో అత్యధిక భాగం తెలంగాణకు సరఫరా అవుతోంది. ఎన్టీపీసీ స్టేజ్-1 కింద నిర్మించిన ప్లాంట్‌లో ఉత్పత్తి అయిన విద్యుత్‌లో రాష్ట్రానికే 85 శాతం సప్లై అవుతోందని ఎన్టీపీసీ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ కేదార్‌రంజన్ పాండు తెలిపారు. ఈ మేరకుబుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రామగుండంలో 1983లో 200 మెగా వాట్లతో ప్రారంభమైన విద్యుత్ ప్లాంట్ విస్తరిస్తూ ఇప్పుడు 4,200 మెగావాట్లకు చేరుకుందన్నారు. దేశంలోనే అతి పెద్ద 100 మెగా వాట్ల సామర్థ్యం గల ఫ్లోటింగ్ సోలార్ కరెంట్ ఉత్పత్తి రామగుండంలో జరుగుతోందని వివరించారు. త్వరలోనే మరో 76 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్, 56 మెగావాట్లతో ఖాళీ ప్రదేశాల్లో ల్యాండ్ సోలార్ ప్లాంట్లను ఏర్పాటున చేయనున్నట్లు వెల్లడించారు. ఇదే సమయంలో తెలంగాణ ఎన్టీపీసీ ప్లాంట్‌లో భాగంగా స్టేజ్-2 కింద 2,400 మెగావాట్ల ప్లాంట్ నిర్మాణానికి సంబంధించిన ప్రక్రియ కొనసాగుతోందని చెప్పారు.

# ప్రణీత్ రావు వెనుక ఎవరెవరు?

## హార్డ్ డిస్కుల విధ్వంసంపై ముదురుతున్న వివాదం

## ఉన్నతాధికారుల పాత్రపై కొనసాగుతున్న విచారణ

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** రాష్ట్ర నిఘా విభాగంలో అత్యంత కీలకమైన స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబి)లో కాల్ డేటా, హార్డ్ డిస్కుల ధ్వంసంపై నెలకొన్న వివాదం ముదురుతోంది. గతంలో ఇక్కడ డిఎస్‌పిగా పనిచేసిన ప్రణీత్ రావు అలియాస్ ప్రణీత్ కుమార్ ఈ విధ్వంసానికి పాల్పడిన విషయం తెలిసిందే. ఇందుకు గానూ ప్రణీత్ రావుపై పోలీసు శాఖ వేటు వేసి విచారణకు ఆదేశించగా దీనికి సంబంధించిన దర్యాప్తు వేగంగా కొనసాగుతోంది. ఈ కేసులో ప్రణీత్ కుమార్‌ను ఇందుకు ప్రోత్సహించిన ఉన్నతాధికారులు ఎవరు...? ఏం ఆశించి వారు ఇలా చేశారు? దీనివల్ల వారు ఏమైనా ప్రయోజనం పొందారా.? అనే అంశాలపై పోలీసు శాఖ అం తర్గతంగా విచారణ చేయసాగింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించడంతో ఈ కేసులో కొత్త విషయాలు వెలుగుచూసే వీలుంది. రాష్ట్రంలో గత నవంబర్ నెలాఖరున అసెంబ్లీ ఎన్నికలు జరిగిన సమయంలో డిసెంబర్ మూడవ తేదీన ఫలితాలు వెలువడి, ఏడవ తేదీన కొత్త సర్కారు కొలువు తీరి న వేళ కొన్ని సర్కారీ విభాగాల్లో చోటుచేసుకున్న పరిణామాలు సంచలనం రేపడం తెలిసిందే. ఈ పరిణామాలు అప్పటి బిఆర్ఎస్ సర్కారును, అప్పట్లో అక్కడ పనిచేసి న అధికారులకు ఇప్పుడు మెడకు చుట్టుకుంటున్నాయి. ఇందులో మొదటిది పశు సంవర్ధక శాఖ వ్యవహారం. శాంతినగర్‌లో ఆశాఖ కార్యాలయంలో ఫైళ్ల గల్లంతుపై నాంపల్లి పోలీసులు కేసు నమోదు కాగా దీంతో ఆ విభాగం ఓఎస్‌డి కల్యాణ్ ముందస్తు బెయిలు తీసుకున్నారు. దీని తరువాత ఇదే శాఖలో గొర్రెలతో పాటు ఆవుల కొను గోలులో భారీ కుంభకోణాలు వెలుగు చూడడం, దీనిపై ఎసిబి విచారణ చేబట్టడం తెలిసిందే. దీనిని విజిలెన్స్‌కు బదిలీ చేయడం విదితమే. ఇక తాజా వివాదం ఎస్ఐబి మెడకు చుట్టుకుంది. వివాదాలకు దూరంగా వుండే ఈ విభాగం తొలిసారిగా వార్తల్లో నిలిచింది. నక్సలైట్ల కార్యకలాపాలకు సంబంధించిన సమాచార సేకరణ, తదుపరి కార్యక్రమాల కోసం వున్న ఎస్ఐబిలో మావోయిస్టులు, పౌర హక్కులు, ఇతర అనుమానితుల ఫోన్‌ల ట్యాపింగ్‌కు ప్రత్యేకంగా ఒక యూనిట్ వుంది. ఈ యూనిట్‌కు అ ప్పట్లో డిఎస్‌పి ప్రణీత్ రావు పనిచేశారు. ఈయన ఇక్కడ పనిచేసిన సమయంలోనే ఎస్ఐబిపై అప్పట్లో ప్రతిపక్షంలో వున్న కాంగ్రెస్ సహా పలు పార్టీలు తీవ్ర ఆరోపణ లు చేశాయి. తమ ఫోన్‌లను ఎస్ఐబి అధికారులు ట్యాపింగ్ చేస్తున్నారని, ఇదంతా ఎస్ఐబి ఓఎస్‌డి డాక్టర్ ప్రభాకర్ రావు నేతృత్వంలో సాగుతోందని అప్పట్లో ప్రతిపక్ష నేతలు ఆరోపించారు. దీనిని అప్పట్లో ప్రభుత్వంతో పాటు పోలీసు అధికారులు ఖండించారు. ఇక ప్రస్తుత విషయానికి వస్తే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఓడిపోయి కాంగ్రెస్ పార్టీఅధికారంలోకి రాగానే కీలకవిభాగాల బాస్‌లు బదిలీ అయ్యారు. కొన్ని శాఖలకు బాస్‌లుగా వున్న విశ్రాంత అధికారులు రాజీనామా చేశారు. వీరిలో ఎస్ఐబి ఓఎస్‌డి ప్రభాకర్ రావు కూడా వున్నారు. అయితే ఆయన రాజీనామా చేసిన తరువాత డిసెంబర్ తొమ్మిదవ తేదీన ఎస్ఐబి కార్యాలయంలో ఫోన్ ట్యాపింగ్ విభాగం ఎ స్‌ఓటిలో హార్డ్ డిస్కులతో పాటు కాల్ డేటా సహా మరికొన్ని వస్తువులు, ఉపకరణాలు ధ్వంసం అయినట్లు అనంతరం అక్కడ విధుల్లో చేరిన అధికారులు గుర్తించారు. డిఎస్‌పి ప్రణీత్ రావు పనిచేసిన ఎస్ఓటిలో ఈ విధ్వంసం జరిగినట్లు తేలింది. కాగా ఈ విధ్వంసం జరిగాక కూడా డిఎస్‌పి ప్రణీత్‌రావు దాదాపు మూడు నెలల పాటు ఇక్కడే వున్నారు.

ఇటీవల జరిగిన బదిలీలలో ఆయనను సి రిసిల్లా జిల్లాకు బదిలీ చేశారు. ఆయన స్థానంలో వచ్చిన మరో అధికారి ఈ విధ్వంసాన్ని గుర్తించి పై అధికారులకు తెలియ చేయడంతో విషయం బహిర్గతమయ్యింది. దీంతో ప్రణీత్‌రావుపై వేటు పడింది. దీనిపై విచారణకు సర్కారు ఆదేశించగా ఎస్ఐబి ఉన్నతాధికారులు రంగంలో దిగి సమాచారం సేకరించసాగారు. ఈ ఘటనలో ఏం జరిగిందనే దానిపై సస్పెండ్ అయిన డిఎస్‌పి ప్రణీత్ రావును విచారించాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు. ఆయనను విచారించిన తరువాత వెలుగుచూసే సమాచా రం ఆధారంగా ఆయన వెనుక అప్పట్లో వున్న ఉన్నతాధికారులను కూడా విచారించేందుకు ఎస్ఐబి అధికారులు సిద్ధమవుతున్నారు.

# ఎస్ఐబి డిఎస్‌పి ప్రణీత్ రావు సిఐగా రివర్షన్?

## కమ్యూనికేషన్స్ చట్టం కింద కేసు నమోదు?

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** ఎస్ఐబిలో హార్డ్ డిస్కులు, కాల్ డేటాతో పాటు పలు డాక్యుమెంట్లను విధ్వంసం చేసిన కేసులో సస్పెండ్ అయిన డిఎస్‌పి ప్రణీ త్‌రావు అలియాస్ ప్రణీత్ కుమార్‌ను పోలీసు శాఖ సిఐగా రివర్షన్ చేయనున్నట్లు సమాచారం. 2007 బ్యాచ్‌కు చెందిన ఆయన ఎస్ఐబిలో పనిచేసిన సమయంలోనే యాక్సలేటరీ పదోన్నతులు అందుకుని డిఎస్‌పి స్థాయికి చేరారు. అయితే రాష్ట్రంలో ప్రభుత్వం మారాక వెలుగు చూసిన హార్డ్ డిస్కులు, కాల్ డేటాతో పాటు పలు డా క్యుమెంట్లను విధ్వంసంకేసులో ఆయనపై సస్పెన్షన్ వేటు పడింది. దీనిపై ఎస్ఐబి ఉన్నతాధికారులు విచారణ చేస్తున్నారు. ఈ వ్యవహారంలో ఆయనపై చట్టపరంగా కమ్యూనికేష న్స్ చట్టం కింద కేసు నమోదు చేయనున్నట్లు తెలిసింది. దీంతోపాటు ఆయనను సిఐగా రివర్షన్ చేయనున్నట్లు సమాచారం. ఒకటి రెండురోజుల్లో ప్రణీత్ రావును విచారించి తదుపరి చర్యలు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

BAJAJ FINSERV
బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యూవెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యూవెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(15-03-24) ఆదిలాబాద్ - ద్వారకా నగర్; PV97SGL6343003, 6401741. ఆర్మూర్ - అంబేడ్కర్ చౌరాస్తా; PB56GOL6061822, 6355292, 6383802, 6390845, 6391476, 6415901, 6426528, 6423473, 6445711, 6461432, 6490996. బాన్స్‌వాడ - బస్ స్టాండ్; P55MSGL6358951, 6434190. భద్రాచలం - ఆర్టీసీ బస్ స్టాండ్; PX73SGL6412030, 6472741, 6498577, 6511420. భోధన్ - నాందేడ్ మైన్ రోడ్; P90HSGL6276415, 6273917, 6273603, 6317747, 6325102, 6412876, 6434515, 6462467, 6488231, 6492346. (16-03-24): భోంగీర్ - హైదరాబాద్ రోడ్; P93HSGL6434050. భూపాలపల్లి - మెయిన్ రోడ్; PZ34SGL6284208, 6283980, 6424319, 6452777, 6478962, 6480154. జనగాం - బాలాజీ నగర్; PZ29GOL6375281, 6452635, 6499575, 6511334. కాగజ్‌నగర్ - పటేల్ రోడ్; 71MGOL6299592, 6300199, 6314218, 6368452, 6426399, 6454424, 6473353, 6481075, 6497917. (18-03-24) కామారెడ్డి - నిజామాబాద్ రోడ్; PB6QGOL6074367, 6286416, 6299620, 6314080, 6335240, 6353142, 6367386, 6374226, 6377752, 6393908, 6412090, 6414107, 6427245, 6426214, 6437889, 6433402, 6448066, 6453184, 6465891, 6461952, 6473668, 6470096, 6479943, 6480541, 6481619, 6493374, 6498852. కరీంనగర్ - సీఐఆర్‌సీ రోడ్; PS65SGL6276516, 6462168. ఖమ్మం - గాంధీ చౌక్; PB54GOL6024521, 6093680, 6357794, 6375290, 6377244, 6392668, 6423179, 6436181, 6452274, 6469456, 6489997. ఖమ్మం - జమ్మిబండ రోడ్; PS46SGL6155840, 6284152, 6375022, 6385388, 6412965, 6461759, 6470560, 6509661. కోరుట్ల; PV44SGL6316818, 6313829, 6341324, 6358271, 6384353, 6391124, 6404654, 6509386. కొత్తగూడెం - మెయిన్ బజార్; P7B6GOL6106234, 6309177, 6444651, 6499004, 6501655, 6510266. మంచిర్యాల - హైదరాబాద్ రోడ్; P544GOL6285862, 6307940, 6334907, 6404054, 6463478, 6472366, 6509357. మణుగూరు - అశోక్ నగర్; P21QGOL6043776. మెదక్ - బీజ బ్రాహ్మణ స్ట్రీట్; P92HSGL6274981, 6343281, 6425644, 6427739, 6452036, 6499833, 6498101. (20-03-24) మిర్యాలగూడ; P7B7SGL6305081, 6351190, 6386561, 6390819, 6391509, 6415878, 6416031, 6437062, 6481125, 6489198, 6489840, 6490237. నల్గొండ; P558SGL6374350. నిర్మల్ - గంగా కాంప్లెక్స్; PU60GOL6361478, 6370158, 6403174, 6424752, 6489386, 6489549, 6499365. నిజామాబాద్ - కోటి హిల్స్ రోడ్; PB94SGL6274015, 6282997, 6391915, 6394020, 6414174, 6452463, 6472029, 6491134, 6497708. నిజామాబాద్ - వినాయక నగర్; P561SGL6304481, 6432620. (21-03-24) పెద్దపల్లి; PY29GOL5816301, 6181775, 6199737, 6445293, 6482221. సదాశివపేట్ - రాఘవేంద్ర నగర్; P91HGOL6314740, 6375793, 6436318. షాద్‌నగర్ - వెంకటేశ్వర కాలనీ; P22DGOL5973848, 6285156, 6502141. సంగారెడ్డి; P4D3GOL6295141, 6295196, 6334903, 6404347, 6500730. (22-03-24) సిద్దిపేట్ - రాజీవ్ హర్; P4J7GOL5567366, 5875261, 5924758, 6073159, 6182591, 6304152, 6354630. సత్తుపల్లి - మసూద్ మార్కెట్; P94HSGL6141522, 6181509, 6276991, 6282229, 6426623, 6481637, 6508783. శంషాబాద్; PY30GOL6107200, 6275765, 6276856, 6323902, 6351454, 6379122, 6378507, 6412433, 6414524, 6479388, 6478981, 6489710. సిద్దిపేట్ - మెదక్ రోడ్; PU57GOL6248807. (23-03-24) గజ్వేల్ - సిద్దిపేట్; P99CGOL6344062, 6359862, 6374035, 6481687, 6508615. గోదావరిఖని - కళ్యాణ్ నగర్; P6W4SGL6317557, 6373875, 6445644. హలియా - దేవరకొండ మైన్ రోడ్; P96UGOL5785849, 6391426, 6416838, 6423992, 6444341, 6489012. హుస్నాబాద్-అక్కన్నపేట్ చౌరాస్తా; P59MSGL6383543. (25-03-24) జహీరాబాద్; P19WSGL6322870, 6488739. జగిత్యాల్ - ధర్మపురి రోడ్; PU61SGL6375684. వనపర్తి - రాజీవ్ చౌక్; PU55GOL6368707. వరంగల్ - కేయూ క్రాస్ రోడ్; P592SGL6158802, 6226395, 6438159, 6489686, 6490371, 6488659. వరంగల్ - స్టేషన్ రోడ్; P04IGOL5790601, 6306519, 6481071. మెల్లెంపు - బుగ్గారం; P20QSGL6304227, 6325368, 6368124, 6390570, 6470966, 6503274.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త


మనం ఎలా ఉండాలో ఏకాంతం నేర్పుతుంది,
మనం ఎలా ఉన్నామో సమాజం చెబుతుంది.

-సెసిల్

# ప్రమాదం అంచున ప్రజారోగ్యం


జనారోగ్యమే జాతి మహాభాగ్యమనే లక్ష్యంతో దేశ ప్రజలను పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసేందుకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చు చేశారు, చేస్తూనే ఉన్నారు. అటు కేంద్ర ప్రభుత్వం కానీ, ఇటు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కానీ లెక్కలేనన్ని పథకాలు ప్రవేశ పెట్టారు. మన రాజ్యాంగ నిర్మాతలు ప్రజారోగ్యం విషయంలో పాలకులు తీసుకోవాల్సిన చర్యలగూర్చి రాజ్యాంగంలో పొందుపరిచారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా నేటికీ అందరికీపరిపూర్ణ ఆరోగ్య వసతులు కల్పించడం అటుంచి కనీస వైద్యం అందించడంలో కేంద్ర,రాష్ట్ర పాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. ఎన్నిఆస్పత్రులు ఏర్పాటు చేసినా, ఎంత డబ్బు ఖర్చుచేసినా, ఎంత మంది డాక్టర్లను నియమించినా వ్యాధులను నియంత్రించడంలో విఫలమవుతున్నారనేది కాదనలేని వాస్తవం. తెలుగు రాష్ట్రాలతోసహా దేశ వ్యాప్తంగా కూడా వైద్యం విషయంలో లోటు స్పష్టంగా కన్పిస్తున్నది. మొన్న కరోనా విజృంభించిన సమయంలో వైద్యరంగం డొల్లతనం బయటపడింది. ప్రాణాపాయం నుండి కాపాడే మందుల సంగతి అటుంచి చివరకు ఆక్సిజన్ అందక వందల సంఖ్యలో ప్రాణాలు పోయాయంటే అర్థంచేసుకోవచ్చు. అధికారంలో ఉన్నపార్టీలు మారినప్పుడు, చివరకు మంత్రులు మారినప్పుడు కూడా విధానాలు మారిపోతున్నాయి. మందుల లేమి, సిబ్బంది, మౌలిక వసతుల కొరతతోపాటు ఉన్నతస్థాయిలో అవగాహనాలోపం, ఆశ్రితపక్షపాతం, అవినీతి, నిర్లక్ష్యం, అసమర్థత కారణంగా ఆశించినమేరకు ఉన్న సిబ్బందితో కూడా పనిచేయించలేకపోతున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మండల కేంద్రాల్లో ఉన్న అనేక ఆస్పత్రుల్లో అవసరం మేరకు సిబ్బంది ఉండరు. డాక్టర్లు ఎప్పుడు వస్తారో, ఎప్పుడు వెళ్తారో తెలియదు. ఒకవేళ వాళ్లంతా ఉన్నా మందులు ఉండవు. రోగనిర్ధారణకు సంబంధించిన పరికరాలున్నా అందులో వాడే రసాయనాలుండవు. ఉన్నా అవి కాలం చెల్లిపోయి ఉంటాయి. ప్రతిదానికి బయటకు వెళ్లి మందులు తెచ్చుకోండి, బయట పరీక్షలు చేయించుకోండి అంటూ చీటీలు రాసి పంపడం సర్వసాధారణమైపోయింది. చివరకు తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాకరంగా ఉన్న గాంధీ, ఉస్మానియా లాంటి ఆస్పత్రుల్లో కూడా ఇలాంటి దురదృష్టకర పరిస్థితులు నెలకొనడం బాధాకరం. దీనికి తోడు ప్రభుత్వ ఆస్పత్రులకు సరఫరా అవుతున్న మందుల్లో నాసిరకం ఉన్నాయనే ఆరోపణ ఏనాటి నుంచో వినిపిస్తున్నాయి. అవి వాడితే రోగాలు తగ్గే అవకాశాలు లేవనే అనుమానాలు రోజురోజుకు బలపడుతున్నాయి. గతంలో ప్రభుత్వం కొనుగోలు చేసిన మందుల విషయంలో జరిగిన అవకతవకలను పోలీసు శాఖ అధికారులు చేసిన దాడుల్లో బయటపడ్డాయి. ఈ మందుల సరఫరా కొందరు దళారుల కనుసన్నుల్లో జరుగుతున్నదనేది జగమెరిగిన సత్యం. ప్రభుత్వ ఆధీనంలోని వైద్యశాలల పరిస్థితి ఇలా వుంటే ఇక ప్రైవేట్ వైద్యం ఇటీవల కాలంలో సామాన్యులకు అందుకోలేనంతగా పెరిగిపోయింది. వ్యాధిని చూసి కాకుండా రోగిజేబునుచూసి చికిత్స చేసే పరిస్థితులు దాపురించాయి. ఫైవ్‌స్టార్ ఆస్పత్రుల కల్చర్ ప్రవేశించిన తర్వాత అందులోకి అడుగుపెట్టే పరిస్థితుల్లో మామూలు ప్రజలు లేరు. సాధారణ జ్వరాలు వచ్చినా, యూరిన్, బ్లడ్ వంటి చేయగలిగినవన్నీ పరీక్షలు రోగి ఆర్థిక పరిస్థితులను బట్టి చేయిస్తున్నారు. అవసరం ఉందో లేదో రోగులకు తెలియదు కనుక ప్రశ్నించే అవకాశం లేదు. అధికశాతం ప్రైవేట్ ఆస్పత్రులు ఇదేరకమైన వ్యాపారంలో పయనిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలు కొన్ని ఆస్పత్రులకు కల్పతరువుగా మారాయి. ఇది కొందరు ప్రజలకు ఉపయోగపడుతున్నమాట వాస్తవమేకావచ్చు. అంతకుమించి దోపిడీ జరుగుతున్నది. పట్టించుకునే పరిస్థితుల్లో పాలకులు లేరు. చివరకు ఫైవ్‌స్టార్ ఆస్పత్రుల్లో ప్రభుత్వం డబ్బుచెల్లించలేని పేదలను విడదీసి చూసే దౌర్భాగ్యపు పరిస్థితి నెలకొన్నది. గత రెండుదశాబ్దాలుగా తెలుగు రాష్ట్రాల్లోనే ఏయే ఆస్పత్రికి ఎన్నికోట్ల రూపాయలు ఇచ్చారో లెక్కలు తీస్తే విస్తుపోవాల్సి వస్తుంది. ఈ డబ్బంతా ప్రభుత్వాస్పత్రులకు వెచ్చించి జిల్లాకు ఒకఆస్పత్రినిర్మించి, అన్నిహంగులు కల్పించి ఉంటే ప్రభుత్వరంగంలోనే ఎంతో అభివృద్ధి చెంది ఉండేదని డాక్టర్లు అభిప్రాయపడుతున్నారు. ఇక కుగ్రామాల్లో పరిస్థితి వర్ణనాతీతంగా ఉంది. వచ్చీరాని వైద్యంతో డాక్టర్లుగా చెలామణి అవుతున్న కొందరు మందులు ఇస్తున్నారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో అటెండర్లుగా, వార్డుబాయ్‌లుగా పనిచేసినవారు, స్వీపర్లుగా ఉన్నవారు గ్రామాల్లో డాక్టర్లుగా బాహాటంగాబోర్డులు పెట్టుకొని చెలామణి అవుతున్నారు. మందుల పేర్లు కూడారాయలేనివారు, చదవలేనివారు ఈ డాక్టర్ల జాబితాలో చేరిపోతున్నారు. చిన్నచిన్న ఆపరేషన్లు చేయడానికికూడా వెనుకాడడంలేదు. అయినా వారివద్దకే గ్రామీణ ప్రజలు ఎక్కువగా పోతుండడం ఆశ్చర్యం కలిగిస్తున్నది. ప్రభుత్వ డాక్టర్లు ఎప్పుడు వస్తారో, ఎప్పుడు వెళ్తారో తెలియదు. కానీ ఆ డాక్టర్లు అందుబాటులో ఉంటారని రాత్రి, అర్ధరాత్రి కేకవేసినా వచ్చి చూస్తారని చెప్తున్నారు. ఇలావచ్చీరాని వైద్యంతో వారు చేస్తున్న చికిత్సలతో ఎందరో అమాయకులు ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారు. మరొకపక్క నకిలీ, నాసిరకంమందులు ఇటీవలకాలంలో విపరీతంగా మార్కెట్లోకిచేరుకున్నట్లు గతవారం రోజులుగా తెలంగాణలో అధికారులు చేస్తున్న దాడులు స్పష్టం చేస్తున్నాయి. ఇవన్నీ కలిపి ప్రజారోగ్యాన్ని పతనం అంచునకు తీసుకుపోతున్నాయి. పాలకులు ప్రజారోగ్యంపై మాటలు కాకుండా చేతల్లో చూపాలి.

మన సమస్యలకు పరిష్కారాలు మనదగ్గరే ఉంటాయి. కానీ మనం ఎవరో పరిష్కరించాలని అనుకుంటామంతే.



షేక్స్పియర్

మనిషి తన ధనాన్ని బుర్రగా మార్చుకుంటే దాన్నెవరూ తస్కరించలేరు. జ్ఞానంపై పెట్టిన పెట్టుబడి ఎల్లప్పుడూ మంచి వడ్డీనే ఇస్తుంది.



జేన్‌పోర్టర్

# ఐక్యరాజ్యసమితి వ్యవహారశైలిపై భారత్ ఆక్షేపణ

***ప్రపంచ ఆర్థికవ్యవస్థను అతలాకుతలం చేసిన కరోనా కల్లోలం తరువాత కూడా దేశంలోని 140 కోట్ల ప్రజలకు ఉచితవ్యాక్సిన్, అల్పాదాయ వర్గాలకు ఉచిత రేషన్ అందించి ఆర్థికప్రగతి వేగాన్ని సంరక్షించుకుంటూ ప్రపంచంలోనే ఆర్థికంగా అత్యంత శక్తివంతమైన ఐదవ దేశంగా ఎదగడాన్ని చైనా జీర్ణించుకోలేకపోతోంది. అయితే ప్రపంచశాంతి కోసం అహర్నిశలు పాటుపడుతూ అన్ని దేశాలతో మైత్రీ సంబంధాన్ని కొనసాగిస్తూ వసుదైక కుటుంబ భావనతో చరిత్రలో ఏనాడూ కూడా ఇతరదేశాలపై దండెత్తని శాంతి కాముకమైన భారతదేశానికి ఐక్యరాజ్యసమితి భద్ర తా మండలిలో శాశ్వత సభ్యత్వం కల్పించడం సముచితమేకాక ఐక్యరాజ్యసమితి గౌరవాన్నికూడా ఇనుమడింప చేస్తుంది.***



యేచన్ చంద్రశేఖర్

మొదటి ప్రపంచ యుద్ధం అనంతరం ఏర్పడిన సంస్థ లీగ్ ఆఫ్ నేషన్స్‌కు కొనసాగింపుగా 1945లో రెండవ ప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాత అంతర్జాతీయ శాంతి భద్రతలను కాపాడటానికి, ఆర్థిక, సామాజిక, మానవతా సమస్యలపై దేశాల మధ్య సహకారాన్ని సాధించే ప్రయత్నంలో భాగంగా ఐక్యరాజ్యసమితి స్థాపించబడింది. ఐక్యరాజ్యసమితి చార్టర్ కింద జనవరి 17, 1946న స్థాపించబడిన ఆరు ప్రధాన విభాగాలలో ఒకటైన 'భద్రతా మండలి'లో ఐదు శాశ్వత సభ్య దేశాలైన అమెరికా, రష్యా, యునైటెడ్ కింగ్‌డమ్, చైనా, ఫ్రాన్స్‌లు 'వీటో' అధికారం కలిగి ఉండగా రొటేషన్ పద్ధతిలో రెండు సంవత్సరాల కాల పరిమితితో ఎంపిక కాబడే మరో 10దేశాలు అశాశ్వత సభ్య దేశాలుగా ఉంటాయి. లండన్‌లోని చర్చ్‌హౌస్, వెస్ట్ మినిస్టర్‌లో తొలి సమావేశం తరువాత అమెరికాలోని న్యూయార్క్‌లో ఐక్యరాజ్యసమితి శాశ్వత కార్యాలయం ఏర్పాటయింది. ఆరు విభాగాలలోనే మరొకటైన 'జనరల్ అసెంబ్లీ' అనేది ఐక్యరాజ్యసమితి ప్రధాన విధాన రూపకల్పన సంస్థ. సమితిలోని మొత్తం 193సభ్యదేశాలు జనరల్ అసెంబ్లీలో ప్రాతినిధ్యం వహిస్తాయి. ప్రతిసంవత్సరం సెప్టెంబరులో న్యూయార్క్‌లో జరిగే జనరల్ అసెంబ్లీ వార్షిక సమావేశాలకు అనేకమంది దేశాధినేతలు హాజరై ప్రసంగిస్తారు. శాంతిభద్రతలు, కొత్తసభ్యుల ప్రవేశం, బడ్జెట్ విషయాల వంటి ముఖ్యమైన విధానపరమైన నిర్ణయాలకు సాధారణ అసెంబ్లీలో మూడింట రెండువంతుల మెజారిటీ అవసరం. ఇతర అంశాలపై సాధారణ మెజారిటీతో నిర్ణయాలు తీసుకోబడతాయి. జనరల్ అసెంబ్లీ వార్షికసమావేశంలో ఒకసంవత్సరం పాటు కాలపరిమితి గల అధ్యక్ష పదవికి అభ్యర్థిని ఎన్నుకుంటారు. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత వాటి ప్రాముఖ్యత ఆధారంగా కొన్నిసార్లు 'పి5'గా పిలువబడే ఐదుదేశాలకు భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం మంజూరు చేయబడింది. భద్రతా మండలిలో ఇతర సభ్యులకు లేని వీటో విశేష అధికారం శాశ్వతసభ్యులకు సంక్రమింపబడింది. ఐక్యరాజ్యసమితి ఓపెన్ హ్యామ్ అంతర్జాతీయ న్యాయసూత్రం ప్రకారం రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత వాటి ప్రాముఖ్యత ఆధారంగా కొన్నిసార్లు పి5గా పిలువబడే ఐదుదేశాలకు భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం మంజూరు చేయబడింది. 1945 నాటి పరిస్థితుల ఆధారంగా 'శాశ్వత సభ్యత్వం' కట్టబెట్టిన ఐదు దేశాలతోనే భద్రతా మండలి వ్యవహారాలను కొనసాగిస్తూ ప్రపంచంలోనే ఐదవ ఆర్థిక వ్యవస్థగా, నూటనలభై కోట్లపై చిలుకు జనాభాతో అతిపెద్ద ప్రజాస్వామిక దేశంగా పరిఢవిల్లుతున్న భారతదేశానికి ఇంకాప్రాతినిధ్యం కల్పించకపోవడం అత్యంత ఆక్షేపణీయం. 1950లో అమెరికా, 1955లో భారత్‌కు ఐక్యరాజ్య సమితిలో శాశ్వత సభ్యత్వం ఇవ్వజూపగా అప్పటి ప్రధాని నెహ్రూ అందుకు నిరాకరించి భారత్‌కు పక్కలో బల్లెంలా నిరంతరం కాలు దువ్వే చైనాకు శాశ్వత సభ్యత్వం కట్టబెట్టేలా సహకరించారన్న అంశం అప్పుడప్పుడు చర్చకు రావడం మనకు తెలుసు. 1986 రాజీవ్ గాంధీ, భారతదేశాన్ని అణ్వాయుధ దేశంగా మార్చిన తర్వాత వాజ్‌పేయిలు ఈ అంశాన్ని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీసమావేశాల్లో లేవనెత్తినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. యుఎన్ చార్టర్ ప్రకారం అంతర్జాతీయ శాంతి భద్రతలను పరిరక్షించాల్సిన బాధ్యత ఐక్యరాజ్యసమితి భద్ర తా మండలి భుజస్కంధాలపై ఉంది. మండలిలోని ప్రతిసభ్య దేశానికి ఒక ఓటు ఉంటుంది. చార్టర్ ప్రకారం అన్ని సభ్య దేశాలు కౌన్సిల్ నిర్ణయాలకు కట్టుబడి ఉండాలి. అంతర్జాతీయంగా శాంతి భద్రతల సమస్య తలెత్తినప్పుడు వాటి ఉనికిని గుర్తించడంలో భద్రతామండలి ఎల్లప్పుడూ ముందుం





టుంది. ఇరుపక్షాలను గుర్తించి శాంతియుత మార్గాల ద్వారా సమస్య పరిష్కరించుకునేందుకు సిఫార్సులను అందిస్తుంది. పరిస్థితులు విషమించిన సందర్భాలలో శాంతి పునరుద్ధరణకు భద్రతామండలి ఆంక్షలు విధించడంతోపాటు అవసరమైతే తన నేతృత్వంలో పనిచేసే శాంతి భద్రతా బలగాలను వినియోగించి విధ్వంసాన్ని అరికట్టవచ్చు. అయితే అంతర్జాతీయ శాంతి భద్రతలను కాపాడే ప్రాథమిక బాధ్యతతో ఏర్పాటైన భద్రతా మండలి సమర్థతపై సంవత్సరంపైగా కొనసాగుతున్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, పాలస్తీనా స్వయం ప్రతిపత్తి కోసం ఇజ్రాయిల్, హమాస్‌ల మధ్య గాజాలో జరుగుతున్న యుద్ధం, లెబనాన్ స్థావరంగా ఇజ్రాయిల్‌పై జరుగుతున్న హెజ్బుల్లా తీవ్రవాద దాడులు, గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు, యెమెన్‌లోని హౌతి తీవ్రవాదులు సూయెజ్ కాలువగుండా ప్రయాణించే సరుకు రవాణానౌకలపై చేస్తున్న దాడులను అరికట్టడంలో ఐక్యరాజ్యసమితి వైఫల్యం చెందడం, నానాటికీ తీవ్రమవుతున్న ప్రపంచ ఉష్ణోగ్రతలను తగ్గించడానికి చేపట్టాల్సిన కార్యాచరణపై ప్రపంచ దేశాలను ఏక తాటిపై తీసుకురావడంలో చొరవ చూపకపోవడం నేపథ్యంలో సందేహాలు పెల్లుబుకుతున్నాయి. ఏప్రిల్ 2023 నాటికి 120సభ్యదేశాల నుండి 97వేల కంటే ఎక్కువమందిసిబ్బంది ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక కార్యక్రమాలకు సేవలందిస్తుండగా గత 70 సంవత్సరాలలో భారతదేశం రెండులక్షల సైనిక, పోలీసు సిబ్బందిని అందించింది. నవంబర్ 30, 2023 నాటికి 6,247మంది సిబ్బందితో నేపాల్, 6,197 మంది సైనికులతో బంగ్లాదేశ్ తరువాత 6,073 మంది సిబ్బందితో ప్రపంచవ్యాప్తంగా ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక ప్రయత్నాలకు అత్యధిక దళాల సహకారాన్ని అందించిన మూడవ దేశంగా భారత్ నిలిచింది. 1948 నుండి ప్రపంచవ్యాప్తంగా ఐక్యరాజ్యసమితి నిర్వహించిన 71 శాంతి పరిరక్షక కార్యకలాపాలకుగాను49లో భారత దళాలు పాల్గొనడం భారత చిత్తశుద్ధికి నిదర్శనం. ఇదిలావుండే 2019లో చైనాలో ఉనికిలోకి వచ్చిన కరోనా వైరస్ అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలను కుదేలు చేయడంతోపాటు లక్షలాది మందిని పొట్టనబెట్టుకుని ప్రపంచాన్నేవల్లకాడుగా మార్చిన సందర్భంలో సైతం నిర్లిప్త ధోరణి ప్రదర్శించడం, వివిధ దేశాలలో కొనసాగుతున్న విధ్వంసాలను అరికట్టడంలో విఫలం చెందడంపై ఐక్యరాజ్యసమితికి ప్రతి సంవత్సరం తాను చెల్లించే సొమ్ములో యాభైశాతం కోత విధించడంతోపాటు తన బలగాలలో సైతం యాభైశాతం కోత విధించింది. జపాన్ కొత్త విదేశాంగ మంత్రిగా నియమించబడిన యోకో కమికావాతో సహా జి4 (భారతదేశం, జర్మనీ, జపాన్, బ్రెజిల్) విదేశాంగ మంత్రుల సమావేశం న్యూయార్క్‌లో సెప్టెంబర్ 21,2023న న్యూయార్క్‌లో జరిగింది. భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వంకోసం పరస్పరం సహకరించుకుంటున్న ఈదేశాలు సమావేశం తరువాత చేసిన సంయుక్త ప్రకటనలో సమకాలీన భౌగోళిక రాజకీయవాస్తవాలను మెరుగ్గా ప్రతిబింబించేలా భద్రతామండలి శాశ్వత, అశాశ్వత సభ్యుల సంఖ్యను పెంచడంతోపాటు సమగ్రసంస్కరణలను చేపట్టాల్సిన తక్షణ తరుణం ఆసన్నమైందని ప్రకటించాయి. నిర్ణీత కాల వ్యవధిలో కచ్చితమైన ఫలితాలను సాధించేలక్ష్యంతో రాబోయే జనరల్ అసెంబ్లీలో సమస్యను లేవనెత్తడమేకాక దాని పరిష్కారానికి కూడా కట్టుబడి ఉన్నామని ప్రకటించడం గమనార్హం. 2025లో జరగనున్న ఐక్యరాజ్యసమితి 80వ వార్షికోత్సవాలను వేదికగా చేసుకుని సంస్కరణల ఆచరణ కోసం నిర్దిష్ట చర్యలు రూపొందించేలా జి4 దేశాలు అంతర్ప్రభుత్వ చర్యలను వినియోగించుకోవాలని కమికావా అన్నారు. భద్రతా మండలి శాశ్వత సభ్యుల సంఖ్య 1965 నుండి నేటివరకు విస్తరించబడకపోగా మనదేశ ప్రయత్నాలకు చైనా ఎప్పటికప్పుడు మోకాలడ్డుతోంది. అణుశక్తిగా విస్తరిస్తున్న భారత్‌కు శాశ్వత సభ్యత్వంద్వారా ఉపఖండంలో భౌగోళిక రాజకీయాలలో లబ్ధిచేకూరుతుందని చైనా, దాని మిత్రదేశమైన పాకిస్థాన్‌లు భావించడం, ప్రపంచ ఆర్థికవ్యవస్థను అతలాకుతలం చేసిన కరోనాకల్లోలం తరువాతకూడా దేశంలోని 140 కోట్ల ప్రజలకు ఉచితవ్యాక్సిన్, అల్పాదాయ వర్గాలకు ఉచిత రేషన్ అందించి ఆర్థికప్రగతి వేగాన్ని సంరక్షించుకుంటూ ప్రపంచంలోనే ఆర్థికంగాఅత్యంత శక్తివంతమైన ఐదవ దేశంగా ఎదగడాన్ని చైనా జీర్ణించుకోలేకపోతోంది. అయితే ప్రపంచశాంతి కోసం అహర్నిశలు పాటుపడుతూ అన్ని దేశాలతో మైత్రీ సంబంధాన్ని కొనసాగిస్తూ వసుదైక కుటుంబ భావనతో చరిత్రలో ఏనాడూ కూడా ఇతరదేశాలపై దండెత్తని శాంతి కాముకమైన భారతదేశానికి ఐక్యరాజ్యసమితి భద్ర తా మండలిలో శాశ్వత సభ్యత్వం కల్పించడం సముచితమే కాక ఐక్యరాజ్యసమితి గౌరవాన్నికూడా ఇనుమడింప చేస్తుంది. ●

# ఒకటవ తరగతికి ఆరేళ్ల నిబంధన అమలయ్యేనా?

గడప రఘుపతిరావు

ఆరేళ్లు నిండిన వారికే ఒకటో తరగతిలో అడ్మిషన్స్ ఇవ్వాలని కేంద్రప్రభుత్వం అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు, కేంద్ర పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. 2024-25 విద్యాసంవత్సరం నుండి గ్రేడ్-1 లేదా ఒకటవ తరగతిలో అడ్మిషన్స్ పొందాలంటే చిన్నారులు తప్పనిసరిగా ఆరుసంవత్సరాలు నిండిఉండాలని, అలాంటి వారికే అడ్మిషన్ ఇవ్వాలని పేర్కొంది. నూతన విద్యావిధానం, విద్యాహక్కు చట్టంలో ఉన్న ప్రొవిజన్స్ ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తప్పనిసరిగా అమలు చేయాలని పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వాలు తమ పరిధిలో ప్రీస్కూల్ విద్యార్థులకు తగిన విధంగా బోధించే టీచర్లను తయారు చేయడానికి వీలుగా ప్రీస్కూల్ ఎడ్యుకేషన్‌లో రెండేళ్ల డిప్లొమా కోర్సును రూపొందించాలి. ఈ కోర్సును ఎస్‌సీఈఆర్‌టీ, డిస్ట్రిక్ట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్‌ల (డైట్) ద్వారా అమల్లోకి తీసుకురావాలని కేంద్రం సూచించింది. ఇప్పుడున్న 10+2 (10వ తరగతి+ ఇంటర్ విద్య) విధానం నుంచి జాతీయ విద్యావిధానం 2020 ప్రకారం 5+3+3+4కు మారాలని రాష్ట్ర, కేంద్రపాలిత ప్రభుత్వాలకు కేంద్రంసూచిస్తోంది. మూడు నుంచి 8 సంవత్సరాల వయసు వరకు మొదటి స్టేజ్ ఉండాలని, దీనిలో మూడేళ్ల ప్రీ- స్కూల్, 1వ, 2వ తరగతులు ఉండాలని, 8 నుంచి 11 సంవత్సరాల వయసు వరకు రెండవ స్టేజ్ 3 మూడు నుంచి 5వ తరగతి ఉండాలని సూచించింది. 11 నుంచి 14 సంవత్సరాల వయసు వరకు మూడవ స్టేజ్ 6 నుంచి 8వ తరగతులు, 14 నుంచి 18 సంవత్సరాల వయసు వరకు నాల్గవ స్టేజ్ 9నుంచి12వ తరగతి వరకు ఉండాలని నూతన విద్యావిధానం సూచిస్తుంది. ఒకటవ తరగతిలో ప్రవేశం పొందగోరు పిల్లలకు ప్రారంభ దశలో



విద్యాభ్యాసాన్ని మెరుగుపరచడం జాతీయ విద్యావిధానం 2020లో కీలకమైన విషయంగా ఉంది. కొత్త విద్యా విధానం ప్రకారం పిల్లలు అభ్యసించే ప్రీ-స్కూల్ విద్యా భ్యాసం కూడా అధికారిక లెక్కల్లోకి వస్తుంది. పిల్లలందరూ ప్రీ-స్కూల్ ఎడ్యుకేషన్ పొందాలన్న లక్ష్యంతోనే 1వ తరగతికి ఆరేళ్లు నిండాలన్న నిబంధనను కేంద్రం తీసుకొచ్చింది. అంగన్‌వాడీలు, ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్, ఎన్‌జీవోలు నిర్వహించే ప్రీ స్కూళ్లలో వేటిలోనైనా మూడేళ్లపాటు పిల్లలు నాణ్యమైన ప్రీ-స్కూల్ విద్యను కచ్చితంగా పొందాలని కేంద్రం భావిస్తోంది. దీంతో పునాది బలంగా ఉంటుందని చెబుతోంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఢిల్లీ, రాజస్థాన్, ఒడిశా, తమిళనాడు లాంటి కొన్ని రాష్ట్రాల్లో 1వ తరగతి అడ్మిషన్‌కు కనీసం పిల్లలకు ఐదుసంవత్సరాలు ఉండాలని, కర్ణాటక, గోవాలో ఐదు సంవత్సరాల 10నెలలుగా ఉండాలనే నిబంధనలు పాటిస్తున్నాయి. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో ఇప్పటికే ఈ ఆరేళ్ల నిబంధన ఉంది. కేంద్రప్రభుత్వ సూచనల ప్రకారం ఈ రాష్ట్రాలు ఒకటో తరగతి అడ్మిషన్లకు కనీస వయసును ఆరు సంవత్సరాలకు పెంచాల్సి ఉంది. మరి ఈ రాష్ట్రాల్లో ఎప్పుడు అమల్లోకి తెస్తాయో చూడాలి. భారత జాతీయ విద్యావిధానం 2020ను భారత కేంద్ర మంత్రివర్గం 29 జులై 2020న ఆమోదించింది. ఈ విధానం ప్రాథమిక విద్య నుండి ఉన్నత విద్య వరకు అలాగే గ్రామీణ, పట్టణ భారతదేశంలోని వృత్తిపరమైన శిక్షణకు సంబంధించిన సమగ్ర నివేదిక. ఈ విధానం 2030 నాటికి భారతదేశ విద్యావ్యవస్థను మార్చాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీని అమలుపై రాష్ట్రాలు, సంస్థలు, పాఠశాలలు నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. భారతదేశంలో విద్య అనేది ఉమ్మడి జాబితాలో ఉంది కాబట్టి దీని అమలుపై రాష్ట్రాలు కూడా బాధ్యత వహిస్తాయి. భారత దేశం అంతటా ఒకే వయస్సును కలిగి ఉండటానికి 1వ తరగతిలో ప్రవేశానికి కనీస వయస్సును ఆరేళ్లకు మార్చాలని కేంద్రం తెలంగాణ, ఇతర 14 రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలకు ఆదేశాలు ఇచ్చినప్పటికీ 2024-25 విద్యాసంవత్సరంలో ఈ నిబంధన అమలు అవుతుందో లేదో చూడాలి. ●

# ప్రజావాక్కు



## త్వరగా పరిష్కరించాలి

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టరేట్ కార్యాలయాల్లో ప్రతి సోమవారం ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం ప్రభుత్వం నిర్వహిస్తోంది. అయితే వారంలోఒక్కరోజు మాత్రమే అవకాశం ఉండడంతో రైతులు, ప్రజలు వారికున్న వినతులను అధికారులకు తెలియచేయడానికి అధిక సంఖ్యలో వస్తున్నారు. వీరు ఇచ్చిన దరఖాస్తులను తీసుకుని సంబంధిత అధికారులు త్వరగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారు. కావునా అధికారులు ప్రజావాణిలో వచ్చిన వినతులను స్వీకరించి త్వరగా క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించి ప్రజలు, రైతుల సమస్యలను పరిష్కరించాలి. అలాగే ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే వారందరికీ అధికారులు మంచినీటి సౌకర్యాలు, కూర్చోవడానికి తగిన ఏర్పాట్లు చేయాలి.

-వై.శ్రీలేఖరెడ్డి, హైదరాబాద్

## అగ్రదేశం మానవత్వం

గాజాలో పౌరుల ఆకలి ఆక్రందనలు, పసిపిల్లల ఆకలిఏడుపుల మధ్య అగ్రదేశం అమెరికా మానత్వం చూపింది. సి-130సైనిక రవాణా విమానంద్వారా ఆహార పొట్లాలు జారవిడిచింది. ఈపొట్లాల కోసం జనంఎగబడటం చూస్తే గుండె తరుక్కుపోతుంది. అందరికీ ఆహారం అందివ్వటమే లక్ష్యంగా అమెరికా నిర్ణయించింది. అందుకే మారుమూల ప్రాంతాలకు సైతంచాలా సులువుగాపోయేసి-130 విమానాలు ఉపయోగి స్తోంది. ఎవరూ ఆకలితో చనిపోకూడదు అనే విధంగా అమెరికా భారీ స్థాయిలో ఆహార పొట్లాలు జారవిడుస్తోంది. ఇది కొంచెంఉపశమనం కలిగించే చర్య అని భావించవచ్చు. మొత్తానికి ఇజ్రాయెల్ కాల్పులు జరుపకుంటే మేలు.

-కనుమ ఎల్లారెడ్డి, అమెరికా

## ప్రత్యామ్నాయం చూపాలి

ప్లాస్టిక్ మన జీవితాన్ని చిన్నాభిన్నం చేస్తుంది. వీధులు, మురికికాలువలు ప్లాస్టిక్ చెత్తతో నిండుతున్నాయి. ప్లాస్టిక్ భూమిలో కలవడానికి సుమారు వెయ్యి సంవత్సరాలు పడుతుంది. దీని మూలంగా నేలకాలుష్యం జరిగి భూగర్భ జలాలు విషపూరితం అవుతున్నాయి. ప్లాస్టిక్ వలన జరిగే హానిని ప్రభుత్వం, అందరూ గుర్తించి, హానికరం కాని ప్రత్యా మ్నాయాలు ప్రజలకు అందుబాటులో ఉంచాలి.

-ఎన్.అభిజిత్, హైదరాబాద్

## ఓటుకి నోటు నేరమే

సుప్రీంకోర్టు చట్ట సభల్లో సభ్యుల ప్రవర్తనపై కీలక తీర్పు వెలువరించింది. చట్టసభల్లో లంచం తీసుకొని ప్రశ్నలు వేయడం, ఓటు వేయడం లాంటి పనులు నేరం కిందకు వస్తాయని, ఈ విషయంలో ఎంపి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు చట్టం నుండి ఎలాంటి మినహాయింపులు ఉండవని తేల్చిచెప్పింది. సభ్యులకు పార్లమెంట్ కల్పిస్తున్న ప్రత్యేక రక్షణలు వారిని అవినీతి సంబంధిత కేసుల నుండి రక్షించడానికి ఉద్దేశించినవి కావంటూ తెలిపింది. చట్టసభల్లో భయమూ, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా అభిప్రాయం తెలపడానికి రాజ్యాంగ సభ్యులకు ప్రత్యేక రక్షణ కల్పించడం జరిగింది. ఆహక్కుని అన్వయించి కొన్ని అవినీతి కార్యక్రమాలకు పాల్పడిన ఉదంతాలు అప్పుడప్పుడూ వెలుగు చూస్తున్నాయి. అందులో ముఖ్యమైనది లంచం తీసుకొని ప్రశ్నలు అడగడం. లేదా ముడుపులుతీసుకొని ఓటువేయడం. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కూడా ఈ ధోరణి పెరగడానికి ఒక కారణం.

-డా.డి.వి.జి. శంకరరావు, విజయనగరం

## రక్షణ ఏదీ?

నేడు ఇటు రాష్ట్రంలోనూ అటు దేశంలోనూ మహిళలకు రక్షణ లేకుండాపోయింది. దేశం నలుమూలలా ప్రతినిత్యం మహిళలు ముఖ్యంగా యువతులు బాలికలు కామాంధుల చేతుల్లో బలైపోతున్నారు. వరకట్న వేధింపులకు గురిచేసి ఎంతోమంది మహిళల చావులను, ఆత్మహత్యలుగా మార్చేస్తున్నారు. చట్టాలు ఎన్నివస్తే మాత్రం ఏమిలాభం? రాజకీయనాయకులు కొమ్ము కాయడం వల్ల నిందితులకు సరైన శిక్షపడకుండా తప్పించుకు తిరుగుతూ మరెన్నో దారుణలకు పాల్పడుతున్నారు. పోలీసు అధికారులు, న్యాయస్థానాలు మహిళలకు రక్షణ కల్పించే దిశగా అడుగులు ముందుకు వేయాలి.

–తూలుగు రమణారావు, అక్కరాపల్లి

## గురుకులాల్లో పోస్టులు భర్తీ చేయాలి


తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో గురుకులాలో ట్రైనీడ్ గ్రాడ్యుయేట్ టీచర్స్, పోస్టుగ్రాడ్యుయేట్‌టీచర్స్, లాంటి అన్నిపోస్టులకు అభ్యర్థులను ఎస్సీ, ఎస్టీ బిసిమైనారిటీ మహిళలు అన్ని కేటగిరిలుగా విభజించడం జరిగింది. కానీ కేవలం వికలాంగులపై వివక్షతతో అన్ని సబ్జెక్టుల వికలాంగుల పోస్టుల ఫలితాలను మాత్రం ఇంతవరకు ఇవ్వకపోవడం బాధాకరం. అన్ని రకాలైన బోధన ఉద్యోగాలను భర్తీ చేయ డం జరిగింది. కానీ వికలాంగుల సెలక్షన్ లిస్టు విడుదల కాలేదు.

-రాపాక రవీందర్, జనగామ

# నిరుద్యోగ సమస్యను పరిష్కరించలేమా?

ఎం.చిరంజీవి

గత కొన్నేళ్లలో ప్రజల్లో నిరుద్యోగం, నిరాశా, నిస్పృహలు గణనీయంగా పెరిగాయి. నిరుద్యోగం కారణంగా ఆత్మహత్యలు చేసుకుంటున్నవారి సంఖ్య చాలా ఎక్కువగా ఉంది. ప్రభుత్వం చెబుతున్నా లెక్కల మాట అటుంచితే వాస్తవంలో పరిస్థితి ఇంకా ఘోరంగా ఉంది. దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది. లక్షల్లో యువత ఉద్యోగాలకు సిద్ధమవుతున్నవేళ వారికి ఉద్యోగాలు దక్కట్లేదు. అదేవిధంగా నిరుద్యోగుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. దేశంలో నిరుద్యోగుల ఆత్మహత్యలు పెరుగుతుంటే, తెలంగాణలో నిరుద్యోగిత రేటు తగ్గుతుంది. కేంద్రప్రభుత్వం వెల్లడించినటువంటి నేషనల్ క్రైమ్ రికార్డు బ్యూరో గణాంకాలు, తాజాగా సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ విడుదల చేసిన నివేదిక ఇదేవిషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. 2016-2019 మధ్యకాలంలో దేశంలో నిరుద్యోగుల ఆత్మహత్యలు 24 శాతం పెరిగినట్టు ఎన్సీఆర్బీ గణాంకాల ద్వారా వెల్లడైంది. దేశవ్యాప్తంగా నిరుద్యోగం కారణంగా 2018నుండి 2020 వరకు 9,140 మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ సైతం రాజ్యసభలో తెలిపారు. 2014తో పోలిస్తే 2020లో నిరుద్యోగం కారణంగా ఆత్మహత్యలు 60 శాతం పెరిగాయి. 2014 నుంచి 2017వరకు నిరుద్యోగం కారణంగా ఆత్మహత్యలు పెద్దగా పెరగలేదు కానీ 2020లో ఈ సంఖ్య ఆకస్మాత్తుగా పెరిగింది. ఇది చాలా పెద్దమార్పు. 2020లో ఆత్మహత్యలు ఇంతలా పెరగడానికి గత సంవత్సరాల్లో ఎలాంటి మార్పు చోటు చేసుకున్నాయో పరిశీలించాలి. ఒక్క రోజులో ఉద్యోగం పోవడమో, లేదా రాకపోవడమో కారణంగా ఎవరూ ఆత్మహత్య చేసుకోరు. పరిస్థితులు మెల్లమెల్లగా విషమించి పరిస్థితులను భరించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు యువత. ఐదో ఎకనామీ దేశంగా దూసుకెళ్తున్న భారత్‌ను పట్టిపీడిస్తున్న ప్రధాన సమస్య నిరుద్యోగ సమస్య. 2014 నుంచి నిరుద్యోగ సమస్య రికార్డుస్థాయిలో పెరిగిపోయింది. తాము అధికారంలోకి వస్తే సంవత్సరానికి ఒక కోటి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం ఎన్నికల్లో ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చినా ఆ ఊసే లేదు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో తమ



పార్టీకి ఓట్లు వేస్తే మరో అడుగు ముందుకేసి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. 2014లో నిరుద్యోగిత రేటు 5.44 శాతం ఉండగా 2017లో 5.44 శాతం వద్ద ఉన్న తర్వాత నాలుగేళ్లపాటు ఇదేవిధంగా నత్తనడకన కొనసాగింది. 2019 కొవిడ్ కారణంగా ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థగా తీవ్రంగా దెబ్బతింది. డిమాండ్ సప్లయ్ గొలుసు దెబ్బతినడం, కార్మికుల వలస ఇతర కారణాలరీత్యా 2020 నాటికి నిరుద్యోగ సమస్య ఎనిమిది శాతానికి పెరిగింది. 2021లో 2.02 శాతం పుంజుకొని 5.98 శాతానికి క్షీణించింది. ప్రస్తుత ఆర్థికసంవత్సరం త్రైమాసికంలో నిరుద్యోగిత రేటు ఏకంగా 12.76 శాతం నమోదైంది. మానవాభివృద్ధి నివేదిక ప్రకారం192దేశాల్లో నిర్వహించిన సర్వేల్లో ప్రపంచ దేశాల్లో ఐదో అతిపెద్ద ఆర్థిక దేశంగా ఎదుగుతున్న భారత్ ర్యాంకు నిరుద్యోగ ఆత్మహత్యల్లో 132కు పడిపోయింది. ఇక మన దాయాది దేశాల్లో పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉంది. నేపాల్ 143 ర్యాంక్, పాకిస్థాన్ 161వ ర్యాంకులో ఉన్న ఇదేమీ ఓదార్పునిచ్చే విషయం కానే కాదు. మన పొరుగు దేశాల లిస్టులో ఉన్న భూటాన్ 127వస్థానంలోను, బంగ్లాదేశ్ 129వస్థానాల్లో ఉండి మనకంటే ఎంతో బెంటర్‌గా ఉన్నాయి. తాజా మానవాభివృద్ధి నివేదిక 2021-2023 చూస్తే మనదేశంలో నిరుద్యోగ సమస్య ఊహించని స్థాయికి చేరింది. నిరుద్యోగుల ఆత్మహత్యల్లో మహారాష్ట్ర ప్రథమ స్థానంలో ఉంది. దేశంలో రోజుకుపదిమంది నిరుద్యోగులు బలవన్మరణం చెందుతున్నారు. దేశంలో ప్రతిరోజు సంఘటన పదిమంది నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్లు కేంద్రం లోక్‌సభలో వెల్లడించింది. 2020 మార్చి 1 నాటికి ప్రభుత్వం శాఖల్లో 8,72,243 పోస్టులు ఖాళీగా ఉన్నాయని పార్లమెంటులో వెల్లడించారు. పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానమిస్తూ 2018 మార్చి1నాటికి 6,83, 823ఖాళీ పోస్టులు, 2019 మార్చి 1 నాటికి 9,10, 153 ఖాళీలున్నాయన్నారు. అంటే రెండింటికి పొంతనలేని సమాధానాలు చెబుతుంది కేంద్ర ప్రభుత్వం. రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు, స్టాఫ్ సెలక్షన్ కమిషన్, యూనియన్ పబ్లిక్‌సర్వీస్ కమిషన్‌ల ఆధ్వర్యంలో 2018-19 నుంచి 2020-21 వరకు 2,65,468 ఖాళీలను మాత్రమే భర్తీ చేశారు. ఉద్యోగం కావాలనే సంకల్పంతో నిరుద్యోగులు కష్టపడి, ఒక ఉద్యోగాన్ని మనసులో ఫిక్స్ చేసుకొని, దాని కోసం కష్టపడి చదివి పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. అది రాకపోతే డిప్రెషన్‌లోకి వెళ్లిపోయి, చిన్న పనులు కూడా చేయలేని స్థితిలో ఉన్నారు. అలా కాకుండా చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవితాన్ని ప్రారంభించాలి తప్ప ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు మనసు నుండి తీసివేసి బతకడానికి బలంగా తయారు కావాలి. నిరాశ, నిస్పృహలో ఉన్న యువత ఎన్నిఒడిదుడుకులొచ్చినా దృఢ సంకల్పంతో వారు అనుకున్న గమ్యాలను చేరుతారు. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# దేశంలోనే తొలిసారి మత్స్యకారుల రాజకీయ పార్టీ

## తమిళనాడులో ఎన్ఎంకె పేరుతో ప్రారంభం

### తడ జాలర్ల నేతకు స్థానం



తమిళనాడులో ప్రారంభమైన మత్స్యకారుల పార్టీ ఎన్ఎంకె

**తడ, మార్చి 6 ప్రభాతవార్త:** భారతదేశ చరిత్రలోనే మత్స్యకారుల ఆధ్వర్యంలో ఒక రాజకీయ పార్టీ బుధవారం ప్రారంభించారు. తమిళనాడు, పాండిచ్చేరి, ఆంధ్రప్రదేశ్‌లలో జాలర్ల సంక్షేమం కోసం ఉద్యమాలు నడిపిన నాయకులు కలిసి నైదల్ మక్కల్ కచ్చి (ఎన్ఎంకె) పేరుతో ఆ రాజ కీయ పార్టీ ప్రారంభమైంది. చెన్నైలోని కాశీమేడు ఫిషింగ్ హార్బర్ వద్ద పార్టీ పేరును ప్రకటిం చారు. దీనికి అధ్యక్షులుగా తమిళనాడులో 40 ఏళ్లుగా ఉద్యమం చేస్తున్న కు.భారతిని ఎన్ను కున్నారు. 32 మంది ముఖ్య కమిటీలో తిరుపతి జిల్లా తడ మండలం పూడికుప్పానికి చెందిన ఆర్.శివాజీ కూడా ఉన్నారు. సుమారు 400 మంది ఈ పార్టీ ప్రారంభో త్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. తమిళ నాడులో 12 శాతం, ఏపీలో 13 శాతం ఉన్న మత్స్యకారులకు వారి జనాభా ప్రాతిపదికన ఏ ఒక్క రాజకీయ పార్టీ కూడా చట్టసభలలో ఎన్నికలకు సీట్లు ఇవ్వడం లేదని ఈ సందర్భంగా మత్స్యకార నాయకులు పేర్కొ న్నారు. ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో తమ పార్టీ పోటీ చేయడం లేదని, 2026లో జరిగే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతోందని చెప్పారు. ఇప్పటికే ఫిష్‌కాన్ సంప్రదాయ మత్స్యకార సంఘం, సముద్రతీర మత్స్యకారుల సంఘం, పులికాట్ జాలర్ల సంఘం వంటి పేర్లతో మత్స్య కారులు తమ సమస్యల కోసం ఆందోళనలు జరుపుతున్నారు. అయితే ఒక రాజకీయ పార్టీని తొలిసారిగా వారు స్థాపించుకున్నారు. సముద్ర తీరాలు, పులి కాట్ వంటి సరస్సు తీరాలతో పాటు వివిధ డ్యామ్‌లవద్ద నివాసాలు ఉండి మత్స్య సంప దను వేటాడి జీవించే వారు మత్స్యకా రులుగా ఉన్నారు. వీరిని తిరుపతి, నెల్లూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాలకు చెందిన గ్రామాల్లో పట్టపు వారుగాను, కృష్ణా, గుంటూరు వంటి జిల్లాలలో పల్లెకాపులుగాను, విజయ నగరం, విశాఖపట్నం, శ్రీకాకుళంతీరప్రాంతాల్లో ఉన్న వారిని జాలరిగాను, విజయవాడ, శ్రీశైలం తదితర డ్యామ్‌ల పక్కన ఉన్నవారిని గంగ పుత్రులుగాను, రాయలసీమ జిల్లాలలో బెస్త లుగా పేర్కొంటున్నారు. అదేవిధంగా తమిళ నాడు, పాండిచ్చేరి తదితర సముద్ర తీర గ్రామాల మత్స్యకారులు సైతం కొన్ని వేల మంది ఉన్నారు. వీరంతా సంఘటితమై తమ హక్కులు కాపాడుకునే దిశలో పటిష్టంగా రాజకీయ పార్టీ వ్యవహరిస్తుందని ఎన్ఎంకె పార్టీ అధ్యక్షుడు కు.భారతి స్పష్టం చేశారు.



# సిలిండర్లు పేలి ఐదుగురు సజీవదహనం

**లక్నో, మార్చి 6:** హతా హర్ఝురత్ సాహెబ్ వార్డులోని ఇంట్లో రెండు సిలిండర్లు పేలడంతో ఐదుగురు వ్యక్తులు సజీవ దహనం కాగా మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. కాకోరి పట్టణంలోని హాజరత్ సాహెబ్ వార్డులో ఈ ప్రమాదంజరిగింది. ఎసిపి షకీల్ అహ్మద్ మాట్లా డుతూ ఇంట్లో వివాహ వార్షికోత్స వం జరుగుతు న్నదని, ఆదే సమయంలో ఈప్రమాదం జరిగిం దన్నారు. ముషీర్, ఆతనిభార్య హసన్‌భానో, బావమరిది అంజద్, ఇద్దరు కుమార్తెలు ఉమా, హినా, మేనకోడలు రైయా, కుమార్తె బబ్లు మరికొందరు ఆసమయంలో ఇంట్లోనే ఉన్నారన్నారు. విద్యుదా ఘాతం వల్లనే పక్కనే ఉంచిన సిలిండర్లుపేలినట్లు గుర్తించామన్నారు. ఇంటిపైకప్పు సైతం కూలిపో యిందని, మరో నలుగురు తీవ్ర గాయాలపాలయినట్లు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే అగ్నిమాపక వాహనాలు ఆప్రాంతానికి రప్పించామని, మంటలను ఆర్పివేసినా ఐదుగురు మంటల్లో ఆహుతి అయ్యారని పోలీసులు తెలిపారు.

# అధ్యక్ష ఎన్నికల రేసునుంచి తప్పకున్న నిక్కీ హేలి



**వాషింగ్టన్, మార్చి 6:** అమెరికా అధ్యక్ష ఎన్నికల రేసునుంచి రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా పోటీచేయాలని భావిస్తున్న నిక్కీ హేలి రేసునుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. వెర్మంట్ రాష్ట్రంనుంచి ప్రాథమిక ఎన్నికల రేసులో ఆమె గెలిచినప్పటికీ ఆమె రేసునుంచి విత్‌డ్రా కావాలనే భావిస్తున్నారు. ఐక్యరాజ్యసమితిలో అమెరికా రాయబారిగా వ్యవహరించిన నిక్కీ హేలి మొత్తంగా ప్రాథమిక ఎన్నికల రేసునుంచే తొలిగిపోతుం డటంతో ఇపుడు రిపబ్లికన్ అభ్యర్థిగా డొనాల్డ్‌ట్రంప్ ఎంపికకు సులువయింది. దక్షిణ కరోలినా రాష్ట్ర రాజధాని ఛార్లెస్టన్‌లో జరిగేప్రసంగంలో ఆమె తన నిర్ణయాన్ని ప్రకటిస్తారని వాల్‌స్ట్రీట్‌జర్నల్ కథనం ప్రచురించింది. రెండురాష్ట్రాలనుంచి విజయం సాధిం చిన నిక్కీ హేలి ఈ ఆకస్మిక నిర్ణయంపై అందరూ విస్తుపోతున్నారు. ఇక ప్రాథమికంగా అభ్యర్థి ఎంపిక కోసం నిర్వహించే రేసులో 77 ఏళ్ల డొనాల్డ్ ట్రంప్ ముందున్నారు. అన్నిరాష్ట్రాల్లో ఆయకే మెజార్టీ కనిపి స్తోంది. నవంబరులో జరిగే ఎన్నికల్లో జోబైడెన్‌తో మరోసారి ఢీకొనేందుకు రిపబ్లికన్ అభ్యర్థిగా ఆయన సిద్ధం అవుతున్నారు. సబర్బన్ ఓటర్లు, యూనివర్సిటీ గ్రాడ్యుయేట్లలో నిక్కీ హేలికి మంచి ఆదరణ లభిం చింది. మొత్తం 15 రాష్ట్రాల్లో 14 చోట్ల మాజీ అధ్య క్షుడు ట్రంప్ ముందంజలో ఉన్నారు. అయితే నిక్కీ హేలి మాత్రం హటాత్తుగా రేసులోకి దూసుకువచ్చారు. సూపర్‌ట్యూస్‌డే ప్రైమరీల్లో జోబైడెన్‌కూడా డెమొక్రాట్ల తరపున దూసుకువచ్చారు. 81 ఏళ్లబైడెన్ గురువారం తన కీలకప్రసంగం చేయనున్నారు. రెండుసార్లు పదవీ చ్యుతి తీర్మానాలను ఎదుర్కొని, 91 అభియోగాలు నాలుగు విచారణలు బహూశా ట్రంప్ తప్ప అమెరికా చరిత్రలో ఎవ్వరూ ఎదుర్కొని ఉండరు. శ్వేతజాతీ యులు, గ్రామీణులు, వర్కింగ్ క్లాస్ ఓటర్లు ఎక్కువగా వలసలు, ఆర్థికవ్యవస్థపైనే దృష్టిపెట్టారు. అయినా కూడా ట్రంప్‌కు ఎక్కువ శాతం ప్రాథమిక ఓట్లు లభించాయనే చెప్పాలి. ఏది ఏమైనా వచ్చే నవంబరు ఎన్నికలు అటుట్రంప్ ఇటు బైడెన్‌కు పోటాపోటీగా ఉంటాయని తెలుస్తోంది. సూపర్‌ట్యూజ్‌డే ప్రైమరీల పోరులో ఆమె దారుణంగా ఓడారు. 1215 మంది ప్రతి నిధుల మద్దతు అవసరం కాగా ట్రంప్‌కు 995 మంది మద్దతు ఉండగా హేలీకి 89 మంది మాత్రమే ఉన్నారు. ట్రంప్‌తో భారీ వెనుకంజలో ఉన్న ఆమె పోటీనుంచి విరమించుకోవాలని చూస్తున్నారు. ప్రైమరీలు ప్రారంభంనుంచే ట్రంప్ ఆధిక్యంలో కొనసాగుతూ వచ్చారు. చివరిగా హేలీ కూడా పోటీ నుంచి విరమించుకునేందుకు సిద్ధం అయ్యారు. అయితే పార్టీపరంగా నామినేషన్ పొందేందుకు ట్రంప్ 12వ తేదీవరకూ వేచి ఉండాలి. అలాగే బైడెన్ కూడా 19వ తేదీవరకూ నిరీక్షణ తప్పదు.



# అమేథీ నుంచే లోక్‌సభ బరిలో రాహుల్ గాంధీ!

**ఉత్తరప్రదేశ్, మార్చి 6:** రాబోయే లోక్‌సభ ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో రాజ కీయ పార్టీలన్నీ తమ అభ్యర్థులను ఫైనల్ చేసే పనిలో నిమగ్నమయ్యాయి. ఇప్పటికే బీజేపీ బిజెపి 195 మందితో కూడిన అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేయగా. ఇండియా కూటమి సీట్ల విషయంలో చర్చలు జరుపు తోంది. ఎన్నికల్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఉత్తరప్రదేశ్ అమేథీ లోక్‌సభ నియోజక వర్గం నుంచి పోటీ చేయడం దాదాపు ఖరా రైంది. అయితే గత కొన్ని రోజులు ఉంచి హాట్ టాపిక్‌గా మారింది. తన కంచుకోట అమేఠీ నుంచి పోటీ చేస్తే కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ కూడా ఆమెథీ నుంచి పోటీ చేస్తుంది. కాగా, ఆమేఠీ స్థానం కాంగ్రెస్‌కు కంచుకోట.1967లో ఆస్థానం ఏర్పడినప్పటి నుంచి 2019దాకా కాంగ్రెస్ అభ్యర్థులే అక్కడ విజయం సాధిస్తూ వచ్చారు. సంజయ్ గాంధీ రెండు సార్లు, రాజీవ్ గాంధీ మూడు సార్లు, సోనియా గాంధీ ఒకసారి పోటీ చేస్తూ గెలిచారు. కానీ 2019 ఎన్నికల్లో మాత్రం స్మృతి ఇరానీ చేతిలో ఓడిపోయారు. అయితే 2014 ఎన్నికల్లో మాత్రం స్మృతి ఇరానీ ఓటమి పాలయ్యారు ఇప్పుడు 2024లో రాహుల్ ఇక్కడి నుంచి బరిలోకి దిగితే పోటీ రసవత్తరంగా ఉండబోతోంది.

# యూరప్ దేశాలను వణికిస్తున్న పారెట్ ఫీవర్



**డెన్మార్క్, మార్చి 6:** యూరప్ దేశాల్లో నివసించే వారిపై పారెట్ ఫీవర్ తీవ్ర ప్రభావం చూపు తోంది. 2023 ప్రారంభంలో విధ్వంసం సృష్టిం చిన ఈ వ్యాధి, ఇప్పుడు 2024 ప్రారంభంలో ఐదుగురి ప్రాణాలను బలిగొంది. గత యేడాది ఆస్ట్రియాలో 14 పారెట్ ఫీవర్ కేసులు నమోదయ్యాయి. తాజాగా మరో నాలుగు కేసులు నమోదయ్యాయి. ఫిబ్రవరి 27 నాటికి డెన్మార్క్‌లో ఈ అంటువ్యాధికి సంబంధించిన 23 కేసులో నిర్ధారింతమయ్యా యని ప్రపంచ ఆరోగ్య సంస్థవెల్లడించింది. డెన్మార్క్‌లో ఒక వ్యక్తిలో ఈ వ్యాధి కనిపించింది. ఈ యేడాది ఇప్పటికే జర్మనీలో ఐదు కేసులు నమోద య్యాయి. యుఎస్ సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ తెలిపిన వివరాల ప్రకారం పెంపుడు జంతువులు లేదా అడవి పక్షు లతో అనుబంధం కలిగిన వారే అధికంగా ఈ వ్యాధి బారిన పడుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది.

# ల్యాండింగ్‌లో కూలిపోయిన ట్రైనర్ విమానం

## ట్రైనీ పైలట్‌కు తీవ్ర గాయాలు

**గుణ(ఎంపి), మార్చి 6:** మధ్యప్రదేశ్‌లోని గుణ ప్రాంతంలో ట్రైనర్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజన్ లోపంతో కుప్పకూలిపోయింది. దీనితో శిక్షణ పొందుతున్న పైలట్ తీవ్ర గాయాలపాలయింది. నీముచ్‌నుంచి బయలుదేరిన ఈ విమానం గుణప్రాంతంలో కూలిపోయింది. చైమ్స్ ఏవియేషన్ అకాడమి విద్యార్థిని అయిన పైలట్ గుణ ఏరోడ్రోమ్‌లో అత్యవసర ల్యాండింగ్‌కోసం ప్రయత్నించింది.

అయితే ఇంజన్‌లోపం ఉందని తక్షణమే దిగిపోవాల్సిన అవసరం వచ్చిందని కూడా పైలట్ సంకేతలాచ్చింది. ల్యాండింగ్ అవుతున్న సందర్భంలోనే విమానం కూలిపోయిందని అధికారులు తెలిపారు. తీవ్ర గాయాలపాలయిన పైలట్‌ను గుణలోని జిల్లా ఆసుపత్రిలో చికిత్సకు చేర్పించారు.

# నిందితుడి ఆచూకీ చెప్తే రూ. 10 లక్షల రివార్డు: ఎన్ఐఎ

## రామేశ్వరం కెఫే పేలుడు కేసు




**బెంగళూరు, మార్చి 6:** బెంగళూరు కేఫ్ బాంబు పేలుడు కేసులో ఎన్ఐఎ దర్యాప్తు వేగవంతం చేసింది. ఇందులో భాగంగా బుధవారం కీలక ప్రకటన చేసింది. నిందితుడి ఫొటోను విడుదల చేసిన అధికా రులు.. అతడి ఆచూకీ చెప్పిన వారికి రూ.10 లక్షల నగదు రివార్డును ప్రకటించింది. ఈ మేరకు జాతీయ దర్యాప్తు సంస్థ అధికారిక 'ఎక్స్' ఖాతాలో పోస్ట్‌చేసింది. సమాచారం చెప్పినవారి వివరాలను గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చింది.మార్చి 1న బెంగళూరులోని రామేశ్వరం కేఫ్‌లో పేలుడు ఘటన యావత్ దేశాన్ని కలవర పెట్టిన విషయం తెలిసిందే. ఈ కేసును జాతీయ దర్యాప్తు సంస్థ -ఎన్ఐఎకు అప్ప గిస్తూ కేంద్ర హోంశాఖ నిర్ణయం తీసుకుంది. ఈ కేసులో నిందితుడు ఆర్‌డీఎక్స్ ఉపయోగించాడని నిపుణులు గుర్తించారు.

నిందితుడు ఏ మార్గంలో కేఫేలోకి వచ్చాడు, బాంబు అమర్చిన తరువాత ఎలా వెళ్లాడు? అనే అంశంపై సిసిటివి దృశ్యాల ఆధారంగా పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేస్తున్నారు.

కెఫేలో అనుమాన స్పదంగా తిరుగుతూ రవ్వ ఇడ్లీ తిని తన చేతిలోని పేలుడు పదార్థాలున్న సంచిని అక్కడ పెట్టి హడావుడిగా వెళ్లిన నిందితుడి సిసి కెమెరా చిత్రాలను పోలీసులు విడుదల చేశారు. ఇందు కోసం ఐదు కిలోమీటర్ల పరిధిలోని 300 సిసి కెమెరాల చిత్రాలను విశ్లేషించారు. తెల్లటోపీ ధరించిన వ్యక్తి సంచి ఉంచే వేళ చేతికి గ్లవ్స్ ధరించి ఉన్నట్లుగా గుర్తించారు. వైట్‌ఫీల్ -కుందేనహళ్లి మధ్య బిఎంటిసి బస్సులో ప్రయాణించిన సిఎంఆర్‌టి బస్టాప్‌లో దిగి కేఫేకు వచ్చాడని తేలింది.

# ఢిల్లీ సరిహద్దుల్లోకి తరలివస్తున్న రైతులు

## డిమాండ్ల సాధనకోసం మళ్లీ నిరవధిక ఆందోళన

### భద్రత కట్టుదిట్టం-పారామిలిటరీ దళాల మొహరింపు



**న్యూఢిల్లీ, మార్చి 6:** ఢిల్లీసరిహద్దుల్లో రైతులు తమ ఆందోళనను తీవ్రతరంచేసారు. గిట్టుబాటుధరకు చట్టభద్ధత కల్పించడంలోను, ఆందోళనల్లో చనిపోయిన రైతు కుటుంబాలను ఆదుకోవడంలోకానీ, రైతులపై నమోదుచేసిన కేసులను ఎత్తివేయాలన్న డిమాండ్లపై ప్రభుత్వం స్పందించకపోవడం, దీక్షలుచేపట్టిన మలివిడత ఆందోళ నల్లో కూడా ఇద్దరు రైతులు చనిపోవడం, ప్రభుత్వంనుంచి కనీస స్పందన రాకపోవడం వంటి అంశాలపై రైతులు నిరవధిక ఆందోళ నకు పూనుకున్నారు. హర్యానా సరిహద్దుల్లోని సింఘు వద్దకు రైతులు పెద్దసంఖ్యలో చేరుకుంటున్నారు. టిక్రి, సింఘు, ఘాజిపూర్ సరిహద్దుల్లో భద్రతను పెంచుతున్న పోలీసులకు రైతుల ఆందోళన సవాల్‌గా మారింది. ప్రయాణీకులకోసం వాహనాలకోసం తాత్కా లికంగా బారికేడ్లను తొలగించామని, అయితే మళ్లీ అక్కడ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉత్పన్నం అవుతున్నదని పేర్కొన్నారు. రైతుల ఆందోళనల దృష్ట్యా సరిహద్దులన్నింటివద్ద కూడా పారామిలిటరీ సిబ్బందిని రప్పించారు. రైళ్లు, బస్సుల్లో కూడా రైతులు అక్కడకు చేరుకుంటుండటంతో పోలీసులకు భద్రత సవాల్‌గా మారింది. ఇప్పటికే ఢిల్లీసరిహద్దుల్లో సెక్షన్ 144ను అమలుచేస్తున్నారు. ఐఎస్‌బిటి, కాశ్మీరీగేట్, ఆనంద్‌విహార్, సారాయ్‌కాలే ఖాన్ గేట్లవద్ద మరింతగా బందోబస్తు ఏర్పాటుచేసారు.

కిసాన్ మజ్దూర్‌సభ, సంయుక్త కిసాన్‌మోర్చా రెండు సంఘాలు కూడా దేశవ్యాప్తంగా కిసాన్ ర్యాలీకి పిలుపునిచ్చాయి. అంతేకాకుండా దేశం లోని రైతులు రైతు సంఘాల నాయకులు ఢిల్లీకి రావాలనికోరారు. రైతునాయకులు సర్వాన్‌సింగ్ పంధేర్; జగ్‌జీత్‌షింగ్ ధల్లేవాల్‌లు ప్రస్తుతం ఈ ఆందోళనను పర్యవేక్షిస్తున్నారు. ఈనెల 10వ తేదీ రెండు గంటలపాటు రైల్‌రోకో ఉద్యమాన్ని కూడా నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. సెక్యూరిటీ సిబ్బందికి, రైతులకు మధ్య జరిగిన ఘర్షణలో 21 ఏళ్ల యువరైతు మరణించాడు. దీనిపై కోపో ద్రిక్తులైన రైతులు భారీ ఎత్తున నిరసనకు దిగారు. పంజాబ్ హర్యానా సరిహద్దుల్లోని కన్నౌరి సరిహద్దుల్లో ఈసంఘటన చోటుచేసుకుంది. ఇపుడు ఛలోఢిల్లీ మార్చ్‌తో రైతులందరూ ఢిల్లీ సరిహద్దుల్లోకి భారీ సంఖ్యలో తరలివస్తున్నారు.


# అంగన్‌వాడీ,ఆశా కార్యకర్తల వేతనాలు పెంపు

## ఎన్నికలముందు మమత కానుక

**కోల్‌కత్తా, మార్చి 6:** రాష్ట్రంలోపనిచేస్తున్న అంగన్‌వాడి, గుర్తింపుపొందిన సామాజిక ఆరోగ్య కార్యకర్త ఆశా వర్కర్లకు జీతాలను పెంచుతున్నట్లు పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రకటించారు. ప్రస్తుతం ఆరువేల రూపాయలు వేతనం పొందుతున్న అంగన్‌వాడీ కార్యకర్తలు ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి మరో 500 రూపాయలు అదనంగా పొందుతారని ప్రకటిం చారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు మమతా బెనర్జీ రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమంపై ఫోకస్ పెంచారన దానికి ఈ వేతనాల పెంపు కూడా ఒకటి అని చెప్పాలి.

అలాగే ఆశా అంగన్‌వాడి సామాజిక ఆరోగ్యకార్యకర్తల వేతనాలుకూడా ఏప్రిల్‌నుంచి 750 రూపాయలు పెరుగుతాయనిప్రకటించారు. సమాజంలో ఎంతో విశిష్ట సేవలందిస్తున్న వారి సంక్షేమం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని, ప్రభు త్వానికి వారు ఎంతో మద్దతిస్తున్నారని మమతా బెనర్జీ వెల్లడించారు.

# 'సూపర్ ట్యూజ్‌డే' ప్రైమరీల్లో బైడెన్, ట్రంప్ హవా



**వాషింగ్టన్, మార్చి 6:** అమెరికాలో రాబోయే అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్, జో బైడెన్ మధ్య పోరు దాదాపు ఖాయమైనట్లు కనిపిస్తోంది. ఈ మేరకు తాజాగా జరిగిన ఆయా పార్టీల ప్రైమరీల్లో ఇరువురు భారీ గెలుపును నమోదు చేశారు. 'సూపర్ ట్యూస్‌డే ప్రైమరీల' పేరిట మంగళవారం 15 రాష్ట్రాలు, ఒక టెరిటరీలో ప్రైమరీ లేదా కాకస్ ఎన్నికలు జరిగాయి. రిపబ్లికన్ పార్టీలో డొనాల్డ్ ట్రంప్ ఒక్క వెర్మొంట్ మినహా అన్ని రాష్ట్రాల్లో గెలుపొందారు. వెర్మొంట్‌లో ఆయన ప్రత్యర్థి నిక్కీ హేలీ విజయం సాధించారు. తాజా ఫలితాల నేపథ్యంలో ఆమె పోటీ నుంచి వాదొలగాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు డెమొక్రాటిక్ పార్టీలో అధ్యక్షుడు జో బైడెన్ మంగళవారం జరిగిన దాదాపు అన్ని ప్రైమరీల్లో గెలుపొందినట్లు వెల్లడైంది. ఒక్క సమోవా టెరిటరీలో మాత్రం జేసన్ పామర్ చేతిలో ఆయన ఓడిపోయారు. అయితే లాంఛనంగా పార్టీ తరపున నామినేషన్ పొందడానికి ట్రంప్ ఈ నెల 12 వరకు, బైడెన్ 19 వరకు నిరీక్షించాల్సి ఉంది. రిపబ్లికన్ పార్టీలో అధ్యక్ష అభ్యర్థిత్వానికి ఎంపిక కావడానికి 1,215 మంది ప్రతినిధుల మద్దతు కావాల్సి ఉంటుంది.

సూపర్ ట్యూస్‌డేకు ముందు హేలీ ఖాతాలో 43 మంది, ట్రంప్ ఖాతాలో 244 మంది ఉన్నారు. తాజా ఫలితాల తర్వాత తన మద్దతుదారులను ఉద్దేశించి ట్రంప్ మాట్లాడారు. తాను అధ్యక్షుడిగా ఉన్న సమయంలో దేశ సరిహద్దులు భద్రంగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. పరోక్షంగా అక్రమ వలసలపై విరుచుకుపడ్డారు. తాను మళ్లీ గెలిస్తే ఇంధన రంగంలో దేశాన్ని స్వయంసమృద్ధిగా మారుస్తానని హామీ ఇచ్చారు.

మరోవైపు బైడెన్ తన హయాంలో జరిగిన అభివృద్ధిని మద్దతుదారులకు వివరించారు. ఉద్యోగాల కల్పన, ద్రవ్యోల్బణం, మాదక ద్రవ్యాల నియంత్రణ, తుపాకీ విష సంస్కృతిని అరికట్టడం వంటి అంశాల్లో గణనీయ పురోగతి సాధించామని చెప్పారు. ట్రంప్ అధికారంలోకి వస్తే దేశ తిరిగి చీకటి రోజుల్లోకి జారుకుంటుందని పేర్కొన్నారు. ఆయన వల్ల అమెరికా ఉనికికి ముప్పు వాటిల్లినందునే నాలుగేళ్ల క్రితం తాను పోటీకి దిగాల్సి వచ్చిందని తెలిపారు.

# ఎఐతో పాఠాలు.. ఆకట్టు కుంటున్న 'ఐరిస్' టీచరమ్మ!



**తిరువనంతపురం, మార్చి 6:** కేరళ విద్యారంగంలోకి ఏఐతో రూపొందించిన ఉపాధ్యాయురాలు వచ్చేసింది. దీనికి సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. కృత్రిమ మేధస్సు నానాటికి అభివృద్ధి చెందుతోంది. ప్రస్తుతం అన్ని రంగాలోలన దీన్ని వినియోగిస్తున్నారు. కొన్ని కంపెనీలు మోడల్, యాంకర్ స్థానాలోలన ఏఐ క్రియేషన్‌తో రూపొందించిన ప్రతి రూపాలను ఉపయో గించి లాభాలు గడిస్తున్నాయి. తాజాగా కేరళ విద్యా రంగంలోకి ఏఐ టీచరమ్మ అడుగు పెట్టింది. విద్యార్థు లకు చక్కగా పాఠాలు బోధిస్తోంది. విద్యారంగంలో ఇది కీలక పరిణామంగా చెప్పుకోవచ్చు. వివరాల్లోకి వెళితే.. తిరువనంతపురంలోని కేటీసీటీ పాఠశాలలో ఏఐటీచర్‌ను పరిచయం చేశారు. అటల్ టింకరింగ్ ల్యాబ్ ప్రాజెక్టులో భాగంగా మేకర్‌ల్యాబ్స్ ఎడ్యుకేషన్ సహకారంతో దీన్ని రూపొందించారు. దీనికి'ఐరిస్'గా నామకరణం చేశారు.

మానవ రూపంలో ఉన్న టీచర్‌ను ప్రవేశ పెట్టడం ఇదే తొలిసారి.చీరకట్టులో ఆకర్షిస్తోన్న ఐరిస్ విద్యార్థుల వద్దకు వెళ్లి వారి సందేహాలకు చక్కగా నివృత్తి చేస్తోంది. వారికి అర్థమయ్యేలా కఠిన ప్రశ్నలకు సైతం సమా ధానం చెబుతోంది. అంతేకాక .. ఇది బహుభాషల్లో అచ్చం స్త్రీ స్వరంతో మాట్లాడగలదు. ఐరిస్ టీచింగ్‌పై విద్యార్థులు ఆసక్తి కనబర్చారు. దీనికి సంబంధించిన వీడియో మేకర్‌లాబ్స్ ఎడ్యుటెక్ సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ క్రియేషన్ భవిష్యత్తు ఆవిష్కరణలపై విశ్వాసం కలిగిస్తుందని పేర్కొంది. ఈవీడియో నెట్టింట వైరలైంది. ఐరిస్ పరిచయం కేరళ విద్యారంగంలో గణనీయమైన మార్పును సూచిస్తుంది.

# పర్యటన వీసాపై రష్యాకు వెళితే..

## అరెస్ట్ చేసి సైన్యంలోకి పంపారు: భారతీయుల ఆవేదన

**కీవ్, మార్చి 6:** రష్యా సైన్యం బాధితుల జాబితాలో భారతీయుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. తాజాగా మరో ఏడుగురు తమను కాపాడాలని విదేశాంగశాఖను అభ్యర్థించారు. ఈ మేరకు వారు ఉక్రెయిన్ సరిహ ద్దుల నుంచి విడియో విడుదల చేశారు. వీరిలో ఐదుగురిది పంజాబ్ కాగా, ఇద్దరిది హర్యానా. గగన్‌దీప్ సింగ్, లవ్‌ప్రీత్ సింగ్, నరైన్ సింగ్, గురప్రీత్ సింగ్, హర్షకుమార్, అభిషేక్ కుమార్‌గా బాధితులను గుర్తించారు. వీరంతా 24 యేళ్లలోపువారే. ఈ బృందం లోని ఒకరు పర్యటక వీసాపై రష్యా వెళ్లగా అక్కడ పోలీసులు అరెస్టు చేసి సైన్యంలో హెల్పర్‌గా వెళ్లాలని బెదిరించారన్నారు. లేకపోతే 10 యేళ్లపాటు జైల్లో ఉండాల్సి ఉంటుందని హెచ్చరించినట్లు తెలిపారు. 'మమ్మల్ని హెల్పర్లుగా మాత్రమే పనిచేయాలని తొలుత చెప్పారు. కానీ ఆ తర్వాత సాయుధ శిక్షణలో పేరు నమోదుచేశారు. ఉక్రెయిన్‌లోకి పంపేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మాకు ఆహారం పెట్టడం లేదు. ఫోన్లు లాక్కొన్నారు' అని ఆ విడియోలో పంజాబీ భాషలో తమ గోడు వెళ్లబోసుకున్నారు. యేడాది తర్వాత మాత్రమే పంపిస్తామని చెప్పినట్లు మరో యువకుడు పేర్కొన్నాడు. అక్కడి నుంచి సజీవంగా తిరిగి



వస్తామన్న నమ్మకం లేదని ఆందోళన వ్యక్తం చేశాడు. భారత్ నుంచి దాదాపు 100 మందియువకులును మోసపూరితంగా రష్యాకు తరలించి ఉక్రెయిన్‌తో యుద్ధంలోకి దింపారన్న సమాచారంపై కేంద్ర ప్రభుత్వం ఇటీవల స్పందించింది. విదేశాంగ శాఖ ప్రతినిధి రణదీర్ జైస్వాల్ మాట్లాడుతూ, ఈ విషయంపై తాము రష్యాతో సంప్రదింపులు జరుపుతు న్నామన్నారు. అక్కడ పనిచేస్తున్న భారతీయులను విడుదల చేయించేందుకు ప్రయత్నాలు కొనసాగుతు న్నాయని చెప్పారు. అదే సమయంలో భారతీయులు ఉక్రెయిన్-రష్యా యుద్ధానికి దూరంగా ఉండాలని కోరుతున్నట్లు జైస్వాల్ పేర్కొన్నారు.

# మాజీ ఎంపి ధనుంజయ్‌సింగ్‌కు యేడేళ్ల జైలు

## 50 వేల రూపాయల జరిమానా

**లక్నో, మార్చి 6:** మాజీ ఎంపి ధనంజయ్‌సింగ్‌పై నమోదయిన కిడ్నాపింగ్‌కేసులో సాక్ష్యాధారాలు రుజురవుకావడంతో జౌన్‌పూర్‌లోని కోర్టు మాజీ ఎంపికి ఏడేళ్ల కారాగారశిక్షతోపాటు 50వేల రూపాయల జరిమానా విధించింది. నాలుగేళ్లనాటి కిడ్నాపింగ్‌కేసులో విచారణ సుదీర్ఘకాలం కొనసాగింది. నమామి గంగే ప్రాజెక్టుమేనేజర్ అభినవ్‌సింఘాల్‌ను కిడ్నాప్‌చేసారన్న అభియోగాలు మాజీ ఎంపిపై నమోదయ్యాయి.సెషన్స్ జడ్జి శరద్‌త్రిపాఠి మంగళవారం ఎంపి ధనంజయ్‌సింగ్ ఆతడిసన్నిహితుడు సంతోష్ విక్రమ్‌లను శిక్షార్హులుగానే ధృవీకరించారు. దీనితో ఆయనకు బుధవారం శిక్షను ఖరారుచేసారు. అయితేమాజీ ఎంపి తన శిక్ష కేసును అలహాబాద్ హైకోర్టులో సవాల్‌చేయనున్నారు. న్యాయ వాది లాల్‌బహదూర్‌పాల్ మాట్లాడుతూ ఎఫ్ఐఆర్ ఇద్దరు నిందితులపైనా 2020 మే పదవ తేదీ నమోదయిందని, ఐపిసిలోని 364, 386, 504, 120బి కింద కేసులునమోదుచేసినట్లు తెలిపారు. ఎంపిఎమ్మెల్యేకోర్టులో విచారణజరిగింది. నిందితులు గానే తేల్చిన కోర్టు వారికి శిక్షను కూడా ఖరారుచేసింది. వీరిద్దరూ కూడా భారీ ఎత్తున సొమ్ములు ఇవ్వాలని డిమాండ్‌చేసారని, అందుకోసం తనను కిడ్నాప్‌చేసి వేదించారని ఫిర్యాదుచేసాడు. ఈకేసులో రూపొందిం చిన ఛార్జీషీటును కూడా దాఖలుచేసిన పోలీసులకు పూర్తి ఆధారాలు ఇచ్చినట్లు తేలింది.



బుధవారం బొల్లారం రాష్ట్రపతి నిలయంలో ఎగ్జిబిషన్ ప్రారంభిస్తున్న గవర్నర్ తమిళసై, మంత్రి పొన్నం

# హ్యాండ్లూమ్ ఎగ్జిబిషన్ ప్రారంభం

**అల్వాల్, మార్చి 6 ప్రభాతవార్త:** బొల్లారం రాష్ట్రపతి నిలయంలో విజిటర్ ఫెసిలిటేషన్ సెంటర్, నైట్ హెరిటేజ్ వాక్, హాండ్లూమ్ ఎగ్జిబిషన్‌ను బుధవారం గవర్నర్ తమిళిసై సౌందర్యరాజన్ ప్రారంభించారు. చేనేత,జౌళి శాఖలు ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ఈ నెల 6వ తేదీ నుంచి 10 వరకు ఉదయం పది గంటలు నుంచి సాయంత్రం ఆరు గంటలు వరకు కొనసాగుతుంది. ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవం అనంతరం గవర్నర్ ప్రతి స్టాల్‌ను ఆకస్తిగా పరిశీలించారు. చేనేత కార్మికులుతో ముచ్చటించిన వారి కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. మరో ముఖ్య అతిధిగా విచ్చేసిన రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ దేశ వారసత్వ సంపదను పౌరులు సందర్శించి అవగాహన కల్పించే విషయంలో నిలయం అధికారులు విజయం సాధించారని పేర్కొన్నారు. గత సంవత్సరం కాలంగా వివిధ రంగాలకు సంబంధించి కార్యక్రమాలుతో నిలయం సందడిగా మారిందని తెలిపారు. ప్రజలు డిమాండ్ మేరకు వారాంతంలో సాయంత్రం 5 నుంచి 7 గంటలు వరకు సందర్శకులకు అనుమతి ఇవ్వనున్నట్లు నిలయం అధికారులు చెప్పారు. సందర్శకులు రాష్ట్రపతి నిలయం అధికారిక వెబ్‌సైట్ లేదా నూతనంగా ప్రారంభించిన విజిటర్ ఫెసిలటేషన్ సెంటర్ నుంచి టిక్కెట్లు కొనుగోలు చేయవచ్చుని నిలయం మేనేజర్ రజని ప్రియ తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్స్ టైల్స్ డెరెక్టర్ అలుగు వర్షిణి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



బుధవారం జరిగినసమావేశంలో అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య, కోదండరామ్, ఇందిరా శోభన్ తదితరులు

## బిసి మహిళలకు సబ్ కోటా కల్పించాలి:ఆర్.కృష్ణయ్య

### మహిళలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి: అజీజ్‌పాషా, కోదండరామ్

**హైదరాబాద్ (సైఫాబాద్), మార్చి 6 ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో అమోదం పొందిన మహిళా బిల్లులో బిసి మహిళలకు సబ్ కోటా కల్పించినప్పుడే బిసి మహిళలకు రాజ్యాధికారం దక్కుతుందని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర బిసి మహిళా ఐక్యవేదిక అధ్యక్షురాలు కొంగ కరుశ్రీ ఆధ్వర్యంలో బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఆయన ప్రసంగించారు. రాజకీయ నాయకులు బిసి మహిళలకు జరుగుతున్న అన్యాయాల గురించి అత్యాచారాల గురించి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. మహిళా బిల్లులో బిసి మహిళలకు రాజకీయ రిజర్వేషన్‌లతోపాటు విద్యా, ఉద్యోగరంగాలలో 50 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని, బిసి మహిళలకు రాజకీయ రిజర్వేషన్‌లు కల్పిస్తే 180 మంది పార్లమెంట్ సభ్యులవుతారని, ఉద్యోగాల్లో రిజర్వేషన్‌లు కల్పిస్తే కేంద్ర ప్రభుత్వంలోని 54 లక్షల ఉద్యోగాల్లో 27 లక్షల ఉద్యోగాలు, 29 రాష్ట్రాలలోని ఒక కోటి 80లక్షల ఉద్యోగాల్లో 90 లక్షల ఉద్యోగాలు బిసి మహిళలకు దక్కుతాయని ఆయన వివరించారు.

రాజ్యసభ మాజీ సభ్యుడు, సిపిఐ జాతీయకార్యదర్శి సయ్యద్ అజీజ్‌పాషా, తెలంగాణ జనసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం.కోదండరామ్, కాంగ్రెస్‌పార్టీ నేత ఇందిరా శోభన్ మాట్లాడుతూ మహిళలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ సమావేశంలో డిఎస్‌పి నాయకుడు విశా రదన్, బిసి సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నాయకులు నీల వెంకటేష్, శారదాగౌడ్, ఉదయ్‌నేత, మట్టా జయంతిగౌడ్, ప్రముఖ బిసి గాయకుడు రామలింగం, నందగోపాల్, అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## సుదూర ప్రయాణికులకు టీఎస్ఆర్టీసీ బంపరాఫర్

### లహరి స్లీపర్ బస్సులపై 10 శాతం రాయితీ

**హైదరాబాద్, మార్చి6, ప్రభాతవార్త:** సుదూర ప్రాంతాలకు వెళ్లే వారికి శుభవార్త. ప్రయాణికుల సౌకర్యార్థం ఏసీ స్లీపర్, ఏసీ స్లీపర్ కమ్ సీటర్ బస్సుల్లో బెర్తులపై 10 శాతం రాయితీ కల్పించాలని టీఎస్ఆర్టీసీ నిర్ణయించింది. సాధారణ టికెట్ ధరలో ప్రయాణికులు బుక్ చేసుకునే బెర్తులపై 10శాతండిస్కౌంట్‌ను కల్పించింది. లహరి ఏసీ స్లీపర్, ఏసీ స్లీపర్ కమ్ సీటర్ బస్సులు తిరిగే అన్ని రూట్లలోనూ ఈ రాయితీ వర్తిస్తుంది. ఏప్రిల్ 30 వరకు ఈ డిస్కౌంట్ అమలులో ఉంటుంది. లహరి ఏసీ స్లీపర్ బస్సులు హైదరాబాద్‌నుంచి చెన్నై, తిరుపతి, విశాఖపట్నం, బెంగళూరు రూట్లలో నడుస్తుండగా, లహరి ఏసీ స్లీపర్‌కమ్ సీటర్ సర్వీసులు హైదరాబాద్‌నుంచిఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్‌కు గోదావరి బెంగళూరు, కరీంనగర్ బెంగళూరు, నిజామాబాద్ తిరుపతి, నిజామాబాద్ బెంగళూరు, వరంగల్ బెంగళూరు రూట్లలో తిరుగుతున్నాయి. ఈ రూట్లలో సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు 10శాతం రాయి తీని వినియోగించుకునిటీఎస్ఆర్టీసీ బస్సుల్లో క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సంస్థ కోరుతోంది.

## పార్లమెంట్ ఎన్నికల్లో డబ్బు పాత్ర లేకుండా చూడాలి

### కేంద్ర ఎన్నికల సంఘానికి ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో డబ్బు పాత్ర లేకుండా చూడాలని, ఎన్నికలు స్వేచ్ఛగా, న్యాయబద్దంగా జ రిగేలా చర్యలు తీసుకోవాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరింది. సంస్థ కార్యదర్శి పద్మనాభ రెడ్డి కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాజీవ్ కుమార్‌కు ఈ మేరకు బుధవారం లేఖ రాశారు. గత నవంబర్‌లో జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు పేరుకే స్వేచ్ఛగా జరిగినట్లు చెబుతున్నా అన్నిచోట్ల డబ్బు పాత్ర ఎకు ్కవగా వుందని ఆయన తెలిపారు. ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థులు నిబంధనల మేరకు 40 లక్షల రూపాయల వరకే ఖర్చు చేయాలని వుండడంతో అభ్యర్థులంతా ఈ మేరకే జమాఖర్చులు ఇచ్చారని, అయితే వాస్తవంలో ప్రతీ అభ్యర్థి పది నుంచి 50 కోట్ల రూపాయల వరకు ఖర్చు చేసిన విషయం బహిరంగ రహ స్యమని ఆయన తెలిపారు. వాస్తవానికి తెలంగాణ ప్రశాంతమైన రాష్ట్రమని, అయితే కొందరు డబ్బులతో ఎన్నికలను ప్రభావితం చేస్తూ ఎ న్నికలను కలుషితం చేస్తున్నారని, దీనిని నిలువరించకపోతే భవిష్యత్తులో మరిన్ని పోకడలకు దారితీసే ప్రమాదం వుందని ఆయన హెచ్చరించారు.

## సమస్త భారతావని మోడీజీ కుటుంబమే

### బిజెపి సీనియర్ నాయకురాలు కరుణాగోపాల్



**హైదరాబాద్, మార్చి 6 ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడిని మీ కుటుంబం ఎక్కడుందని కాంగ్రెస్ నాయకులు అడుగుతున్నారని, సమస్త భారతవని ఆయన కుటుంబం అని బిజెపి సీనియర్ నాయకురాలు కరుణా గోపాల్ వర్తకవి అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1.4 బిలియన్ల జనాభా ఉన్న దేశం మొత్తం ఆయన కుటుంబమేనన్నారు. దేశంలో 70కోట్ల మంది ఉన్న మోడి మహిళా కుటుంబ సభ్యుల విషయం తెలుసుకోవాలన్నారు. మహిలలు ఆయన దృష్టిలో ఉన్నతమైన గొప్ప దృష్టిని కలిగి ఉన్నారన్నారు. దేశంలో స్టీరింగ్ వీల్ వద్ద కూర్చున స్త్రీలు మహిళల నేతృత్వంలోని దేశాన్ని ఆయన ఊహించారన్నారు. గ్రామీణ మహిళలు లక్షదికారులు కావాలని కలలు కంటున్నారన్నారు. మహిళల కోసం గత తొమ్మిది సంవత్సరాలలో ఎన్నో చేశారన్నారు. 11 కోట్ల మరుగుదొడ్లు నిర్మించారన్నారు. 10 కోట్ల ఎల్‌పిజీ కనెక్షన్‌లు ఇచ్చారన్నారు. 60శాతం జన్‌ధన్ ఖాతాలు మహిళలు తెరిచేటట్లు ప్రోత్సాహించారన్నారు. తక్కువ ఖర్చుతో కూడిన ఇళ్ల మహిలల పేరు మీద నమోదు చేయబడ్డా యన్నారు. గర్భిణీలకు ప్రత్యక్ష ప్రయోజన కింద ఐదువేల జమచేశారన్నారు. అత్యంత సాధారణ కుటుంబం నుంచి వచ్చిన నద్రౌపతి ముర్ము భారతదేశానికి రాష్ట్రపతి, సాయుదదళాల సుప్రిం కమాండర్ అయ్యారన్నారు. 33శాతం రిజర్వేషన్లతో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదించబడిందన్నారు.

# దేశ ప్రజల సంక్షేమం కాంక్షిస్తున్న మోడీ ప్రభుత్వం

### ప్రజలను వంచించి రేవంత్‌రెడ్డి అధికారాన్ని చేపట్టారు: ఎంపి డా.లక్ష్మణ్

**హైదరాబాద్, మార్చి 6 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలను వంచించి సిఎంగా రేవంత్‌రెడ్డి అధికారాన్ని చేపట్టారని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ అన్నారు. గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. బుధవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డా.లక్ష్మణ్ మాట్లాడారు. దేశంలో ఎక్కడికి వెళ్లినా మోడికి బ్రహ్మరథం పడుతున్నారన్నారు. అదిచూసి కాంగ్రెస్ ఇతర ప్రాంతీయ పార్టీలు తట్టుకోలేకపోతున్నాయన్నారు. అందుకే మోడికి కుటుంబం లేదని విమర్శలు చేస్తున్నారన్నారు. కానీ దేశ ప్రజలే తన కుటుంబ సభ్యులు అని మోడి అనుకుంటున్నారన్నారు. దేశ వ్యాప్తంగా పేదలకు ఇళ్లు కట్టించిన ప్రధానికి సొంత ఇళ్లు కూడా లేదన్నారు. రోజుకు 18 గంటలకుపైగా పనిచేస్తున్న మోడిని చూసి దేశ ప్రజలే ముగ్దులు అవుతున్నారన్నారు. సోనియా గాంధీ రాహుల్‌ను ప్రధానిని చేయడానికి పని



చేస్తున్నారన్నారు. కెసిఆర్ కొడుకునో, కూతురునో ముఖ్యమంత్రి చేయడానికి పనిచేస్తున్నా రన్నారు. తమిళనాడుతో పాటు అన్ని రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు కుటుంబం కోసం పనిచేస్తున్నాయని అన్నారు. దేశ ప్రజల సంక్షేమం కోసం మోడి కుటుం బం పనిచేస్తుందన్నారు. మోడి మా కుటుంబం సభ్యుడు, మేము మోడి కుటుంబం అనినదేశ ప్రజలు చెప్పుకుంటున్నారన్నారు. డిఎంకె నేత రాజా రాముడి గురించి కామెంట్స్ చేస్తున్నారన్నారు. తెలంగాణలో అత్యధిక స్థానాల్లో గెలిచేది కూడా బిజెపియే అన్నారు. 12న తేదిన అమిత్ షా సభ ఉంటుందని, ఆ సభలో బూత్ స్థాయి కమిటీ సమావేశం ఉంటుందన్నారు. కొన్ని మీడియా సంస్థలు బిజెపిపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. వాటిని ఎదుర్కొనేందుకు తాము సోషల్ మీడియాను సిద్దం చేశామన్నారు. ఘడీలు బద్దలు కొట్టాలి అని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు అదే ఘడీల్లో కాంగ్రెస్ నేతలు తల దాచుకుంటున్నా రన్నారు. రానున్న రోజుల్లో డబుల్ ఇంజన్ సర్కారు తెలంగాణలో ఏర్పాడు తుందన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తో ఉన్న గుజరాత్, యుపిలో అభివృద్ధిని తెలంగాణ ప్రజలు చూస్తున్నారన్నారు.

## శివరాత్రి ఉత్సవాలకు నిధులు విడుదల

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త :** మహా శివ రాత్రి పర్వదినం సందర్భంగా నిర్వహించే ఉత్సవాల నిర్వహణకు గాను స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ ఫర్ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ యాక్టివిటీస్ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం పలు దేవాలయాలకు నిధులు విడుదల చేసింది. ఈమేరకు బుధవారం మెదక్‌జిల్లా నాగసానిపల్లి ఏడుపాయల వనదుర్గా మాత దేవాలయంలో ఉత్సవాల నిర్వహణకు రూ.2 కోట్లు, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని కీసరగుట్ట రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఉత్సవాల నిర్వహణకు రూ.కోటిని ప్రభుత్వం విడుదల చేసింది. కాగా, వృత్తిపరమైన సమస్యలు పరిష్కరించడంతో పాటు ఆరోగ్య భద్రత కల్పించాలని కొమురవెల్లి దేవాలయ ఒగ్గు పూజారులు మంత్రి కొండా సురేఖకు విజ్ఞప్తి చేశారు. బుధవారం సచివాలయంలో మంత్రి కొండాను కలిసిన పూజారుల సంఘం ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు. దీంతో మంత్రికొమురవెల్లి దేవస్థాన ఈవో బాలాజీతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### ఎన్ని ఇబ్బందులైనా నిజాం షుగర్ ఫ్యాక్టరీని పునఃప్రారంభిస్తాం, బిఆర్ఎస్ ప్రభుత్వం చెరుకు రైతులను నిర్లక్ష్యం చేసింది: మంత్రి శ్రీధర్‌బాబు

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎన్ని ఇబ్బందులు, అడ్డంకులు ఎదురైన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలోని ప్రధాన అంశంగా పేర్కొన్న నిజాం షుగర్ ప్యాక్టరీని పునఃప్రారంభించి తీరుతామని రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు,శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. జగిత్యాలలో బుధవారం ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి ప్రభుత్వ విప్‌లు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఆది శ్రీనివాస్,చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మీన్ భాషలతో కలిసి మంత్రి శ్రీధర్‌బాబు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ చెరుకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ఫ్యాక్టరీ పునఃప్రారంభం చేస్తామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సూచన మేరకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టామని మంత్రి శ్రీధర్‌బాబు గుర్తు చేశారు. మేనిఫెస్టోలో పెట్టిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీని పూర్తి స్థాయిలో అధ్యయనం చేయడానికి ప్రభుత్వం ఒక కమిటీని వేసిందని, ఆ కమిటీ చెరుకు రైతులు, అధికారులతో చర్చలు జరిపిందని చెప్పారు. అంతే కాకుండా ఇంత వరకు నిజాం షుగర్ ఫ్యాక్టరీని నడిపిన యాజమాన్యంతో సమస్యను అధిగమించడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్షించి ముందడుగు వేశామని స్పష్టం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్వాకం వల్ల చెరుకు రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ఎన్నికల్లో మార్పు కోరారని దానికనుగుణంగానే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పాలనలో తప్పకుండా మార్పు చూపిస్తామని శ్రీధర్ బాబు తెలిపారు. సమావేశంలో జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,కాంగ్రెస్ నాయకులు విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి,గిరి నాగభూషణం, శంకర్, కొత్త మోహన్, మన్సూర్,గాజంగి నందయ్య, గుంటి జగదీశ్వర్,తాటిపర్తి శోభారాణి, కె.దుర్గయ్య,జున్ను రాజేంధర్,నక్క జీవన్, నేహాల్, మున్నా,చిట్ల అంజన్న,ఆకుల నాగరాజు, రేపల్లి హరికృష్ణ,దారం ఆదిరెడ్డి,మొగిలి,గిరిధర్, పుప్పాల అశోక్,కమాటల శ్రీనివాస్,పిప్పరి అనిత, చిట్ల లత, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బుధవారం జగిత్యాలలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌బాబు

## సోషల్‌మీడియాలో తప్పుడు ప్రచారంపై హైకోర్టులో రజత్‌కుమార్ పిటిషన్

**హైదరాబాద్,మార్చి6,ప్రభాతవార్త:** సోషల్ మీడియా లో అవినీతి ఆరోపణలు తన కూతురు పెళ్ళి ఖర్చులపై తప్పుడు రాతలు ప్రభుత్వం క్లీన్‌చిట్ ఇచ్చినా ఆగని నిందలు నియంత్రించాలని హైకోర్టులో సీనియర్ మాజీస్పెషల్ సిఎస్ రజిత్ కుమార్ పిటిషన్ వేశారు. ప్రతివాదులుగా కేంద్ర ఐటిశాఖ, గూగుల్,యూట్యూబ్‌ను చేర్చినారు. తనపై వచ్చిన ఆరోపణల విషయంలో గతంలో తెలంగాణ ప్రభుత్వం విచారణ జరిపించిందని తాను ఏ తప్పు చేయలేదని క్లీన్‌చిట్ కూడా ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. దీనికి సమందించిన రిపోర్టు కాపీని కోర్టుకు సబ్మిట్ చేశారు. సోషల్ మీడియాలో తనపై తప్పుడు ప్రచారం చేయకుండా ఆదేశాలు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ పిటిషన్‌ను జస్టిస్ సూరెపల్లినందా బుధవారం విచారణకు స్వీకరించారు.

## 40 లక్షల మందికి అందని పిఎం కిసాన్

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి పంటల సాగు పెట్టుబడి నిమిత్తం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పిఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం చిన్న చిన్న తప్పిదాలతో 40 లక్షల మందికి అందకుండా పోయింది. పీఎం కిసాన్ పథకం 16వ విడత నిధులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గత నెలాఖరున విడుదల చేశారు. దేశ వ్యాప్తంగా అర్హత కలిగిన 8 కోట్ల మంది రైతులకు మొత్తంగా 18 వేల కోట్ల రూపాయలను ప్రత్యక్ష నగదు బదిలీ కింద వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. అయితే చిన్న చిన్న తప్పిదాలతో 40 లక్షల మంది రైతులు ఈ పీఎం కిసాన్ పెట్టుబడి సాయాన్ని పొందలేకపోయినట్లు తేలింది. ముఖ్యంగా ఈ కేవైసీని పూర్తి చేయకపోవడంతో పలువురు రైతులు పెట్టుబడి సాయాన్ని కోల్పోయారు. ఆన్ లైన్ విధానంలో ఈ కేవైసీని పూర్తి చేయాల్సి ఉన్నా వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది పట్టించుకోకపోవడంతో రైతులకు తెలియక వదలివేశారు. ఇది పూర్తి చేసిన వారి ఖాతాల్లోనే ఈ నిధులు జమ అయ్యాయి. అలాగే మరికొం దరు బ్యాంక్ ఖాతాలకు ఆధార్‌తో లింక్ చేయాల్సి ఉండగా, అది చేయకపోవడంతో పీఎం కిసాన్ డబ్బులు అటువంటి వారికి రాలేదు. వీటితో పాటు, రైతుల పేర్లు తప్పుగా ఉండటం, ఐఎఫ్ఎస్‌సి కోడ్‌ను తప్పుగా నమోదు చేయడం, ఖాతా నెంబరులో తప్పులు ఉండటం, బ్యాంక్ అకౌం ట్, ఆధార్ నెంబర్ రెండూ సరైనవి కాకపో వడంతో అటువంటి వారికి పీఎం కిసాన్ నిధులుజమకాకుండా పెండింగ్‌లో ఉండిపోయినట్లు బ్యాంకింగ్ వర్గాలు వెల్లడించాయి.

## మహిళా ఆర్థికస్వావలంబన దిశగా ఆరుగ్యారెంటీల అమలు: మంత్రి సురేఖ

### టిపిసిసి మహిళాఅధ్యక్షురాలు సునీత ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**హైదరాబాద్,మార్చి 6,ప్రభాతవార్త:** మహిళా ఆర్థిక స్వావలంభన దిశగా ఆరు గ్యారెంటీలు అమలు చేస్తూ తెలంగాణ దేశంలోనే ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా నిలిచిందని తెలంగాణ రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. బుధవారం తెలంగాణ మహిళా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతరావు అధ్యక్షతన ఇందిరాభవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్స వం,నారిన్యాయ్ సమ్మన్ మహిళా స్టేట్ ఎక్స్పెక్టింగ్ జరిగింది. ఈ సందర్భంగా సురేశ్ మాట్లాడుతూ మహిళలు అబలలు కాదని సబలలని అన్నారు. సోనియాగాంధీ ప్రియాంకగాంధీ వారసత్వం తీసుకొని ప్రతి మహిళా ఆర్థిక శక్తులుగా ఉద్యమించాలని కోరారు. మొగిలి సునిత మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో 17 సీట్లు తెలంగాణలో గెలిపించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా ప్రమాణా స్వీకారం చేసేలా మహిళలు కృషిచేయాలని కోరారు. సోనియాగాంధీ మహాలక్ష్మీస్కీం ద్వారా మహిళలు లబ్దిపొందాలని యోచించి ఈ పథకం రూపకల్పన చేశారని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో టిపిసిసి కార్యనిర్వహక అధ్యక్షుడు ఎంఎల్‌సి మహేశ్‌కుమార్‌గౌడ్, నీలిమ, భవానిరెడ్డి సదాలక్ష్మీ, అనురాధ,పుష్పారెడ్డి, అదీతిస్వప్న, పద్మశైలజ, శ్రీలత జిలాని, కృపాకృష్ణారెడ్డి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

**వరంగల్ కార్పొరేటర్లు 11 మంది కాంగ్రెస్‌లో చేరిక**

వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్‌కు చెందిన 11 మంది కార్పొరేటర్లు మంత్రికొండ సురేఖ సమక్షంలో గాంధీభవన్‌లో బుధవారం కాంగ్రెస్‌పార్టీలో చేరారు.

టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేశ్‌కుమార్ గౌడ్ కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ తెలం గాణలో ప్రజాస్వామిక వాతవాతర్ణం నెలకొందని నిరంకుశపాలనకు చరమగీతం పాడిన ప్రజలు అభివృద్ధికోసం కాంగ్రెస్‌ను సంస్థాగతంగా బలోపేతం చేయడానికి స్థానిక నేతలపై ఒత్తిడి పెంచుతున్నారని ఆమె తెలిపారు. ప్రజాభిప్రాయం మేరకు అభివృద్ధిని ఆశించి కాంగ్రెస్‌లోకి వస్తున్నవారికి ఆమెస్వాగతం తెలిపారు.

## రాష్ట్రంలో పెరిగిన విద్యుత్ వినియోగం

### 297 మిలియన్ యూనిట్లకు చేరిన డిమాండ్

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** ఉష్ణోగ్రతలు పెరిగిన దృష్ట్యా తెలంగాణలో విద్యుత్ వినియోగం భారీగా పెరుగుదల చోటు చేసుకుంది. మార్చి మొదటి వారంలోనే 297.263 మిలియన్ యూనిట్ల మేర విద్యుత్‌కు డిమాండ్ ఏర్పడింది. గత ఏడాది ఇదే సమయానికి 287.654 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరగ్గా, ఈ సారి దాని కంటే 10.400 మిలియన్ యూనిట్లు అధికం కావడం విశేషం. ఇది వచ్చే రోజుల్లో మరింత భారీగా పెరిగే అవకాశం ఉందని విద్యుత్ శాఖ ట్రాన్స్‌కో అధికారవర్గాలు అంచనా వేస్తున్నాయి. ట్రాన్స్‌కో రికార్డుల ప్రకారం రాష్ట్రంలో విద్యుత్ వినియోగం అయితన తీరును పరిశీలిస్తే క్రమంగా పెరుగుతూ వస్తోంది. గత నెల 27వ తేదీన 283.04 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరగ్గా, 28న 286.804 మిలియన్ యూనిట్లు, 29న 288.822 మిలియన్ యూనిట్లు, ఈ నెల 1వ తేదీన 290.914 మిలియన్ యూనిట్లు, 2వ తేదీన 290.215 మిలియన్ యూనిట్లు, 3వ తేదీన 284.953 మిలియన్ యూనిట్లు, 4వ తేదీన 294.413 మిలియన్ యూనిట్లు, 5వ తేదీన 297.263 మిలియన్ యూనిట్ల మేర విద్యుత్ వాడకం నమోదైంది.

## 51 శాతం ఫిట్మెంట్‌తో పీఆర్సీ ఇవ్వాలి

### సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్‌ని కొనసాగించాలి

### పీఆర్సీ కమిషన్‌తో టీజీవో, టీఎన్జీవో సంఘాల భేటీ

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** రెండవ పీఆర్సీకి సంబంధించి 51 శాతం ఫిట్మెంట్‌తో గత జూలై నెల నాటికి ఉన్న 33.67 శాతం మొత్తం కలిపి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు అమలు చేయాలని పీఆర్సీ కమిషన్‌కు టీజీవో, టీఎన్జీనవో ఉద్యోగ సంఘాల నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని బూర్గుల రామకృష్ణారావు భవన్‌లో పీఆర్సీ కమిషన్ చైర్మన్ శివశంకర్‌తో ఉద్యోగ సంఘాల నేతలు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రంను సమర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్‌తో ఉద్యోగ సంఘాల నేతలు మాట్లాడుతూ కనిష్ట వేతనం 35 వేల రూపాయల నుండి గరిష్టంగా 2,99,100 రూపాయలు ఇవ్వాలన్నారు. అదేవిధంగా సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ పద్దతిని కొనసాగించాలని సూచించారు. ఇక ఆటోమేటిక్ అడ్వాన్స్మెంట్ స్కీన్‌ను ఇప్పుడున్న 6/12/18/24 స్థానాలలో 5/10/15/20-25లుగా ఇవ్వాలన్నారు. అయితే ఇంటి అద్దె బత్యాన్ని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 27 శాతంగా, 2 లక్షలకు పై జనాభా కలిగిన మున్సిపల్ కార్పొరేషన్‌లో 18.5 శాతంగా 50 వేల కంటే ఎక్కువగా, 2 లక్షల కంటే తక్కువ జనాభా కలిగిన మండల కేంద్రాలోలన 14 శాతం, అలాగే మిగిలిన ప్రాంతాల్లో 11.5 శాతం అద్దె చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇదే సమయంలో కనీస పెన్షన్ మొత్తాన్ని 9,500 రూపాయల నుండి 17,500 రూపాయలకు పెంచాలన్నారు. కాగా రిటైర్మెంట్ గ్రాట్యుటీ 16 లక్షల రూపాయల నుండి 24 లక్షల రూపాయలకు పెంచాల్సి ఉందని చెప్పారు. 15 సంవత్సరాల సర్వీసు నిండిన వారికి మొత్తం పెన్షన్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగి కానీ, పెన్షనరు కానీ చనిపోతే ఇప్పుడున్న 30 వేల రూపాయల దహన ఖర్చులను 75వేల రూపాయలక పెంచాలన్నారు. అలాగే హౌస్ బిల్డింగ్ అడ్వాన్సులను ఇప్పుడున్న స్థానాన్ని పెంచి 30, 40, 50 లక్షల రూపాయలుగా ఇవ్వాలని పేర్కొన్నారు. అంతేకాకుండా కామన్ క్యాటగిరీ ఉద్యోగుల వేతనానికి సంబంధించి గత కొన్ని పీఆర్సీల్లోనూ నిర్లక్ష్యం చూపుతున్నారని, కనుక జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్, సూపరిండెంటెండెంట్ స్కేళ్లను ధరల ఆధారంగా పెంచి ఇవ్వాలన్నారు. పీఆర్సీ కమిషన్ నిర్ణీత గడువు లోపుగానే తన నివేదిను ప్రభుత్వానికి సమర్పించాని టీజీవో, టీఎన్జీవో ఉద్యోగ సంఘాల నేతలు కోరారు.

## ఆన్ లైన్‌లో హెచ్‌టి లైన్లు, సర్వీసు సేవలు పోర్టల్‌ను ప్రారంభించిన మంత్రి విక్రమార్క

**హైదరాబాద్,మార్చి 6, ప్రభాతవార్త:** వినియోగదారు లకు హెచ్‌టి లైన్లు, సర్వీసు తదితర సత్వర సేవలను అందిచేందుకు వీలుగా తెలంగాణ ప్రభుత్వం ఆన్ లైన్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ మేరకు విద్యుత్ శాఖ మంత్రి మల్లుభట్టి విక్రమార్క హైదరాబాద్‌లోని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ కార్యాలయంలో బుధవారం ఆన్ లైన్ పోర్టల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటి వరకూ వివిధ సేవలకు విద్యుత్ కార్యాలయాల చుట్టూ తిరాగాల్సి వచ్చేదని, ఇక నుండి వినియోగదారులు ఈ పోర్టల్ ద్వారా తమ ఇంటి వద్ద నుండే పారదర్శకంగా, వేగవంతంగా విద్యుత్ సేవలు అందనున్నాయన్నారు. ఇందులో భాగంగా 132, 220, 400 కెవి కొత్త ఈహెచ్‌టి సర్వీసులు, 11 కెవి, 33 కెవి కొత్త సర్వీసులు, ఈహెచ్‌టి, హెచ్‌టి సర్వీసుల గూర్చి ఈ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకుంటే జాప్య లేకుండా వాటిని వెంటనే క్లియర్ చేస్తారని తెలిపారు. అంతేకాకుండా తమ దరఖాస్తు పురోగతిని కూడా తెలుసుకోవచ్చని చెప్పారు. అలాగే సింగిల్ విండో విధానం ద్వారా అన్ని అనుమతులు చేసుకొని దరఖాస్తు ప్రక్రియను వేగవంతంగా చేస్తారని వివరించారు.



బుధవారం హైదరాబాద్‌లోని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ కార్యాలయంలో ఆన్ లైన్ పోర్టల్‌ను ప్రారంభిస్తున్న మంత్రి భట్టి విక్రమార్క, తదితరులు

# కలిసి కట్టుగా కరవును ఎదుర్కొందాం

## ఎంత కష్టం వచ్చినా రైతులకు అండగా ఉంటాం: ఆన్‌లైన్‌లో 'రైతు నేస్తం' ప్రారంభించిన సిఎం రేవంత్‌రెడ్డి




బుధవారం రైతు నేస్తం ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు జూపల్లి, తుమ్మల , భట్టి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి6:** కరువు వచ్చినా... ఎంత కష్టం వచ్చినా రైతులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్య మంత్రి ఎ.రేవంత్‌రెడ్డి భరసా ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో కరువు పరిస్థి తులు ఉన్నాయని, కలిసి కట్టుగా కరువును ఎదుర్కుందామని సిఎం పిలుపునిచ్చారు. ఏడాదిగా సరైన వర్షపాతం లేకపోవటంతో రిజర్వాయర్లలో నీళ్ల అడుగంటు తున్నాయని, అందుకే అన్ని ప్రాం తాల్లో నీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. రిజర్వాయర్ల నుంచి నీళ్లను విడుదల చేయాలని కరీంనగర్, ఖమ్మం,నల్లగొండ, మహబూబ్‌నగర్ ప్రాంతంలని రైతులు, నాయకులు డిమాండ్ చేస్తున్నారని చెప్పారు. రైతులందరూ పరిస్థితిని అర్థం చేసుకో వాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే ఎండాకాలంలో తాగునీటి కష్టాలు రాకుండా చూడాల్సిన అవసర ముందని,అందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నామని సిఎం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా చేపట్టిన రైతు నేస్తం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ఉదయం తన నివాసం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ ముఖ్యకార్యదర్శి,కమిషనర్ రఘునందన్‌రావు, డైరెక్టర్ గోపి, రైతు సంఘాల ప్రతినిధులు సుంకెట అన్వేష్‌రెడ్డి, నల్లమల వెంకటేశ్వరరావు, వై.వెంకటేశ్వరరావు సచివాల యం నుంచి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ జిల్లాల నుంచి పలువురు రైతులు కాన్ఫరెన్స్‌లో పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. తాము పండిస్తున్న పంటల ద్వారా లాభాలు సాధిస్తున్న తీరును వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 2601 రైతు వేదికలను వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం చేసి నేరుగా రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం వినూత్నంగా ఈ కార్యక్రమం చేపట్టింది. తొలి విడతగా ప్రయోగాత్మకంగా 110 అసెంబ్లీ నియోజకవర్గాల్లో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లను నెలకొల్పింది. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం సహకారంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ రూ.97 కోట్లతో ఈ కార్యక్రమం చేపట్టింది. దీంతో రాష్ట్ర అధికారులతో పాటు వ్యవసాయ నిపుణులు నేరుగా గ్రామాల్లో,పంట పొలాల్లో ఉండే రైతులతో ముఖాముఖి మాట్లాడి వాళ్ల సమస్యలను తెలుసుకుంటుంది. పంటలకు సంబంధించిన సలహాలు, సూచనలతో పాటు అధునాతన మెలకువలను ఎప్పటికప్పుడు వారికి అందిస్తుంది. ఆదర్శ రైతులు తమ అనుభవాలను ఇతర రైతులతో పంచుకునేందుకు వీలు కల్పిస్తుంది. వీడియో కాన్ఫరెన్స్‌లో చేపట్టిన ఈ కార్యక్రమం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారు. రైతులకు పండించిన పంటకు గిట్టుబాటు ధర కాకుండా లాభసాటి ధర రావాలనే ఆలోచనతో ప్రభుత్వం కార్యాచరణ చేస్తోందన్నారు. రైతు భరోసా,రైరు రుణమాఫీ,రైతులకు విత్తనాలు అందుబాటులోకి తీసుకురావటం,ఐకెపి సెంటర్లు, మార్కెట్ యార్డుల ద్వారా పంట ఉత్పత్తుల కొనుగోలు కార్యక్రమాలన్నీ చేపడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 26 రకాల పంటలు పండటా నికి అనుకూలమైన భూములు, వాతావరణం ఉందని, కేవలం వరి లేదా పత్తి మిర్చీ పంటలకే పరిమితం కావద్దని రైతులకు సిఎం సూచించారు. వ్యవసాయ శాఖ చేపట్టిన రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని,దీంతో తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావచ్చని అన్నారు. ప్రస్తుతం 110 సెంటర్లలో ప్రయోగాత్మకంగా అమలు చేసిన ఈ కార్యక్రమాన్ని భవిష్యత్తులో అన్ని గ్రామాలకు విస్తరిస్తామని చెప్పారు. డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క,మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన సూచనలతో ప్రభుత్వం ఇటీవలే పంటల బీమా పథకాన్ని అమల్లోకి తెచ్చిందని గుర్తు చేశారు. రైతులు ఏదైనా ఆపదతో చనిపోతే ఆ కుటుం బాన్ని రైతు బీమా పనిచేస్తుందని చెప్పారు. పంట పెట్టుబడి పెట్టినప్పటి నుంచి కరవు వచ్చినా, వరదవచ్చినా నష్టపరిహారం అందుతుందని దీంతో రైతులు ఆర్థికంగా చితికిపోయే పరిస్థితి ఉండదన్నారు. ఎన్నికష్టాలు వచ్చినా ధైర్యం కోల్పోవద్దని,ప్రభుత్వం అండగా ఉంటుందని సిఎం అన్నారు.

# రికార్డు స్థాయిలో మేడారం హుండీ ఆదాయం

## ఆదాయం రూ.13,25,22,511లు

## 779 గ్రా 800 మి.గ్రా బంగారం, 55 కిలోల వెండి

**ములుగు, మార్చి 6, ప్రభాతవార్త :** ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మల హుండీల లెక్కింపు బుధవారంతో పూర్తయింది. మొత్తం 540 హుండీలను లెక్కించగా రూ. 13,25,22,511లు ఆదాయం వచ్చింది. ఇది గత జాతరతో పోల్చితే ఈ సారి రెట్టిం పుగా ఆదాయం వచ్చినట్లు అధికారులు పేర్కొంటున్నారు. 540 హుండీలు లెక్కించగా 779 గ్రాముల 800 మిల్లీ గ్రాముల బంగారం, 55 కిలోల 150 గ్రాముల వెండి కానుకల రూపంలో భక్తులు సమర్పించినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. మేడారం జాతర ఫిబ్రవరి 21 నుండి ఫిబ్రవరి 24 వరకు జరుగింది. అయితే జాతరకు ముందుగానే సుమారు నెల రోజుల నుండి భక్తులు మేడారం వచ్చి సమ్మక్క సారలమ్మలను దర్శించుకునే మొక్కులు చెల్లించుకున్నారు. దీనితో గతంలో పోల్చితే భక్తులు రెట్టింపు సంఖ్యలో మేడారం వచ్చి సమ్మక్క సారక్క లను దర్శించుకొని మొక్కులు చెల్లించి హుండీలలో కానుకలు సమర్పించుకున్నారు. లెక్కించగా వచ్చిన హుండీ ఆదాయం డబ్బులను బ్యాంకులో జమ చేసినట్లు అధికారులు తెలిపారు.

# సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన కోనేరు కోనప్ప

## బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరేందుకు సుముఖత



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి6:** బిఆర్ఎస్ సీనియర్ నేత, సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప తెలంగాణ పిసిసి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిశారు. బుధవారం సిఎం రేవంత్‌ను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అయితే కోనప్ప బిఆర్ఎస్‌ను వీడుతారని ప్రచారం జరుగుతోంది. సిఎంను రేవంత్‌ను కలిసే ముందు ఆయన తన అనుచరులతో సమావేశమయ్యారు. నియోజకవర్గానికి చెందిన ముఖ్యనేతలను హైదరాబాద్ పిలిపించి వారితో మంతనాలు జరిపారు. లోక్‌సభ ఎన్నికలకు బిఎస్పీతో బిఆర్ఎస్ పొత్తును కోనప్ప, అనుచరులు వ్యతిరేకిస్తు న్నారు. ఈ నేపథ్యంలోనే సమావేశం ఏర్పాటు చేశారు. బిఆర్ఎస్‌లో కొనసాగలేనని కోనప్ప అంటున్నట్లు సమాచారం. బిఆర్ఎస్‌ను వీడుతారనే ప్రచారం జరుగుతోంది.

# నేడు మేడిగడ్డకు ఎన్‌డిఎస్‌ఎ బృందం

### రాత్రి రామగుండంలోనే బస- 9న తిరుగు ప్రయాణం

### బ్యారేజి భూభౌతికస్థితిపై చంద్రశేఖర్ అయ్యర్ దృష్టి

### నీటిపారుదలశాఖ నుంచి పూర్తి సమాచారం సేకరణ

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** అన్నారం ,సుందిళ్ళ బ్యారేజి భూభౌతికస్థితిపై ఎన్‌డిఎస్‌ఎ ఏర్పాటు చేసిన చంద్రశేఖర్ అయర్ నిపుణుల కమిటి దృష్టిసారించింది. జాతీయ ఆనకట్ట భద్రత ప్రాధికార సంస్థ నిపుణుల కమిటి చైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలోని కమిటి జలసౌదలో నీటిపారుదలశాఖ ప్రిన్సిపల్‌సెక్రటరీ రాహుల్‌బొజ్జ,ప్రశాంత్‌పాటిల్, ఇఎన్‌సి అనిల్ తదితర ఇంజనీర్ ఉన్నతాధికారులతో బుధవారం సమావేశ మైనారు. కాళేశ్వరంలో అంతర్భాగమైన మేడిగడ్డ, అన్నారం,సుందిళ్ళ బ్యారేజీల డిజైన్ నిర్మాణాలు పరిశీలించడానికి వచ్చిన బృందంకు జె.చంద్రశేఖర్ అయ్యార్ నాయకత్వం వహిం చారు. ఈ కమిటీ సభ్య కార్యదర్శిగా వ్యవహ రించే ఎన్ఎస్‌డిఎ టెక్నికల్ డైరెక్టర్ అమితాబ్ మీనా ఢిల్లీ సెంట్రల్‌సాయిల్ అండ్ మెటిరీయల్ రిసెర్చ్ స్టేషన్ శాస్త్రవేత్త యుసి విద్యార్థి, పుణేలోని సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రిసెర్చ్ స్టేషన్ శాస్త్రవేత్త ఆర్ పాటిల్, సిడబ్ల్యుసి డైరెక్టర్ (బిసిడి)శివకుమార్ సిడబ్ల్యుసి డైరెక్టర్ గేట్స్ ఎన్డీఎస్ఏఏ డైరెక్టర్ (విపత్తులు)రాహుల్ కుమార్‌సింగ్‌లు ఆయన వెంట ఉన్నారు. ఎన్‌డిఎస్‌ఎ పరిశోధనడిప్యూటీ డైరెక్టర్ అమిత్ మీనా కేంద్రజలసంఘం మాజీ చైర్మన్ జె. చంద్రశేఖర్‌కు బ్యారేజి ఏఏ అంశాలపై కూలం కశంగా అధ్యయనం చేయాలో మార్గదర్శకాలను కూడా జారీచేశారు. దానికి అనుగుణంగా 19 అం శాలను నిపుణుల బృందం కోరింది. అందులో మొదటిది,బ్యారేజి లేఔట్ ప్రణాళిక,నదినైసర్గిస్వ రూపం, ప్రత్యామ్నయ బ్యారేజి నిర్మాణ స్థల ఎంపిక వివరాలు కావాలని పేర్కొంది. రెండవది సబ్‌సర్ఫేస్ ఎక్స్‌ప్లోరేషన్ డ్రిల్లింగ్ టెస్ నేలస్వభావం బట్టి స్టాండర్డ్ పెనెట్రేషన్ టెస్ట్ ఎస్‌పిటి బోర్‌హోల్ లార్జ్‌డ్రిల్ టెస్ట్ భూగర్భ జలనీటి ఒత్తిడిని తెలుసుకొనే పైజోమీటర్,సెట్రెస్ సెల్స్, బ్యారేజి ప్రణాళిక రూపకల్పన నిర్మాణం ఇన్‌స్ట్రుమెంటేషన్ డేటా ప్రాసెస్ అమలు కు సంబందించిన డాటను కోరారు. బ్యారేజినిర్మాణ భారంను భరించే సామర్థ్యం నిర్ధారణకు చేసిన ప్లేట్‌లోటెస్ట్ వివరాలు, బ్యారేజి డ్రాయింగ్ వివరాలు, ఎన్‌డిఎస్‌ఎ సలహా ప్రకారం ఋతుపవాల ముందు తరువాత జరిపిన తనిఖీలు వివరాలు, బ్యారేజి పునాదుల అభివృద్ధికి సంబంధించిన నివేదిక, నాణ్యతాప్రమాణాల నివేదిక,థర్డ్‌పార్టీ తనిఖీ నివేదిక,బ్యారేజి భౌతిక విధానంపై నివేదిక. ప్రాజెక్టు పూర్తి చేసిన తరువాతనివేదిక, గేట్ల కండీషన్, స్టాప్‌లాగ్, సర్వీస్‌గేట్ గ్రూవర్ , డిఫెక్ట్ లాయబులిటి పీరియడ్ ఒప్పంద పత్రం, సెకాంట్‌పైల్,కటాఫ్‌గోడలు,బ్యారేజి ఫోటోగ్రాఫ్‌లు అందించాలిన కోరారు. మేడిగడ్డ అన్నారం బ్యా యరేజిలను తెలంగాణ సాగునీటి అధికారులు, కాంట్రాక్టర్లు ఇతర అధికార అనది .కార భాగస్వామ్యసంస్థ సమక్షంలో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ బ్యారేజిల భుభౌతిక స్థితి గతులు, బ్యారేజి ఎంపిక చేసిన స్థలం,స్ట్రక్చరల్, జియోటెక్నికల్ వంటి అంశాలను చర్చించి అక్కడ వున్న వాస్తవ పరిస్థితులు తనిఖీలు చేసి నివేదికలు పొందుపరుచాల్సి వుంటుంది. అదే విధంగా ప్రాజెక్టు డాటా, డ్రాయింగ్,డిజైన్ నివేదికలు,పరీక్షలు,స్థల తనిఖీ నివేదికలు, బ్యారేజి తనిఖీ నివేదికలు, బ్యారేజి తనిఖీని వేదికలు మూడు బ్యారేజిల డిజైన్, నిర్మాణం,నాణ్యత,పర్యవేక్షణ,నాణ్యత హామిల నివేదికలను పరిశీలించాలి. బ్యారేజిల డిజైన్ రూపకల్పనకు ముఖ్యమైన వరదలు తట్టుకొనే తీరును ముందుగా ల్యాబ్‌లో రూపొందించిన నమూనాలు వాటి పనితీరు పరీక్షలు బ్యారేజిలకు దోహదపడిన భౌతిక నమూనాను అధ్యయనం పరిశీలించాలి. మూడు బ్యారేజిల్లోని సమస్యలను గుర్తించి నష్ట నివారణకు తీసుకోవాల్సిన చర్యలు పరిష్కారాలు వివరించేందుకు ఈ బృందం బుధవారం కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ అధ్యయ నంకోసం మొదటి సారి వస్తున్నది.

భవిష్యత్‌లో మరే ప్రాజెక్టు ఇదే ప్రాజెక్టుకు ఎదురు కాకుండా కూలంకశంగా అధ్యయనం చేయాలని ఎన్‌డిఎస్ సూచించిదని చంద్రశేఖర్ అయ్యార్ వివరించారు. గురువారం శుక్రవారం మేడిగడ్డ అన్నారం సుందిళ్ళ బ్యారేజిసైట్ విజిట్ చేస్తారు. గురువారంరాత్రి రామగుండంలో బసచేస్తారు శనివారం వారు నీటిపారుదలశాఖ అధికారులతో సమావేశమై తిరిగి సాయంత్రం వెళ్ళిపోతారు.

# రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో హైదరాబాద్ యువకుడి మృతి

## కెటిఆర్ విచారం, మాస్కోలోని భారత రాయబార కార్యాలయం స్పందన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి6:** రష్యా-ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న యుద్ధం లో హైదరాబాద్‌కు చెందిన యువకుడు బలైపోయాడు. రష్యా తరఫున పోరాడుతూ మహ్మద్ అఫ్సాన్ అనే వ్యక్తి ప్రాణాలు కోల్పో యారు. ఈ విషయాన్ని అధికారులు బుధవారం వెల్లడించారు. ఉద్యోగం కోసం రష్యాకు వెళ్లి అక్కడి ఏజెన్సీ చేతిలో మోసపోవడంతో బలవంతంగా అక్కడి సైన్యంలో చేరాల్సి రావడం వల్లే ఈ విషాదం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. అఫ్సాన్ సహా ముగ్గురు హైదరాబాద్ యకులు ఉద్యోగాల కోసం రష్యా వెళ్లి ఏజెంట్ల చేతిలో మోసపోయారని, వారిని తిరిగి తీసుకొచ్చేందుకు తగిన ఏర్పాట్లు చేయా లంటూ జనవరిలో హైదరాబాద్ ఎంపీ అస దుద్దీన్ ఓవైసి మాస్కోలోని భారత రాయబార కార్యాలయానికి లేఖ రాశారు. ఈ క్రమంలో రష్యా సైన్యానికి సహాయక సిబ్బందిగా పనిచేస్తున్న 20 నుంచి 30 మంది భారతీయుల్ని స్వదేశానికి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించిన కొద్దిరోజుల్లోనే ఈ విషాదం చోటు చేసుకోవడం గమనార్హం. మరోవైపు ఈ విషాద ఘటనపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ,మాజీ మంత్రి కెటిఆర్ విచారం వ్యక్తం చేశారు. అఫ్సాన్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.అఫ్సాన్ భౌతిక కాయాన్ని భారత్‌కు తరలించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు ఎక్స్ వేదికగా తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం
మిషన్ భగీరథ విభాగం
సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం, MB సర్కిల్: ఆదిలాబాద్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండర్ ప్రకటన నిట్ నం: 14/SE/MB/ADBD/2023-24, తేదీ: 05.03.2024
పనిపేరు: మిషన్ భగీరథ 2023-24 యొక్క స్టేట్ ప్లాన్ O&M గ్రాంట్ క్రింద మొత్తం ECV : 35.24 లక్షలతో బటర్ ఫ్లైవాల్వ్‌ల సరఫరా మరియు ఫిక్సింగ్. టెండరుదారులు టెండర్ షెడ్యూల్స్‌ను 07.03.2024 మ.3.00గం. అపై డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. మరియు చివరి తేదీ: 14.03.2024 మ.3.00గం. తదుపరి అన్ని వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అనగా www.tender.telangana.gov.in వద్ద ఆన్‌లైన్‌పై చూడవచ్చును.
సం/-. సూపరింటెండింగ్ ఇంజనీర్, MB సర్కిల్: ఆదిలాబాద్.
DIPR.No.2916-DP/CL/Advt/1/2023-24 తేదీ: 06.03.2024

BAJAJ FINSERV

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్టీ/ఆర్టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(15-03-24) ఆదిలాబాద్ - ద్వారకా నగర్; PV97SGL6343003, 6401741. ఆర్మూర్ - అంబేడ్కర్ చౌరాస్తా; PB56GOL6061822, 6355292, 6383802, 6390845, 6391476, 6415901, 6426528, 6423473, 6445711, 6461432, 6490996. బాన్స్‌వాడ - బస్ స్టాండ్; P55MSGL6358951, 6434190. భద్రాచలం - ఆర్‌టీసీ బస్ స్టాండ్; PX73SGL6412030, 6472741, 6498577, 6511420. భోధన్ - నాందేడ్ మైన్ రోడ్; P90HSGL6276415, 6273917, 6273603, 6317747, 6325102, 6412876, 6434515, 6462467, 6488231, 6492346. (16-03-24): భోంగీర్ - హైదరాబాద్ రోడ్; P93HSGL6434050. భూపాలపల్లి - మైన్ రోడ్; PZ34SGL6284208, 6283980, 6424319, 6452777, 6478962, 6480154. జనగాం - బాలాజీ నగర్; PZ29GOL6375281, 6452635, 6499575, 6511334. కాగజ్‌నగర్ - పటేల్ రోడ్; 71MGOL6299592, 6300199, 6314218, 6368452, 6426399, 6454424, 6473353, 6481075, 6497917. (18-03-24) కామరెడ్డి - నిజామ్‌సాగర్ రోడ్; P86QGOL6074367, 6286416, 6299620, 6314080, 6335240, 6353142, 6367386, 6374226, 6377752, 6393908, 6412090, 6414107, 6427245, 6426214, 6437889, 6433402, 6448066, 6453184, 6465891, 6461952, 6473668, 6470096, 6479943, 6480561, 6481619, 6493374, 6498852. కరీంనగర్ - సీవీఆర్ఎన్ రోడ్; P565SGL6276516, 6462168. ఖమ్మం - గాంధి చౌక్; PB54GOL6024521, 6093680, 6357794, 6375290, 6377244, 6392668, 6423179, 6436181, 6452274, 6469456, 6489997. ఖమ్మం - జమ్మిబండ రోడ్; P546SGL6155840, 6284152, 6375022, 6385388, 6412965, 6461759, 6470560, 6509661. hకోరుట్ల; PV44SGL6316818, 6313829, 6341324, 6358271, 6384353, 6391124, 6406454, 6509386. కొత్తగూడెం - మధుర బస్తీ; P7B6GOL6106234, 6309177, 6444651, 6499004, 6501655, 6510266. మంచిర్యాల - హైదరాబాద్ రోడ్; P544GOL6285862, 6307940, 6334907, 6404054, 6463478, 6472366, 6509357. మణుగూరు - అశోక్ నగర్; P21QGOL6043776. మెదక్ - టీఐ బ్రాహ్మణ్ స్ట్రీట్; P92HSGL6274981, 6343281, 6425644, 6427739, 6452036, 6499833, 6498101. (20-03-24) మిర్యాలగూడ; P7B7SGL6305081, 6351190, 6386561, 6390819, 6391509, 6415878, 6416031, 6437062, 6481125, 6489198, 6489840, 6490237. నల్గొండ; P558SGL6374350. నిర్మల్ - గంగా కాంప్లెక్; PU60GOL6361478, 6370158, 6403174, 6424752, 6489386, 6489549, 6499365. నిజామాబాద్ - కపిల హోటెల్ రోడ్; PB94SGL6274015, 6282997, 6391915, 6394020, 6414174, 6452463, 6472029, 6491134, 6489708. నిజామాబాద్ - వినాయక్ నగర్; P561SGL6304481, 6432620. (21-03-24) పటన్‌చెరు; PY29GOL5816301, 6181775, 6199737, 6445293, 6482221. సదాశివపేట్ - రాచయ్యా నగర్; P91HGOL6314740, 6375793, 6436318. సహద్‌నగర్ - వెంకటేశ్వర కాలోనీ; P22DGOL5973848, 6285156, 6502141. సంగారెడ్డి; P4D3GOL6295141, 6295196, 6334903, 6404347, 6500730. (22-03-24) గద్వాల్ - రాజీవ్ మార్గ్; P4J7GOL5567366, 5875261, 5924758, 6073159, 6182591, 6304152, 6354630. సతుపల్లి - సూపర్ మార్కెట్; P94HSGL6141522, 6181509, 6276991, 6282229, 6426623, 6481637, 6508783. శంషాబాద్; PY30GOL6107200, 6275765, 6276856, 6323902, 6351454, 6379122, 6378507, 6412433, 6414524, 6479388, 6478981, 6489710. సిద్దిపేట్ - మెదక్ రోడ్; PU57GOL6248807. (23-03-24) గజ్వేల్ - పీడ్చేడ్; P99CGOL6344062, 6359862, 6374035, 6481687, 6508615. గోదావరిఖని - కళ్యాణ్ నగర్; P6W4SGL6317557, 6373875, 6445644. హాలియా - దేవరకొండ మైన్ రోడ్; P96UGOL5785849, 6391426, 6416838, 6423992, 6444341, 6489012. హుస్నాబాద్-అక్కన్నపెట్ చౌరాస్తా; P59MSGL6383543. (25-03-24) ఇబ్రాహింపట్నం; P19WSGL 6322870, 6488739. జగ్త్యాల్ - ధర్మపురి రోడ్; PU61SGL6375684. వనపర్తి - రాజీవ్ చౌక్; PU55GOL6368707. వరంగల్ - కేయూ క్రాస్ రోడ్; P592SGL6158802, 6226395, 6438159, 6489686, 6490371, 6488659. వరంగల్ - స్టేషన్ రోడ్; P04IGOL5790601, 6306519, 6481071. యెల్లందు - బుగ్గవాగు; P20QSGL6304227, 6325368, 6368124, 6390570, 6470966, 6503274.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

# ఎట్టకేలకు గుజరాత్ జెయింట్స్ బోణీ

## 19 పరుగుల తేడాతో ఆర్సీబీ ఓటమి




**న్యూఢిల్లీ:** వరుసగా నాలుగు పరాజయాల తర్వాత గుజరాత్ జెయింట్స్ విజయంతో బోణీ కొట్టింది.రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు జటుప్టతో జరిగిన మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్‌చేసి 199 పరుగుల భారీ స్కోరుచేసిన గుజరాత్‌తర్వాత బౌలింగ్‌లోను చెలరేగిపోయింది. రెండోసీజన్‌లో జరిగిన ఈమ్యాచ్‌లో ఆర్సీబీతో ఢిల్లీ వేదికగా తన దూకుడును చూపించింది. తర్వాత బ్యాటింగ్‌చేపట్టిన ఆర్సీబీ ఎనిమిది వికెట్ల నష్టానికి 180 పరుగులకే కుప్పకూలింది. దీనితో 19 పరుగుల తేడాతో గుజరాత్ జెయింట్స్ గెలిచి తొలి విజయం నమోదుచేసింది. ఆజట్టులో జార్జియా వర్హెమ్ 22 బంతుల్లో 48 పరుగులు సాధించింది. ఆరుఫోర్లు, రెండు సిక్సర్లుతో రిచాఘోష్ 21 బంతుల్లో 30 పరుగులుచేసి పోరాటంచేసారు. కానీ ఛేదించే లక్ష్యం ఎక్కువగా ఉండటంతో కీలక సమయాల్లో వికెట్లు నష్టపోవడం సరైన భాగస్వామ్యాలు నిర్మించుకోలేకపోవడం ఆర్సీబీని దెబ్బతీసాయి. గుజరాత్ బౌలర్లలో ఆష్లే గార్డనర్ రాణించింది. భారీ లక్ష్యఛేదనలో ఆర్సీబీకి ఐదో ఓవర్లోనే తొలిషాక్ తాకింది తనూజా కన్వర్‌వేసిన మూడో ఓవర్‌లో రెండు సిక్సర్లు ఫోర్ కొట్టిన ఆర్సీబీ కెప్టెన్ స్మృతి మంధాన 16 బంతుల్లో 24 పరుగులుచేసింది.రెండుఫోర్లు రెండు సిక్స్‌లు కూడా సాధించింది. అయితే ఆష్లే గార్డనర్ ఆమెను పెవిలియన్‌కు పంపింది. తర్వాత ఓవర్లో 13 బంతులు ఆడి 4 పరుగులేచేసినసబ్బినేని మేఘన రనౌట్ అయింది. ఆర్సీబీ ఇన్నింగ్స్‌లో తొలి స్ట్రాటజీ బ్రేక్ అయినా ఎనిమిది ఓవర్లకు ఆజట్టు రెండు వికెట్ల నష్టానికి 53 పరుగులేచేసింది. 9వ ఓవర్‌వేసిన మేఘనాసింగ్ ఓవర్‌లో 14 పరుగులు రాగా పదో ఓవర్‌లో తొమ్మిది పరుగులే వచ్చాయి. అయితే 11వ ఓవర్‌లో ఆర్సీబీకి మరోషాక్ తగిలింది. 16 బంతులు ఆడి ఒక ఫోర్, రెండు భారీ సిక్సర్లతో 23పరుగులుచేసిన సోఫి డెవిన్‌ను తనూజా కన్వర్ 11వ ఓవర్‌లో తొలి బంతికే క్లీన్‌బౌల్డ్‌చేసింది. ఆ ఓవర్‌తోపాటు షబ్నమ్ షకీల్ వేసిన 12వ ఓవర్‌లో కలిసి 12 పరుగులొచ్చాయి. క్యాథరిన్ బ్రైస్ విసిరిన 14వ ఓవర్‌లో ఆర్సీబీ కీలక బ్యాటర్ ఎల్లీస్‌పెర్రీ 23 బంతుల్లో 24 పరుగులుచేసింది. 15వ ఓ వర్‌లో రిచారెండు వర్హెమ్ ఒకఫోర్ సాధించారు. చివరి ఐదు ఓవర్లలో జట్టు విజయానికి 30 బంతుల్లో 81 పరుగులు అవసరం అయింది. గార్డ్‌నర్ వేసిన 16వ ఓవర్‌లో రెండు ఫోర్లు వచ్చినా రిచాఘోష్ 21 బంతుల్లో 30 పరుగులుచేసింది. కన్వర్ వేసిన 17వ ఓవర్‌లో 13 పరుగులొచ్చాయి. కానీ 18వ ఓవర్‌వేసిన బ్రైస్ తొమ్మిదిపరురగులే ఇచ్చింది. మేఘనాసింగ్ వేసిన 19వ ఓవర్‌లో వర్హెమ్ ఆరు, నాలుగు బాదినా మూడో బాల్‌కు మోలినెక్స్ మూడు పరుగులకే రనౌట్ అయింది. చివరి బంతికి వర్హెమ్ కూడా రనౌట్‌గానే వెనుదిరగడంతో ఆర్సీబీ ఓటమి పాలయింది.

# రేవంత్‌రెడ్డి ప్రజలనే కాదు, కాంగ్రెస్‌ను కూడా మోసగిస్తున్నారు

### 100 రోజుల పాలనలో ఏముందని ప్రజలు ఓటేయాలి?

### మీడియాతో చిట్‌చాట్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, మార్చి6:** సిఎం రేవంత్ వంద రోజుల పాలన చూసి కాంగ్రెస్‌కు ఓటెయ్యండీ అంటున్నారని, కాంగ్రెస్ వంద రోజుల పాలనలో ఏమైందని ప్రశ్నించారు. వంద రోజుల్లో చేస్తామన్న హామీలు అమలు చేస్తేనే ఓటు అడిగే హక్కు ఉంటుందని బిఆర్ఎస్ అగ్రనేత, ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. బుధవారం ఆయన మీడియాతో చిట్‌చాట్ చేశారు. వైట్ పేపర్, బ్లాక్ పేపర్ అంటూ కాషాయ పేపర్‌పై మోడీకి లవ్ లెటర్ రాసిందని, కాంగ్రెస్‌ను కూడా మోసం చేసిందని, రాహుల్ ఆదానిని తిడితే సిఎం రేవంత్ అలైబలై తీసుకున్నారని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. మళ్లీ మోడీయే ప్రధాని అవుతారు అన్నట్లుగా రేవంత్ మాట్లాడారని, రాహుల్ గాంధీయే ప్రధాని అవుతే మోడీ అవసరం ఏముంది నీకు అని ఆయన వ్యాఖ్యానించారు. దేశంలో కాంగ్రెస్ గెలవదని చెప్పకనే చెప్పిందని, రాహుల్‌గాంధీ గుజరాత్ మోడల్ నిరంకుశమైనదని చెబుతున్నారని, ఆ గుజరాత్ మోడల్ కావాలని రేవంత్ అంటున్నారని, రాహుల్,సోనియా ఆశీర్వాదం కంటే మోడీ ఆశీర్వాదం కోసం ఎక్కువ ప్రయాస పడుతున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు.

# ప్రజా పాలనలో సొంతింటి కల సాకారం

### 11న ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం

### ఈ ఏడాది 4.50 లక్షల ఇండ్ల నిర్మాణం లక్ష్యం

### రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త :** హామీలు ఇవ్వడమే కాదు, ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రత్యేకత అని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివా సరెడ్డి అన్నారు. ఈనెల 11న భద్రాచలం రాములోరి సన్నిధిలో ఐదవ గ్యారంటీ ఇందిరమ్మ ఇండ్ల పథకానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టనున్నట్లు వెల్లడించారు. ఈమేరకు బుధవారం తెలంగాణ సచివాలయంలో హౌసింగ్ కార్పొరేషన్ అధికారులతో మంత్రి పొంగులేటి ఇందిరమ్మ ఇండ్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు నిలువ నీడను కల్పించడం ప్రభుత్వాల బాధ్యత అనీ, కానీ, తొమ్మిదిన్నరేళ్లుగా ఈ రాష్ట్రాన్ని పాలించిన గత పాలకులు ఈ విషయాన్ని విస్మరించారని విమర్శించారు. ప్రజల ఆశలను గత ప్రభుత్వం కేవలం తమ అవసరాలకు మాత్రమే వాడుకున్నదని ఆరోపించారు. రాష్ట్ర హౌజింగ్ కార్పొరేషన్, జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పర్యవేక్షిస్తారని వెల్లడించారు. ప్రతీ పేద వాడికి సొంత ఇల్లు అనేది ఒక కల అనీ, ఆ కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చి తీరుతుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల సహాయం అందించడానికి ప్రత్యేక కార్యాచరణను రూపొందించిందని తెలిపారు. తొలి విడతలో భాగంగా సొంత స్థలం కలిగిన వారికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రూ.5 లక్షల చొప్పున మంజూరు చేస్తున్నామనీ, 400 చదరపు అడుగులకు తక్కువ కాకుండా ఇండ్లను నిర్మించాలనీ, హాల్, బెడ్‌రూంతో పాటు వంట గది, బాత్ రూమ్ తప్పనిసరిగా ఉండాలని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన మార్గదర్శకాలను వెంటనే విడుదల చేయడం జరుగుతుందన్నారు.తొలి విడతగా ఈ ఏడాది 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టనున్నామనీ, ప్రతీ నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు.

# భారీ ఆఫర్ అందుకున్న ముద్దుగుమ్మ



టాలీవుడ్ మోస్ట్ హ్యాపెనింగ్ హీరోయిన్స్‌లో మీనాక్షి చౌదరి ఒకరు.. రీసెంట్‌గా సూపర్ స్టార్ మహేష్‌బాబు నటించిన 'గుంటూరు కారం'లో కూడ ఆమె అవకాశం దక్కించుకున్న సంగతి తెలిసిందే.. ఇపుడు ఫైనల్‌గా మీనాక్షిచౌదరి భారీ అందుకుం దనే టాక్ విన్పిస్తోంది.. కోలీవుడ్ బిగ్‌స్టార్ దళపతి విజయ్ సినిమాలో ఆమె నటించే అవకాశం ఉందని అనుకుం టున్నారు. విజయ్ 69వ మూవీ కోసం అభి మానులు వెయిట్ చేస్తున్నారు. ఈ ప్రాజెక్టులో ఆమె నటిస్తుందో లేదో పూర్తి క్లారిటీ రావాల్సి ఉంది..

# త్రిల్లింగ్ రైడ్‌తో శర్వానంద్ తదుపరి చిత్రం



యంగ్ టాలెంటెడ్ హీరో శర్వానంద్ బర్త్‌డే సందర్భంగా సినీ ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.. దీంతోపాటు ఆయన చేస్తున్న , చేయనున్న సినిమాలపై ఓ ఇంట్రెస్టింగ్ అప్‌డేట్స్ ఇస్తున్నారు. ఈచిత్రాల్లో తన 35వ చిత్రం మొదల 'మనమే' అంటూ అనైన్స్ చేశారు.. 36వ చిత్రం మంచి



అడ్వెంచర్ రైడ్‌గా అనౌన్స్ చేశారు. యువ దర్శకుడు అభిలాష్‌రెడ్డి కంకర ఈచిత్రాన్ని తెరకెక్కించనున్నారు.. ఈమేరకుమేకర్స్ ఓ సాలిడ్ పోస్టర్‌తో ఈచిత్రాన్ని రివీల్ చేశారు. ఒక అడ్వెంచర్ బైక్‌తో డర్ట్ ట్రాక్‌పై దూసుకెళ్తున్న శర్వానంద్ పిక్‌తో థ్రిల్ రైడ్‌ను అందించారు.. మరి శర్వా కూడ ఈ చిత్రం పట్ల మంచి ఎగ్జయిటింగ్‌గా ఉన్నారని తెలుస్తోంది.. ఈచిత్రానికి జిబ్రాన్ సంగీతం అందిస్తున్నారు. యూవీ క్రియేషన్స్ నిర్మిస్తోంది.

# అల్లరి నరేష్ 'ఆ ఒక్కటీ అడక్కు' సాంగ్

హీరో అల్లరి నరేష్ తాజా చిత్రం ఆ ఒక్కటీ అడక్కు... మల్లి అంకం దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని చిలకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలక నిర్మిస్తున్నారు. భరత్ లక్ష్మీపతి సహనిర్మాత.. మేకర్స్ మ్యూజిక్ ప్రమోషన్స్‌ను స్టార్ట్ చేశారు.. బుధవారం లీడ్ పెయిర్ అల్లర నరేష్, ఫరియా అబ్దుల్లాపై చిత్రీకరించిన ఫస్ట్‌సింగిల్ ఓహ్ మేడమ్... ను సంగీత



దర్శకుడు థమన్ విడుదల చేశారు.. మనసుని హత్తుకునే మెలోడీ నంబర్స్ స్కోర్ చేయటంలో స్పెషలిస్ట్ అయిన గోపీసుందర్ మంచి మెలోడీ అందించారు. భాస్కరభట్ల సాహిత్యం అందించారు. ఈ జోడీ తెరపై ఫ్రెష్‌గా కన్పించింది.. ఈచిత్రం మార్చి 22న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# సైంధవ్ : టీవీ ప్రీమియర్‌కు సన్నాహాలు

టాలీవుడ్ స్టార్ హీరో విక్టరీ వెంకటేష్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం సైంధవ్.. శైలేష్ కొలను తెరకెక్కించారు.. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల అభిమానం చూరగొంది.. ఈ ఏడాది సంక్రాంతి కానుకగా థియేటర్లలో రిలీజై హిట్ అందుకుంది.. బాక్సాఫీసు వద్ద మంచి



వసూళ్లను కూడా రాబట్టుకుంది.. ఇపుడు ఈసినిమా వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా బుల్లితెర ప్రేక్షకులను అలరించటానికి రెడీ అయ్యింది.. ప్రముఖ టివి ఛానల్ ఈటీవి ఈ సినిమా శాటిలైట్ హక్కులను సొంతం చేసుకుంది. ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు సైంధవ్ ప్రసారం కానుంది.. రుహాని శర్మ, శ్రద్ధాదాస్, ఆండ్రియా జెరేమియా, నవాజుద్దీన్ సిద్ధిఖీ కీలకపాత్రలో నటించారు.. ఈచిత్రానికి సంతోష్ నారాయణన్ సంగీతం అందించారు.

# నీవు నాకు ఎంతో శక్తిని ఇచ్చావు..



ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్, స్నేహాల పెళ్లిరోజు బుధవారం.. సాధారణంగానే భార్య స్నేమపై ఎంతో ప్రేమ కురిపించే బన్నీ నేడు అంతకు మించి అన్నట్టు సోషల్ మీడియా ద్వారా పోస్టను షేర్‌చేసి ఆశ్చర్యపరిచారు.. భార్య స్నేహాపై తనకున్న ప్రేమను మరోమారు ఈపోస్ట్ ద్వారా వెల్లడించారు.. స్నేహాతో ఉన్న ఫొటోను షేర్ చేశారాయన.. హ్యాపీ అనివర్సరీ క్యూటీ.. 13 ఏళ్లు పూర్తయ్యింది. నీతో బంధం కారణంగానే నేను ఇంత సంతోషంగా ఉన్నా ను.. నీవు నాకు ఎంతో శక్తిని ఇచ్చావు.. మనం ఇద్దరం ఇలా మరిన్ని వివాహ వార్షికోత్సవాలు జరుపుకోవాలని కోరుకుం టున్నాను.. అంటూ కామెంట్ పెట్టారు.. కెరీర్ పరంగా చూస్తే అల్లు అర్జున్ ప్రస్తుతం పుష్ప2 షూటింగ్‌లో ఉన్నారు. ఎంత బిజీగా ఉన్నా కూడా ఈ పత్యేక రోజును స్నేహాతో బన్నీ గడుపుతూ ఉంటారు.





# ఓటిటి రిలీజ్ డేట్ ఫిక్స్



కోలీవుడ్ విడుదలైన డిఫరెంట్‌చిత్రాల్లో రజనీకాంత్'లాల్ సలాం' ఒకటి.. ఈచిత్రంలో యంగ్ హీరో విష్ణు విశాల్, నటుడు శ్రీకాంత్ నటించారు. సూపర్‌స్టార్ రజనీకాంత్ ముఖ్యఅతిథిగా సినిమా అంతా అలరించారు. ఈచిత్రం తెలుగు, తమిళ్‌లో విడుదలైంది. ఇపుడు ఈచిత్రాన్ని దిగ్గజ స్ట్రీమింగ్ సంస్థ నెట్‌ఫ్లిక్స్ కొనుగోలు చేసిందని టాక్.. దీని ప్రకారం ఈచిత్రం నెట్‌ఫ్లిక్స్‌లో మార్చి 9న వచ్చే అవకాశం ఉందని అంటున్నారు.. దీనిపై అధికారిక క్లారిటీ రావాల్సి ఉంది.. ఈచిత్రానికి రజనీకాంత్‌కుమారెర్త ఐశ్వర్య రజనీకాంత్ దర్శకత్వం వహించారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందించారు. లైకాప్రొడక్షన్స్ నిర్మించింది.

# ఓటిటి స్ట్రీమింగ్‌కు 'భ్రమయుగం' రెడీ

మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి హీరోగా నటించిన తాజా చిత్రం భ్రమయుగం... థియేటర్లలోకి వచ్చి ప్రేక్షకులను ఆకట్టుకుంది.. ఈచిత్రానికి రాహుల్ సదాశివన్ దర్శకత్వం వహించారు.. అభిమానులకు ఈచిత్రం మంచి ట్రీట్ ఇచ్చింది.. మలయాళంలో మంచి హిట్‌గా నిలిచింది.. ఇపు డు ఓటిటి రిలీజ్‌కు సిద్ధమైంది.. ఈసినిమా స్ట్రీమింగ్ హక్కులను సోనీలివ్ సొంతం చేసుకుంది.. ఇపుడు అధికారికంగా ఈ చిత్రం ఓటిటి రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేశారు.. మార్చి 15న మలయాళం సహా, తెలుగు, తమిళ భాషల్లో రానున్నట్టు కన్ఫర్మ్‌చేశారు.. క్రిస్టో జూనియర్ సంగీతం అందించారు.. వైనాట్ స్టూడియోస్, నైట్‌షిఫ్ట్ స్టూడియోస్ ఎల్ఎల్‌పి సంయుక్తంగా నిర్మించాయి.



# 'కల్కి 2898 ఎడి' స్పెషల్ ట్రీట్!

పాన్‌ఇండియా స్టార్ హీరో ప్రభాస్ హీరోగా, దర్శకుడు నాగ్ అశ్వేష్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పాన్‌వరల్డ్ మూవీ 'కల్కి 2898 ఎడి' ఈచిత్రంపై భారీ అంచనాలు నెలకొన్న సంగతి తెలిసిందే.. ఈచిత్రం కోసం అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రం షైట్ ఇపుడు చివరి దశకు చేరుకుంది.. ఈనెల లోనే సినిమా ప్రమోషన్స్‌ను స్టార్ట్ చేయబోతున్నారు. తాజా అప్‌డేట్ ప్రకారం మహాశివరాత్రి కానుకగా ప్రమోషన్స్ స్టార్ట్ కానున్నాయని తెలిసింది.. కమల్ హాసన్, అమితాబ్‌బచ్చన్, దీపికాపడుకొనే, దిశా పటానీ తదితర స్టార్లు ఇందులో నటిస్తున్న ఈచిత్రానికి సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు వైజయంతీమూవీస్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది.




# కన్ఫర్మ్.. 'చరణ్16' లో జాన్వీ

గ్లోబల్ మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ హీరోగా, దర్శకుడు శంకర్‌తో భారీ చిత్రం 'గేమ్ ఛేంజర్' చేస్తున్న సంగతి తెలిసిందే.. ఈ సినిమా శంకర్‌కు , చరణ్‌కు 15వ సినిమా.. దీని తర్వాత చరణ్ దర్శకుడు బుచ్చిబాబు సానాతో మరో చిత్రం చేయబోతున్నారు.. ఈసినిమాపై కూడా మేకర్స్ చాలా నమ్మకంతో ఉన్నారు. ఇపుడు ఈచిత్రం నుంచి అధికారిక ప్రకటన వచ్చింది.. చరణ్ 16లో హీరో యిన్‌గా జాన్వీకపూర్‌ను కన్ఫర్మ్ చేశారు. కాగా బుధవారం జాన్వీ పుట్టిన రోజు సందర్భంగా ఈ అనౌన్స్‌మెంట్ చేశారు. ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. వృద్ధి సినిమాస్, మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్నాయి.




# ఎన్టీఆర్ 'దేవర' నుంచి జాన్వీలుక్

యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా ప్రముఖ దర్శకుడు కొరటాల శివ కాంబినేషన్‌లో తెరకెక్కు తున్న పాన్‌ఇండియా చిత్రం 'దేవర'.. భారీ అంచనాల మధ్య షూటింగ్ పూర్తిచేసుకుం టోంది. ఈచిత్రంలో ఎన్టీఆర్ సరసన బాలీవుడ్ నటి జాన్వీకపూర్ హీరో యిన్‌గా నటిస్తోంది... బుధవారం జాన్వీ పుట్టినరోజు సందర్భంగా ఓ పోస్టర్‌ను అభిమానుల కోసం విడుదల చేశారు. ఇది వరకే వచ్చిన ఫస్ట్‌లుక్ జాన్వీ చాలా సింపుల్‌గా కన్పించగా, తాజాగా విడుదలైన పోస్టర్‌లో కొంచెం డిఫరెంట్ ఉంది.. మంచి ఫెస్టివ్ మోడ్‌లో జాన్వీ కన్పిస్తోంది. ఈచిత్రంలో జాన్వీ తంగం అనే అమ్మాయిగా కన్పించనుంది. ఈచిత్రానికి అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ సంయుక్తగా నిర్మిస్తున్నాయి.




# శర్వానంద్ మూవీ టైటిల్ 'మనమే'

ప్రామిసింగ్ హీరో శర్వానంద్ తన 35వ చిత్రాన్ని టాలెంటెడ్ దర్శకుడు శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో చేస్తున్నారు. టీజీ విశ్వప్రసాద్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో శర్వానంద్ పూర్తిగా కత్త లుక్‌లో అలరించనున్నారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాత..



కృతి ప్రసాద్, ఫణి వర్మ ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు శర్వానంద్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం టైటిల్, ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ఏడిద రాజా ఈచిత్రానికి అసోసియేట్ నిర్మాత.. ఈచిత్రానికి మనమే అనే ఆహ్లాదకరమైన టైటిల్‌ను లాక్ చేశారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ఫస్ట్‌లుక్ ఆకుట్టుకుంది.. లండన్ నేపథ్యంలో ఈచిత్రం సాగుతుందని తెలిసింది.

# 'బుల్లెట్' ప్రీరిలీజ్ ఈవెంట్

శ్రీ బండి సదానంద్, మెమరీ మేకర్స్ సోమిశెట్టి హరికృష్ణ సమర్పణలో తుమ్మూరు కోట ఫిలిం సర్క్యూట్ బ్యానర్‌పై నిర్మించినచిత్రం బుల్లెట్... చౌడప్ప దర్శకత్వం వహించారు. ఈచిత్రంలో హీరో రవి వర్మ, సంజనా సింగ్, ఆలోక్ జైన్, మనీషా దేవ్, జీవ, విజయ రంగరాజు, సంధ్యశ్రీ, నర్సింగ్‌యాదవ్, జబర్దస్‌నత అప్పారావు ప్రధాన పాత్రలు పోషించారు. మార్చి 8న ఈచిత్రం విడుదల కానుంది. ఈసందర్భంగా యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ప్రసాద్ ల్యాబ్స్‌లో నిర్వహించింది. ముఖ్యఅతిథులుగా మెగా ప్రొడ్యూసర్ ఏఎం రత్నం, దర్శకుడు వి.సముద్ర తదితరులు పాల్గొన్నారు. ఏఎం రత్నం మాట్లాడుతూ, ఈసినిమా టైటిల్‌కు తగ్గట్టే ఆరడుగుల బుల్లెట్‌ను ఇందులో హీరోగా సెలక్ట్ చేశారని, ప్రతిసినిమాకు ప్రీరిలీజ్ చాలా ఇంపార్టెంట్ అన్నారు. ఈసినిమా విజయం సాధించి అందరికీ మంచి పేరు రావాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.. దర్శకుడు వి. సముద్ర మాట్లాడుతూ, ఈచిత్రం పెద్ద విజయంసాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో శ్రీచక్ర ఎండి హరినాథ్, హీరో రవివర్మ, చిత్ర దర్శకుడు చౌడప్ప, బండి సదానంద్, సహనిర్మాత గోపాల్ తదితరులు మాట్లాడారు.



# సాంకేతికతతో దూసుకుపోతూ.. బిజినెస్‌లో రాణిస్తూ..

మనిషి చేసే పనిని మెషీన్లు చేయడమే కృత్రిమ మేధ. ఇప్పటికే చాలా రంగాల్లో అడుగుపెట్టిన ఈ సాంకేతికత ఎన్నో పనుల్ని ఆటోమేషన్ చేసేస్తోంది. ఇక ఇదే సాంకేతికతను వినియోగించుకుంటూ కొత్త వ్యాపారాలకు తెరతీస్తున్నారు కొందరు మహిళలు. కృత్రిమ మేధను నలుగురికీ పంచుతూ.. ఈ సాంకేతికతో కలిసి పనిచేసేలా నేటి యువతను సంసిద్ధం చేస్తున్నారు మరికొందరు అతివలు. మరి, నేటి సాంకేతిక రంగంలో ఎఐతో సరికొత్త ఒరవడి సృష్టిస్తోన్న అలాంటి కొందరు మహిళా టెకీల గురించి తెలుసుకుందాం.

**టెక్స్ట్‌ని వీడియోగా మార్చే 'క్రూప్'!** సినిమాలు, సీరియల్స్ ఇతర వినోద కార్యక్రమాల్ని ఒక భాష నుంచి మరో భాషలోకి డబ్బింగ్ చేయడం తెలిసిందే!అయితే ఈ క్రమంలో కొన్ని డైలాగ్స్, పాటలు లిప్ సింక్ కాకపోవడం మనం గమనిస్తుంటాం. మరి, మనమైతే కనీసం మన మాతృభాషలో డైలాగ్స్ వినైనా అర్థం చేసుకోగలుగుతాం. అదే బధిరుల విషయానికొస్తే.. కచ్చితత్వంతో కూడిన లిప్ సింక్ వీడియో అయితేనే వాళ్లు అర్థం చేసుకోగలుగుతారు. లిప్ సింక్‌కు సంబంధించిన ఈ లోపాన్ని కృత్రిమ మేధతో పూడ్చా లనుకుంది డాక్టర్ జ్యోతి జోషి. ఈ ఆలోచనతోనే ఓ డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను అభివృద్ధి చేసిందామె. ఈ వేదికగా తెరపై కదిలే బొమ్మల పెదాల కదలికల్ని బట్టి కచ్చి తత్వంతో కూడిన లిప్ సింక్ వీడియోలు రూపొందించడంతో పాటు మరికొన్ని సేవల్నిసైతం అందిస్తోందామె. ఇందులో భాగంగా..వినియోగదారులు తమ అవసరాల్ని



బట్టి వ్యక్తిగత వీడియోలు రూపొందించుకోవచ్చు. ఇక సంస్థలు తమ ఉత్పత్తుల్ని మార్కెటింగ్ చేసుకోవడానికి తగిన ట్యుటోరియల్ వీడియోలు సైతం రూపొందించుకోవచ్చు. ఇక చిన్నారులకు ఆయా పాఠాల్ని బోధించే వీడియోల్ని క్రియేట్ చేసుకోవడంతోపాటు.. డిజిటల్ న్యూస్ యాంకర్ సేవల్ని సైతం అందిస్తోందామె. కేవలం టెక్స్ట్, ఆడియోను ఇన్‌ఫుట్‌గా అందిస్తే చాలు. తమ వద్ద ఉన్న 50కి పైగా విభిన్న అవతార్‌ల సమాయంతో, దాదాపు ప్రపంచవ్యాప్తంగా ఉన్న 25 భాషలకుపైగా నాణ్యమైన వీడియోలు రూపొందించుకోవచ్చని చెబుతోందామె. అంతేకాదు. డిప్‌ఫేక్ వీడియోల్ని పసిగట్టేందుకు తన ప్లాట్‌ఫామ్ ద్వారా ఓ ఆన్‌లైన్ డిప్‌ఫేక్ డిటెక్టర్‌ని కూడా అందుబాటులో ఉంచింది జ్యోతి. ఆస్ట్రేలియాలోని క్యాన్‌బెర్రా యూనివర్సిటీలో కంప్యూటర్ విజన్–స్పీచ్ అనాలిసిస్ విభాగంలో పిహెచ్‌డి పూర్తిచేసిన ఆమె..గతంలో పలు యూనివర్సిటీల్లో మానసిక ఆరోగ్య విశ్లేషకురాలిగానూ పనిచేసింది.

### క్రీడా నైపుణ్యాల్ని విశ్లేషించేలా.. !



ఏ రంగంలోనైనా మన పనితీరును, నైపుణ్యాల్ని విశ్లేషించుకుంటూ.. వెనకబడిన అంశాలపై దృష్టి సారించినప్పుడే సక్సెసవుతాం. క్రీడా రంగానికి ఇది వర్తిస్తుంది. ఈ క్రమంలోనే క్రీడాకారులు ఎప్పటికప్పుడు తమ క్రీడా నైపుణ్యాల్ని విశ్లేషించుకుంటూ, మెరుగుపరుచుకోవాల్సిన అంశాల్ని గుర్తించి.. తగిన శిక్షణ తీసుకునేలా ప్రోత్సహించేందుకు 'స్టూపా స్పోర్ట్స్ అనలిటిక్స్' పేరుతో ఓ సంస్థను ప్రారంభించింది డిల్లీకి చెందిన మేఘా గంభీర్. ప్రస్తుతం ఈ వేదికగా టేబుల్ టెన్నిస్ క్రీడాకారులు తమ క్రీడా నైపుణ్యాల్ని అభివృద్ధి చేసుకునేందుకు కృత్రిమ మేధ సహాయంతో వారి కోసం కొన్ని ఉత్పత్తుల్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. అందులో ఒకటి యాప్. క్రీడాకారులు తమ మ్యాచుల్ని ఈ యాప్‌లో అప్‌లోడ్ చేసుకొని.. తమ ఆట తీరుని విశ్లేషించుకోవచ్చు. ఈ క్రమంలోనే తాము ఇంకా మెరుగు పరుచుకోవాల్సిన అంశాలేంటో కూడా ఫీడ్‌బ్యాక్ పొందచ్చు. తద్వారా ఆయ అంశాలపై దృష్టి సారించచ్చు. మరోవైపు 'స్టూపా ఈవెంట్స్' పేరుతో పలు జాతీయ, అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ ఫెడరేషన్స్‌తో మమేకమైన మేఘ. వాళ్లు నిర్వహించే రోజువారీ ఈవెంట్స్‌ని మేనేజ్‌చేసే బాధ్యత తీసుకుంది. అలాగే తమ ఎఐ ప్లాట్‌ఫామ్ వేదికగా ఆటలకు సంబంధించిన ప్రత్యక్ష ప్రసారాలు నిర్వహించే బాధ్యతనూ నిర్వర్తిస్తోందామె. ప్రస్తుతం టిఇ క్రీడకే పరిమితమైన తన టెక్నాలజీని భవిష్యత్తులో బ్యాడ్మింటన్, స్క్వాష్, లాన్ టెన్నిస్.. వంటి క్రీడకే పరిమితమైన తన టెక్నాలజీని భవిష్యత్తులో బ్యాడ్మింటన్, స్క్వాష్, లాన్ క్రీడలకూ విస్తరించనున్నట్లు చెబుతోందామె. పంజాబ్ టెక్నికల్ యూనివర్సిటీ' నుంచి ఎంసిఎ పూర్తిచేసిన ఈ స్పోర్ట్స్ లవర్.. గతంలో కొన్నేళ్ల పాటు పలు ప్రముఖ ఐటి కంపెనీల్లో పనిచేసింది.



**ఏఐ నైపుణ్యాల్ని పంచుతూ...** భవిష్యత్తంతా ఏఐతోనే ముడిపడి ఉంది. అందుకే ఎదిగే పిల్లల్ని కృత్రిమ మేధ, మెషీన్ లెర్నింగ్ వంటి సాంకేతికతల్లో నిష్ణాతుల్ని చేయడం చాలా ముఖ్యం. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొనే ఒక సంస్థను ప్రారంభించింది. చెన్నైకి చెందిన సూర్య ప్రభ గ్రామీణ ప్రాంతాల్లో అందించడం ఈ సంస్థ లక్ష్యం. ఈ క్రమం లోనే గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన సదస్సులు, వర్క్ షాప్స్ వంటివి నిర్వహించడంతోపాటు ఆన్‌లైన్ వేదిక గానూ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ ఆయా నైపుణానయల్ని వారికి నేర్పిస్తోందామె. కొడైకెనాల్‌లోని మదర్ థెరిసా మహిళా విశ్వవిద్యాలయం నుంచి మైక్రో బయాలజీలో డిగ్రీ పూర్తిచేసి ప్రభ. క్రియేటివ్ నరగాఫిక్ డిజైర్‌గా కొన్నేళ్లపాటు పనిచేసింది. ఆపై కృత్రిమ మేధ, మెషీన్ లెర్నింగ్ వంటి సాంకేతికతలపై పట్టు పెంచుకొని ఈ తరం పిల్లల్ని ఈ దిశగా ప్రోత్సహిస్తోంది. వారి బంగారు భవితకు బాటలు వేస్తోంది.

## చేతులు కాలవిక !



కూర, చారు లాంటివి ఏం చేస్తున్నా.. మధ్య మధ్యలో కలియతిప్పడం తప్పనిసరి. లేదంటే అడుగంటుతుంది. అలా కలియబెట్టడానికి మూత తీసినప్పుడు.. దాన్ని మరో పాత్ర మీద పెడితే జిడ్డు అంటుతుంది. మరో చేత్తో పట్టుకుందామంటే సౌఖ్యంగా ఉండదు. ఈ ఇబ్బందిని తొలగించడానికి వచ్చిందే మల్టీ ఫంక్షనల్ లిడ్ హోల్డర్. ఈ స్టాండ్‌లో మూత, గరిటె రెండూ పెట్టేయొచ్చు. బాగుంది కదూ.. నచ్చితే మీరూ కొనుక్కోండి.

# ఇస్రోలో మహిళల పాత్ర కీలకం

**ఆదిత్య–ఎల్1, చంద్రయాన్–3.. మహిళలు కీలకంగా ఉన్న ప్రయోగాలివి. అమ్మాయిలకు లెక్కలు రావు. సైన్స్ తెలియదు. అన్న వాళ్లకి చెంపపెట్టులాంటి సమాధానం ఈ ప్రాజెక్ట్‌లు. అంతమాత్రాన మనమంతా సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్ రంగాల్లో దూసుకుపోతున్నామా?**

15 ఏళ్లకే పెళ్లి.. ఇంకా ఆ పెళ్లి ముచ్చట్లు మాట్లాడుకుంటూ ఉండగానే బాలవితంతువు అయిందామె. తీరని ఆ బాధ నుంచి బయటపడేందుకు ధైర్యం చేసి ఆ అమ్మాయి వేసిన అడుగే.. మన దేశానికి తొలి మహిళా ఇంజినీర్‌ని అందించింది. ఆమె ఎవరో కాదు. మన తెలుగింటి ఆడపడుచు అయ్యాలసోమయాజుల లలిత. ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ చేసి దేశానికి ఆమె చేసిన సేవ తక్కువేం కాదు. ప్రతిష్ఠాత్మక బాక్రానంగల్ ప్రాజెక్ట్ డిజైన్‌లో ఆమె పాత్ర కీలకం. అలా 1944లో అమ్మాయిలు ఇంజినీరింగ్‌లో తొలిసారి అడుగుపెట్టిన నాటికీ.. ఇప్పటికీ సైన్స్, టెక్నాలజీ రంగాల్లో వచ్చిన మార్పులని గమనిద్దాం.

**.ఇస్రో నుంచి ఆర్థిక సేవల వరకూ..**

మొన్నటి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో.. చంద్రయాన్–3లో పాల్గొన్న ఎనిమిది మంది మహిళా శాస్త్రవేత్తలతో పాటు ఇస్రోలో పనిచేస్తున్న 220 మంది మహిళల్ని ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఇస్రోలో సుదీర్ఘకాలం పనిచేసి పది ఉపగ్రహాలను రూపొందించి.. ప్రస్తుతం ఓషన్ శాట్‌కోసం పనిచేస్తున్న తేన్‌మొళి సెల్వి, కల్పనా కాళహస్తి వంటివారు ఈ బృందంలో ఉన్నారు. ఇది సైన్స్‌లో మహిళలు సాధించిన అభివృద్ధికి ఒక ఉదాహరణ. మరోపక్క.. సైఐటీ కాన్పూర్ విద్యార్థిని సోనమ్ శ్రీవాత్సవ స్థాపించిన రైట్ రిసెర్చ్ దేశంలోని బడా వ్యాపారులకు ఏఐ సాయంతో పెట్టుబడులను విశ్లేషణ చేస్తోంది. ఈ సంస్థని పాతికమంది అమ్మాయిలు నాయకత్వం హోదాల్లో ఉండి నడిపిస్తున్నారు. అమ్మాయిలకి లెక్కలు రావు. ఇక వాళ్లకి పెట్టుబడుల గురించి ఏం తెలుస్తాయ్? అనే వారికి ఇదో జవాబు. రైట్ సంస్థ మాత్రమే కాదు ప్రపంచవ్యాప్తంగా ఫైనాన్స్, టెక్నాలజీ రంగాల్లో సేవలు అందిస్తున్న ఫైసెర్వ్, నాట్‌వెస్ట్ గ్రూప్, వేఫెయిర్, ఇన్‌టూఇట్, జెపిమోర్గాన్ ఛేజ్‌లు తమ సంస్థల్లో మహిళలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాయి. తమిళనాడులోని ఓలా ఎలక్ట్రికల్స్ 3,000 మంది మహిళలకు ఉద్యోగావకాశాలు ఇచ్చింది. మరో పదివేలమందికి ఇవ్వడానికి సిద్ధమవుతోంది. టాటామోటార్స్‌లో 6000 మంది మహిళా టెక్నీషియన్లు ఉన్నారు. ఈ సంస్థ

**అంతర్జాతీయ మహిళా వారోత్సవాల సందర్భంగా..**

పుణెలో ఆల్ విమెన్ టీమ్‌తో కార్లని తయారుచేస్తోంది. అమెజాన్ ఇండియా కూడా ఈ దిశగా అడుగులు వేసి మహిళా ప్రాధాన్యం పెంచుతోంది. మరైతే అంతా బాగానే ఉంది కదా! అమ్మాయిలకు ఈ రంగంలో ఎదురేలేదు అనుకొంటే పొరపాటు.

**నాణేనికి మరోవైపు...**

సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథ్స్‌లని కలిపి స్టెమ్ రంగాలని పిలుస్తున్నారు.

2023 గ్లోబల్ జెండర్ రిపోర్ట్ ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా స్టెమ్ రంగాల్లో రాణించలేరనే ఒక రకం సంప్రదాయ భావన. టెక్నాలజీ, ఇంజినీరింగ్, లెక్కలు.. ఇవి ఆడపిల్లల బుర్రలకు ఎక్కవులే అనే చిన్న చూపే 'స్టెమ్ గ్యాప్' అంతకంతకూ పెరగడానికి కారణం అయ్యింది. దాంతోపాటు సివియర్ ఇంపోస్టర్ సిండ్రోమ్ అనే సమస్య అమ్మాయిల్లోనే ఎక్కవట. అంటే అమ్మో రిస్క్ నిర్ణయాలు నేను తీసుకోలేనేమో అనే భయంతో వెనక్కి తగ్గడం ఈ సమస్య లక్షణం. సవాళ్లని ప్రేమించడం మొదలు పెడితే ఆడవాళ్లు ఐటి, టెక్ రంగాల్లో దూసుకుపోవడం తేలికే అంటారు ఫైసెర్వ్‌లో వైస్ ప్రెసిడెంట్ హోదాలో ఉన్న ఉమా రుద్రాన్. మన ఆలోచనల్లో మార్పు రావాలే కానీ రాకెట్ సైన్స్ కూడా తేలికే. అది నిరూపించడానికే 750 మంది నగ్రామీణ బాలికలతో అజాదీశాట్ ఉపగ్రహాన్ని రూపొందించామని అంటారు. స్పేస్ కిడ్జ్ ఏరోస్పేస్ స్టార్టప్‌ను నడుపుతున్న శ్రీమతి కేశన్. ప్రపంచాన్ని ఏఐ శాసిస్తోంది. ప్రపంచ జనాభాలో సగం ఉన్న మనం.. ఏఐ అభివృద్ధిలో లేకపోతే ఎలా అంటారు గ్లోబల్ చీఫ్ ప్రైవసీ, ఎఐ గవర్నెన్స్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఇవానా బార్టోలెట్టీ. ఈ దిశగా అమ్మాయిలను ప్రోత్సహించేందుకు మొదలైన అమెజాన్ ఫ్యూచర్ ఇంజినీరింగ్ స్కాలర్‌షిప్స్ వంటి వాటివల్ల 2030 నాటికల్లా స్టెమ్ రంగాల్లో అమ్మాయిలు 30 శాతానికి పెరగొచ్చు అనేది మనం సంతోషించదగ్గ వార్త.




**ప్రసూతి ప్రయోజనాల హక్కు.....**

మెటర్నిటీ జెనిఫిట్ యాక్ట్–1961 పదిమందికి మించి ఉద్యోగులున్న ప్రతి సంస్థలోనూ ఇది అమలవుతుంది. 2017 వరకూ పన్నెండు వారాల ప్రసూతి సెలవుల్ని తీసుకునే వీలుండేది. ఆ ఏడాది జరిగిన సవరణల అనంతరం అది 26 వారాలకు పెరిగింది. అంతేకాదు, ఏ సంస్థా గర్భిణిని ఉద్యోగం నుంచి ఉన్నపళంగా తీసేయాడదు.అలా చేస్తే గరిష్ఠంగా మూడేళ్ల వరకూ జైలు శిక్ష పడే అవకాశం ఉంది. అంతేకాదు, పిల్లల్ని దత్తత తీసుకున్న తల్లులకు కూడా 12 వారాల ప్రసూతి సెలవులు పొందే వెసులుబాటు ఉంది.

**మనలోని శక్తిసామర్థ్యాలు, ఓపిక, త్యాగనిరతి లాంటి ఎన్నో అంశాలకు గుర్తుగా నిర్వహించేదే మహిళా దినోత్సవం.**

అదే చెబుతూ బోలెడు విషెస్, బహుమతులు అందుకుంటాం కూడా! మీకు మీరూ గిఫ్ట్ ఇచ్చుకోండి. అందుకు సాయపడేవే ఇవి ! శరీరం, మనసు తిరిగి శక్తిని పుంజుకవోలంటే పర్యటనలను మించింది ఏముంటుంది చెప్పండి. పైగా కొత్త విషయాలనూ తెలుసుకోవచ్చు. ఇదే ఆలోచించనట్లుంది ప్రభుత్వం. అందుకే కొన్ని పురాతన కట్టడాలను ఉచితంగా సందర్శించే అవకాశం కల్పిస్తోంది. ఢిల్లీలోని ఎర్రకోట తెలుసుగా? లాల్ కిలా.. రెడ్‌ఫోర్ట్‌గానూ సుపరిచితమైన ఈ కట్టడం యునెస్కో గుర్తింపునీ పొందింది. ఈ కోటను మహిళా దినోత్సవం నాడు దేశ, విదేశీ ఆడవాళ్లెవ్వరైనా ఉచితంగా సందర్శించొచ్చు. ముంతాజ్‌పై

# ఉచితాలు..రాయితీలు..



ప్రేమకు గుర్తుగా షాజహాన్ నిర్మించిన తాజ్‌మహల్ కూడా ఈ జాబితాలో ఉంది. ఆగ్రాలోని ఈ ప్రేమ చిహ్నాన్ని ఓసారి సందర్శించేయండి శతాబ్దాల చరిత్రను నెమరేసుకోవాలనుకుంటే 13 వ శతాబ్దంలో నిర్మించిన కుతుబ్‌మినార్ దగ్గరికి వెళ్లొచ్చు. యునెస్కో గుర్తింపు పొందిన ఈ వారసత్వ సంపద కూడా మనకు ఉచిత ఆహ్వానమిస్తోంది. ఇంకా.. భారత్ ఇస్లామిక్ ఆర్కిటెక్చర్‌నూ ఆస్వాదించొచ్చు.

**ఆటలాడదామా? ...**

చివరిసారిగా ఎప్పుడు ఆడారు? హైస్కూలు స్థాయికి రాగానే చదువుపై దృష్టిపెట్టాలంటూ ఆటలకు దూరమవుతాం. కాలేజీలోనైనా ఆఫీసులోనైరా అడపాదడపానే. పిల్లలు పుట్టాక వాళ్లతో సరదా ఆటలాడినా తరవాత అవి మనకు సరిపడవనుకుంటాం. ఎంతసేపూ ఇల్లు, పని అంటూ కూర్చొంటే బోరుకొట్టదూ? సరదాగా బయటికి వెళ్లండి. చిన్న పిల్లలుగా మారి ఆటలాడేయండి అంటూన్నరు కొన్ని సంస్థలు. మిమెన్స్ డే రోజు వండర్‌లా ఒకటి కొంటే మరొకటి ఉచితం అంటోంటే.. రామోజీఫిల్మ్ సిటీ ఈ నెలంతా ఉత్సవాలు నిర్వహిస్తోంది. టాలెంట్ హంట్, రెడ్ కార్పెట్ వెల్‌కట్, ఫ్యాషన్ షో వంటి ప్రోగ్రాములే కాదు. రెండు టిక్కెలపై రూ 500 తగ్గింపునీ ఇస్తోంది. డే అవుట్స్, నెట్ వాక్స్ అంటూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంస్థలూ బోలెడు. కాస్త ఓపికగా చుట్టూ చూడాలంగే!

**మనల్నీ పట్టించుకుందాం...**

ఇంట్లో ఎవరికి చిన్న అనారోగ్యమొచ్చినా గిలగిల్లాడిపోతాం. మన విషయానికొచ్చేసరికి చిన్నదేలే అని వదిలేస్తాం. కుటుంబమంతా ఆధారపడేది మనమీదే! అలాంటి మన ఆరోగ్యాన్నే నిర్లక్ష్యం చేస్తే ఎలా? 30 దాటాక ఏటా ఒక్కసారైనా పూర్తి బాడీ చెకప్ చేయించుకోవాలి అంటారు నిపుణులు. ఈ ఏడాది నుంచిమొదలు పెట్టేద్దామా? మెట్రోపొలిస్ హెల్త్‌కేర్ కాంటినెంటల్ హాస్పిటల్ సహా ఎన్నో ప్రముఖ ఆసుపత్రులు ప్రత్యేక ప్యాకేజీలను ప్రకటిస్తాయి. వాటిని వినియోగించుకొంటే సరి. ఎవరి ఇంటికైనా వెళుతున్నా, ఆత్మీయుల ప్రత్యేక సందర్భమైదైనా ఏమిద్దాం అని ఆలోచిస్తాం కదా! మీకు మీరు ఎప్పుడైనా బహుమతి ఇచ్చుకున్నారా? ఇప్పుడు ఇచ్చుకోండి. దుస్తుల దగ్గర నుంచి యాక్సెసరీలు, బ్యాగులు, వాచ్‌లు, నచ్చిన పరికరాలు.. ఇలా అన్నింటిపై అమెజాన్, ఫ్లిప్‌కార్ట్,బిబా వంటి ఎన్నో సంస్థలు 50–80% వరకు ఆఫర్లు ప్రకటించాయి. ఇంతలోనే కొనుక్కోవాలన్న నిబంధన పెట్టుకుంటే బడ్జెట్ దాటుతుందన్న బెంగా ఉండదు. మనసుకి సంతృప్తి.

# యుద్ధనేలలో.. చిగురించిన ఆశ

బాంబుల మోతలు.. తుపాకీ గుళ్ల చప్పుళ్లు. నిత్యం యుద్ధమేఘాలు అలుముకొన్న సిరియా వంటి చోట్ల 'సమానత్వం'. స్త్రీల హక్కులు అనే మాటల్ని వినగలమా?కానీ జిన్వార్‌లో వినబడతాయి. అది దగాపడ్డ మహిళలంతా కలిసి ఏర్పాటు చేసుకున్న ఒక ఊరు. 50 భవంతులున్న ఈ ఊళ్లో.. గృహహింసకు గురైన వాళ్లు,చావు అంచుల వరకూ వెళ్లిన వాళ్లూ, యుద్ధంలో భర్తల్ని కోల్పోయిన వాళ్లూ ఉంటారు. ఇక్కడ పిల్లల కోసం స్కూలు,స్త్రీల హక్కుల్ని అధ్యయనం చేసేందుకు వీలుగా ఒకలైబ్రరీ, బేకరీ, ఆరోగ్య కేంద్రం ఉంటాయి. అన్నింటికీ



మించి జిన్వార్ అకాడమీ గురించి చెప్పుకోవాలి. ఈ అకాడమీలో మహిళలు ఒకరికి తెలిసిన విద్యను మరొకరికి నేర్పుతారు. ముఖ్యంగా స్థానికంగా లభించే మొక్కల నుంచి ఆర్గానిక్ కాస్టెటిక్స్, ఔషధాల తయారీని, ఇక్కడ నేర్పిసానతరు ఆంక్షల మధ్యన నలిగిపోతున్న ఇతర ఆడవాళ్లూ ఔషధాల తయారీని ఇక్కడ నేర్పిస్తారు. ఆంక్షల మధ్యన నలిగిపోతున్న ఇతర ఆడవాళ్లూ తమ నుంచి స్ఫూర్తి పొందాలనుకుంటున్నారు జిన్వార్ మహిళలు.

# ఆకు పసరుతో పిల్లలు పుట్టరు



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

**ప్రశ్న:** నాకు పెళ్లయి ఐదేళ్లయింది. పిల్లలు పుట్టలేదు. నా భర్తలో ఉన్న లోపం నాకు శాపం అయ్యింది. మా అత్తమామలు కొడుకుని వెనకేసుకుని వస్తున్నారు. ఆయననకు సరైన వైద్య చికిత్సలు చేయకుండా ఆకు పసరులు తాగిస్తున్నారు. ఇద్దరికి తాయెత్తులు కట్టి, పూజలుచేయిస్తూ కలవనీయకుండా అడ్డుపడుతున్నారు. ఒకసారి డాక్టర్ వద్దకు తీసుకుని వెళితే స్పర్మ్‌కౌంట్ తక్కువగా ఉందని చెప్పారు. మందులు కూడ ఇచ్చారు. అయితే పూర్తి సఫలత సిద్ధించకపోవడంతో మా అత్త మామలు డాక్టర్ల కంటే ఆకుపసరును నమ్ముకున్నారు. మా వారిలో కొంత సామర్థ్య లోపం కూడ ఉంది.ఆ విషయం చెప్పినందుకు నాపై నిందలు వేస్తున్నారు. నాకు ఒక మగాడు చాలడని నేను తిరుగుబోతు అంటూ అతని తల్లిదండ్రులకు చాడీలు చెప్పారు. తల్లి లాంటి మా అత్తకు పరిస్థితిని వివరిస్తే ఆమె అర్థం చేసుకోలేదు పైగా నన్ను అపార్థం చేసుకుని, నాపై కక్ష కట్టింది. మా ఆడపడుచు కూడ తల్లితో కలిసి నన్ను వదిలించుకునేందుకు కుట్రలు పన్నింది. పూజల పేరుతో నన్ను మా పుట్టింటికి పంపేశారు. మూడు నెలల తరువాత వెళితే భర్త అత్త నన్ను పట్టించుకోలేదు. ఏవో సాకులు చెప్పి నాతో గొడవ పెట్టుకున్నారు. మా అమ్మ నాన్నలకు ఫోన్ చేసి పిలిపించారు. నా ప్రవర్తన బాగాలేదని ఆరోపణలు చేశారు. నేను నా భర్తమగాడు కాదంటూ ప్రచారం చేశానని నిందలుమోపారు. పరాయి వ్యక్తులతో వివాహేతర సంబంధాలు ఉన్నాయని అంటగట్టారు. ఇక నుంచి మా ఇంటిలో ఉండవద్దంటూ వెళ్లగొట్టారు. దీనితో చేసేది లేక పోలీసులను ఆశ్రయించాము. వారు కౌన్సె లింగ్ పేరుతో నెలరోజులు తిప్పించుకుని ఆఖరికి కేసుపెట్టారు. ఇంతలోపే మావారు నాపై పలు ఆరోపణలు, నిందలు వేస్తూ కోర్టులో విడాకులు కోరుతూ పిటిషన్ వేశారు. నేను నా భర్తను వదులుకోవడానికి సిద్ధంగా లేను. ఎలాగైనా కాపురం నిలబెట్టుకోవాలని కోరుకుంటున్నాను. నేను ఎంబిఎ చదివాను మావారు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు. మా అత్తమామలు పెద్దగా చదువుకోలేదు. పల్లెటూరిలో వ్యవసాయం చేసుకుంటున్నారు. ఈ పరిస్థితులలో నా భర్తను మార్చుకునే మార్గం చెప్పండి.

**- ఒక సోదరి, కపడ.**



**జవాబు :** అమ్మా మీ సమస్య కొంత సంక్లిష్టంగా ఉంది. మీరు చెప్పి కారణాలు, అందించిన సమాచారం ప్రకారం మీ భర్త మిమ్మల్ని వదిలించుకోవడానికి చూస్తున్నారని అర్థం అవుతోంది. అయితే దాని వెనుక ఉన్న కారణాలు స్పష్టంగా తెలియడం లేదు. అమాయకత్వం వల్ల అపార్థం చేసుకున్నారా లేక ఇంకేమైన కారణాలు ఉన్నాయా అన్నది తెలియడంలేదు. కారణాలు పూర్తిగా విశ్లేషిస్తే స్పష్టమైన పరిష్కారం మార్గాలు స్ఫూరిస్తాయి. అమాయకత్వం అయితే వివేకం కలిగించి ఇద్దరినీ కలపడం సులభం. అలా కాకుండా ఇతర కారణాలతో కావాలని తప్పుడు కేసులు పెట్టేవారిని మార్చడం అంత సులభం కాదు. నిద్రపోయే వారిని లేపవచ్చు. నిద్ర నటించేవారిని లేపలేమన్నట్లు వీరిని మార్చలేము. మన కోర్టుల్లో అంత సులభంగా విడాకులు మంజూరు చేయారు. అయితే వదిలించుకోవాలని, ద్రోహ చింతనతో ఉన్నవారిని ప్రసన్నం చేసుకోవడం కష్టం. పోలీసులు, కోర్టు కేసులకంటే మీ బంధువుల ద్వారా వారిని ఒప్పించి కౌన్సెలింగ్ చేయించండి. ఎట్టి పరిస్థితులలోను బంధువులు లేదా గ్రామస్థుల సమక్షంలో గుంపు చేరి మాట్లాడటం చేయకండి. నలుగురిలో పడ్డపాము చావదు. పైగా ఎవరినైనా కాటువేసే ప్రమాదం ఉంది అంటారు. ఆకుపసురుతో పిల్లలు పుట్టరు. భార్యాభర్తలు విడిపోవడంకంటే సర్దుకుని కలిసి ఉంటే కలదు సుఖం. అన్న అంశాలు అవగతం అయితే వారిలో మార్పు వస్తుంది. దీనికి కౌన్సెలింగ్ దోహదపడుతుంది.


వ్యథ

# సతీ అనసూయ మాత

**షిరిడీలో సాయిబాబాను** దర్శించటానికి సామాన్యులే కాదు, ఎందరో మాన్యులు కూడా వచ్చేవారు. సాయి సత్తాను వారు చాటే వారు కూడా. అలా ఆనందనాథ్, గంగాఘీర్ మొదలైన వారెందరో విచ్చేసేవారు. ఇక సాయిబాబా మహా సమాధి చెందారు. భౌతికంగా ఆయన కానరాకున్నా, ఆయనను సూక్ష్మ రూపంలో దర్శించగల అసమాన్యులు ఎందరో వేంచేసేవారు. అట్టి వారిని శ్రీ శివనేశన్ స్వామీజీ సాదరంగా ఆహ్వానించే వారు. శ్రీ రామిజీ, శ్రీమతి అనాయ్ అనే పుణ్య దంపతులకు మే 5, 1926లో నాగపూర్ జిల్లా, కటోల్ తాలూకా పారాడ్‌సింగాలో అనసూయ మాత జన్మించింది. ఆమెకు బాల్యం నుండి భగవద్భక్తి అధికంగా ఉండేది. ఆమె భగమన్నామ సంకీర్తన చేయునపుడు బాహ్య దేహ స్మృతి కోల్పోయేది. ఈమె కూడా సాయి బాబా వలె లీలలను చూపేది. సాయిబాబా ఒకసారి ఇమాంభాయితో అతిథులు వస్తున్నారు. నాలుగు కోళ్లను తీసుకురా అని పంపారు. ఎవరా అతిథులు అని ఉత్సుకత. అతేడే ఆ రాత్రి మసీదు తెర వెనక దాక్కున్నాడు. పాపం సాయికి ఆ



ఆధ్యాత్మికం



సంగతి తెలియదనే భావంతో. రాత్రి రెండు గంటలకు అడుగుపైగా వ్యాసమున్న అగ్ని గోళం మసీదులోనికి దూపుకు వచ్చింది. మిరుమిట్లు గొల్పే కాంతితో మసీదు నిండిపోయింది. అప్పాభిల్ కూడా అక్కడనే ఉన్నాడు. సాయిఅరబిక్ భాషలో ఏదో ఉచ్చరించారు. 10–15 నిమిషాల తర్వాత అంతా మామూలైంది. ఇక అనసూయ మాత విషయానికొస్తే మనలను చూచుటకు చుట్టాలు వస్తారు అన్నది అక్కడున్న భక్తులతో. ఒకన పిడుగు వచ్చి కాంతిని వెదజల్లుతూ భూమిలోనికి దిగిపోయింది. ఈమెను అనేక సాధు సత్పురుషులు దర్శించారు. ఈమె షిరిడీకి వచ్చి (సాయి సమాధి అనంతరం) సాయి క్షేత్రాన్ని దర్శించింది. అప్పుడు శ్రీ శివనేషన్ స్వామీజి ఆమె పాదములపై తన శిరస్సు నుంచి నమస్కరించారు. ఇది సాధు సత్పురుషుల యందు స్వామికి గల భక్తి ప్రపత్తులను తెలుపుచున్నది. సాయిని దర్శించు వారలెవరైననూ వందనీయులే. సాయిని దర్శించిన సాధు సత్పురుషులను వారి వారి జయంతి, వర్ధంతుల నాడైనా స్మరించుట మన కర్తవ్యము.

**- యం.పి.సాయినాథ్**

## ముగ్గురు పేసర్లతో ధర్మశాల టెస్ట్‌కు

# టీమిండియా రెడీ!




**ధర్మశాల:** ఇంగ్లండ్ భారత్ జట్లమధ్య జరగనున్న చివరి టెస్టుమ్యాచ్‌కోసం భారత జట్టు సిద్ధం అయింది. కర్ణాటక బ్యాటర్ దేవ్‌దత్ పడిక్కల్ టెస్టుజట్టులోకి ఎంట్రీ ఇచ్చే ఛాన్స్ ఉంది. తొలి టెస్టుతర్వాత కెఎల్‌రాహుల్ స్థానంలో రజత్‌పటిదార్‌ను జట్టులోకి తీసుకున్నారు. వరుసగా మూడు టెస్టుల్లో ఛాన్స్ వచ్చినా పాటిదార్ ఆకట్టుకోలేకపోయాడు. దీనితో ఆతడిని తప్పించి పడిక్కల్‌ను జట్టులోకి తీసుకుంటారన్న ప్రచారం జరుగుతోంది. చివరిటెస్టులో పడిక్కల్ ఆడితే ఈసిరీస్‌ద్వారా అరంగేట్రంచేసిన ఐదో భారతక్రికెట్ అవుతాడు. ఇప్పటికే రజత్ పాటిదార్, సర్ఫరాజ్‌ఖాన్, ధ్రువ్‌జురేల్ ఆకాశ్‌దీప్ ఈ సిరీస్‌ద్వారా టీమిండియాలో అడుగుపెట్టారు. నాలుగో టెస్టులో బుమ్రాకు విశ్రాంతి కల్పించడంతో బెంగాల్‌పేసర్ ఇు చివరి టెస్టులో పక్కనపెట్టే అవకాశం ఉంద. ఇముగ్గురుపేసర్లతో ఆడాలనిచూస్తే మాత్రంకుల్దీప్ యాదవ్‌స్థానంలో బుమ్రా బరిలోకి వస్తాడు. సూపర్‌ఫామ్‌లో ఉన్న యశస్విజైస్వాల్ నాలుగు టెస్టుల్లో 93.57 సగటుతో 655 పరుగులుచేసాడు. కెప్టెన్ రోహిత్ చివరి టెస్టులోనూ ఓపెనర్లుగా బరిలోకి దిగడం ఖాయమే. హైదరాబాద్ టెస్టులో విఫలం అయినా విశాఖ టెస్టులో శతకంతో ఫామ్‌లోకి వచ్చిన శుభ్‌మన్‌గిల్ నాలుగో టెస్టు చివరివరకూ క్రీజ్‌లో ఉండి జట్టును గెలిపించాడు. ఈసిరీస్‌లో 48.85సగటుతో 342 పరుగులు చేసిన గిల్ చివరిటెస్టులోనూ మూడోస్థానంలో రావచ్చు. నాలుగోప్లేస్‌లో మాత్రం దేవ్‌దత్ పడిక్కల్ ఆడవచ్చని చెపుతున్నారు. రంజీట్రోఫీలో కర్ణాటక తరపున ఆరు ఇన్నింగ్స్‌లో 556 పరుగులుచేసాడు. ఐదో స్థానంలో సర్ఫరాజ్‌ఖాన్ బరిలోకి దిగుతాడు. ప్రస్తుత సిరీస్‌లో 217 పరుగులుచేయడంతోపాటు 17 వికెట్లుతీసిన రవీంద్రజడేజా ఆరోప్లేస్‌లో వస్తాడు. 8వ ప్లేస్‌లో రవిచంద్రన్ అశ్విన్, 9వ స్థానంలో కుల్దీప్‌యాదవ్ లేదా ఆకాశ్‌దీప్ పదో స్థానంలో మహ్మద్‌షిరాజ్, పదకొడో ప్లేస్‌లో బుమ్రాలు బరిలోకి వస్తారు. పేస్‌కు అనుకూలించే ధర్మసాల పిచ్‌పై బుమ్రా, సిరాజ్‌ల బౌలింగ్ ఇపుడు కీలకం.




# హెల్త్ ఎమర్జెన్సీవల్లనే అశ్విన్ ఇంటికి వచ్చాడు..

## -సతీమణి ప్రీతి వివరణ

**చెన్నై:** టీమిండియా స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ రాజ్‌కోట్ టెస్టుమధ్యలోనే ఇంటికి పోవడం వెనుక ఆయన తల్లి ఒక్కసారిగా అనారోగ్యం పాలుకావడమే. ఫ్యామిలీ ఎమర్జెన్సీయే ఆతడిని వెంటనే ఇంటికి రప్పించింది. వందో టెస్టు ఆడుతున్న క్రమంలో అశ్విన్ సతీమణి ప్రీతి తొలిసారి స్పందించారు. రాజ్‌కోట్ టెస్టు జరుగుతోందని, అశ్విన్ 500 వికెట్ల ఘనత సాధించాడని, కాసేపటికే మా పిల్లలు స్కూలునుంచి తిరిగి వచ్చారని, మేమంతా అశ్విన్‌కుఅ భినందనలు చెపుతూ కాల్‌చేస్తున్నవారికి సమాధానాలిస్తున్నామని, ఆసమయంలో మా అత్తయ్య ఒక్కసారిగా కుప్పకూలిపోయారని, వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లామని, ఆసమయంలో అశ్విన్‌కు వెంటనే చెప్పకూడదని భావించి ఛతేశ్వర్ పుజారాకు కాల్‌చేసి వివరించానని ప్రీతి చెప్పింది. పుజారా కుటుంబం మాకు గొప్పసాయం చేసింది. స్కానింగ్ రిపోర్టులుచూసాక అశ్విన్ తలివద్దనే ఉంటే బాగుంటుందని వైద్యులు చెప్పారని, వెంటనే అశ్విన్‌కు కాల్‌చేసామని వివరించింది. అశ్విన్ వెంటనే బయలుదేరేందుకు సాయంచేసిన కెప్టెన్ రోహిత్‌శర్మ, కోచ్ రాహుల్‌ద్రవిడ్, బిసిసిఐకి ధన్యవాదాలు ఆఇతడు ఇంటికి చేరుకోడానికి అన్ని ఏర్పాట్లుచేసారని, ఆరోజు రాత్రి పొద్దుపోయాక అశ్విన్ ఇంటికి వచ్చాడని ప్రీతి చెప్పింది. నేరుగా ఆసుపత్రికి చేరుకుని ఐసియులోని తల్లినిచూసాడని, భావోద్వేగానికి లోనయ్యాడనిఆతని భార్య వివరించింది. కోలుకున్న తర్వాత జట్టులో చేరాలని కోరామని, గేమ్‌ను మధ్యలోనే వదలడం ఆతడి వ్యక్తిత్వం కాదని, తన జట్టును గెలిపించలేకపోతే గిల్టీగా ఉంటాడని, అందువల్లనే వెంటనేమళ్లీ జట్టులో చేరాడని ప్రీతి వివరించారు.

## ముంబయిలో గల్లీక్రికెట్

# టోర్నీ షురూ!

### టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్ నటుల చేతుల్లో టీమ్‌లు

### టెన్నిస్‌బాల్‌క్రికెట్ టి10కు భారీ పాపులారిటీ

**ముంబయి:** ఇండియన్‌స్ట్రీట్ ప్రీమియర్‌లీగ్ 2024 అరంగేట్ర సీజన్‌కు రంగం సిద్ధంచేసారు. టెన్నిస్ బాల్‌తో జరిగే ఈ టి10 క్రికెట్ లీగ్‌లో భారత స్టార్ హీరోలు భాగమయ్యారు. ఆరునుంచి 15వరకూ ఈ గల్లి క్రికెట్‌టోర్నీ జరుగుతుంది. మహారాష్ట్ర దాదోజి కొండదేవ్ స్టేడియంలో ఈసీజన్ మ్యాచ్‌లు జరుగుతాయి. మొత్తం ఆరుజట్లు తలపడుతున్నాయి. మాజీ ముంబై, శ్రీనగర్ కెవీర్, ఫాల్కన్ రైజర్స్ హైదరాబాద్, చెన్నై సింగమ్స్, బెంగళూరు స్ట్రైకర్స్, టైగర్స్ ఆఫ్ కోల్‌కత్తా జట్లు ఈటోర్నీటైటిల్ కోసం పోటీపడుతున్నాయి. ఫాల్కన్ రైజర్స్ హైదరాబాద్ ఝట్టును టాలీవుడ్ స్టార్ రామ్‌చరణ్ కొనుగోలుచేసాడు. మాజీ ముంబై ఫ్రాంచైజీని అమితాబ్ బచ్చన్, చెన్నై సింగమ్స్‌ను సూర్యశివకుమార్, బెంగళూరుస్ట్రైకర్స్ హృతిక్‌రోషన్, టైగర్స్ ఆఫ్ కోల్‌కత్తా జట్టును సైఫ్ ఆలీఖాన్ కరీనా కపూర్‌లు కొనుగోలు చేసారు. టోర్నీకి మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి చీఫ్ మెంటార్‌గా ఉన్నారు. మాజీ క్రికెటర్లుప్రవీణ్ ఆమ్రే, జతిన్ పరాంజపేలు సెలక్షన్ కమిటీ సభ్యులుగా ఉన్నారు. తొలిమ్యాచ్‌లో శ్రీనగర్‌కెవీర్ వర్సెస్ మాజీ ముంబయి జట్లు తలపడుతున్నాయి. ఫాల్కన్‌రైజర్స్ హైదరాబాద్ శుక్రవారం బెంగళూరు స్ట్రైకర్స్‌తో తలపడుతుంది.



## జలపాతాల్లో ఇంగ్లిష్ క్రికెటర్ల జలకాలు!

**ధర్మశాల:** ఐదు మ్యాచ్‌ల టెస్టుసిరీస్‌కోసం భారత్‌లో ఉన్న ఇంగ్లండ్‌క్రికెట్ జట్టు చివరి టెస్టుమ్యాచ్‌కోసం ధర్మశాల చేరుకుంది. మ్యాచ్‌కుముందు లభించిన విరామ సమయాన్ని ఇంగ్లండ్‌క్రికెటర్లు వినియోగించుకుంటున్నారు. ప్రకృతి ఒడిలోసేద తీరుతూ విరామసమయం ఆస్వాదిస్తున్నారు. ఇంగ్లండ్ వెటరన్ బౌలర్ జేమ్స్ ఆండర్సన్ సహచర క్రికెటర్లతోకలిసి స్థానిక జలపాతంలో రీఫ్రెష్ అయ్యాడు. ఇక్కడి వాతావరణం వారికి బాగాకనెక్ట్ అయింది. హిమాచల్‌ప్రదేశ్ శీతల రాజధాని అయిన ధర్మశాల ఇంగ్లండ్ వాతావరణానికి చాలా దగ్గరగా ఉంటుంది. ఈ ప్రాంతంప్రకృతి సౌందర్యానికి పెట్టిందిపేరు. ఇక్కడ జలపాతాలు, ఎత్తయినమంచుకొండలు, భూతల స్వర్గాన్ని తలపిస్తాయి. అందుకే ఈప్రాంతానికి చేరినవెంటనే ఇంగ్లీష్‌క్రికెటర్లు జలపాతంలో జలకాలాడుతూ సేదతీరారు. ధర్మశాలపరిసరాల్లోని జలపాతాలు, ఎత్తయినమంచుకొండలు భూతల స్వర్గాన్ని తలపిస్తుంటాయి. అందుకేనేమో ఇంగ్లీషు క్రికెటర్లకు ఈప్రాంతం బాగా నచ్చేసింది.

## అక్షయ్ బౌలింగ్‌లో సిక్సర్ బాదిన క్రికెట్ దిగ్గజం సచిన్!

**ముంబయి:** లోకల్ ట్యాలెంట్‌ను వెలికితీసే లక్ష్యంతో ఆవిర్భవించిన ఇండియన్‌స్ట్రీట్ ప్రీమియర్ టి10 లీగ్ తొలిరోజు క్రికెట్, సినీరంగ దిగ్గజాల సమక్షంలో ప్రారంభం అయింది. లాంఛనంగాప్రారంభించేందుకు అక్షయ్‌కుమార్ వేసిన బౌలింగ్‌లో క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ సిక్సర్ బాదేశాడు. తొలిరోజు టోర్నీకి సచిన్‌తోపాటు తమిళనటుడు సూర్య, అక్షయ్‌కుమార్, టాలీవుడ్ యువ నటుడు రామ్‌చరణ్‌లు పాల్గొన్నారు. టోర్నీ ప్రారంభానికి ముందు వీరందరితో ట్రిపుల్ ఆర్ సినిమాలోని నాటునాటు పాటకు స్టెప్పులు వేసారు. సచిన్ సారథ్యంలోని టీమ్ మాస్టర్స్ ఎలివెన్ జట్టు అక్షయ్‌కుమార్ నేతృత్వంలోని టీమ్ ఖిలాడీతో ప్రాక్టీస్ మ్యాచ్ ఆడింది. ఈ మ్యాచ్‌లో సచిన్ అమిర్‌హుసేన్ అనే దివ్యాంగ క్రికెటర్‌తో కలిసి ఇన్నింగ్స్ ప్రారంభించాడు. అక్షయ్‌కుమార్‌వేసిన తొలి ఓవర్‌లోనే సచిన్ భారీ సిక్సర్ బాదాడు.



# పాకిస్థాన్ క్రికెటర్ల ఫిట్‌నెస్‌కు ఆర్మీశిక్షణ

## సిక్సర్లకోసం పిసిబి చీఫ్ పాట్లు




**కరాచి:** పాకిస్థాన్‌క్రికెటర్లు ఫిట్‌నెస్ పరంగా ఇతరవిదేశీ క్రికెటర్లకు సరితూగడంలేదని పాకిస్తాన్‌క్రికెట్‌బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. పిఎస్‌ఎల్ సీజన్‌ముగిసిన వెంటనే జాతీయజట్టు సభ్యులందరికీ పాక్ సైన్యంలో శిక్షణ ఇప్పించాలని నిర్ణయించింది. సైన్యంలో శిక్షణతో ఆటగాళ్ల ఫిట్‌నెస్ మెరుగుపడు తుందని భావిస్తోంది. విదేశా ఆటగాళ్ల తరహాలో పాకిస్థాన్ ఆటగాళ్లు ఫిట్‌గా లేకపోవడం, తరచూ గాయాలబారిన పడుతుండటం సిక్సర్లు కొట్టలేకపోవడంతో పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు ఈనిర్ణయం తీసుకుంది. విదేశీ ఆటగాళ్లలా ఫిట్‌గా ఉండాలంటే పిక్‌క్రికెటర్లకు ఆర్మీ శిక్షణ అవసరమని పిసిబి భావిస్తోంది. ఇదే సమాచారం క్రికెటర్లు చెప్పామని పీసీబీ ఛైర్మన్ మొహిసిన్ నక్వీ తెలిపారు. పిఎస్‌ఎల్‌ముగిసిన వెంటనే పాకిస్థాన్ ఆర్మీతో పదిరోజుల శిక్షణశిబిరం ఉంటుందన్నారు. ఆటగాళ్లు సిక్స్‌లు బాదడంలో ఇబ్బంది పడుతుండటంతో ఈనిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. లాహోర్‌లో తానుచూసిన కొన్ని మ్యాచ్‌ల్లో పాకిస్థాన్ బ్యాటర్లు ఎవరూ కూడా సిక్స్‌లు కొట్టలేకపోయారు. బంతిని స్టాండ్స్‌లోకి పంపించలేకపోయారు. విదేశీక్రికెటర్లు సులువుగా సిక్సర్లు బాదేస్తున్నారని, పిఎస్‌ఎల్‌ముగిసిన వెంటనే న్యూజిలాండ్, ఐర్లాండ్, ఇంగ్లండ్‌తో ద్వైపాక్షిక సిరీస్‌లున్నాయని, జూన్‌లో టి20 ప్రపంచకప్ ఉందని, ఫిట్‌నెస్ శిబిరం నిర్వహించేందుకు తగినంత సమయం కూడా లేదని నక్వీ అన్నారు. కాకుల్‌మిలిటరీ అకాడమీలో మార్చి 25నుంచి ఏప్రిల్ 8వరకూ ఆర్మీ శిక్షణశిబిరం నిర్వహిస్తామని పాక్‌సైనిక అధికారులు క్రికెటర్లకు సాయం అందిస్తారన్నారు. విదేశీ టీమ్స్ అనుసరించే ఫిట్‌నెస్‌ప్రమాణాలు పాటించాలని, యోయోటెస్ట్‌తో ఆటగాళ్ల ఫిట్‌నెస్‌ను తరచూ చెక్‌చేయాలనిసూచనలు అందుతున్నాయి.

# వాణిజ్యం

# 7 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా భారత్ : క్రిసిల్

**న్యూఢిల్లీ, మార్చి 6:** భారత్ జిడిపి వృద్ధి 2025 ఆర్థిక సంవత్సరంలో 6.8శాతంగా ఉంటుందని ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ అంచనా వేసింది. అలాగే 2031 నాటికి దేశ ఆర్థిక వ్యవస్థ 7 లక్షల కోట్ల డాలర్లకు చేరుకుంటుందని, ఎగువ -మధ్య ఆదాయ దేశంగా భారత్ మారుతుందని రేటింగ్ ఏజెన్సీ పేర్కొంది. క్రిసిల్ తాజాగా విడుదల చేసిన ఇండియా ఔట్ లుక్ నివేదికలో 2031 నాటికి మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించడానికి భారత్‌కు సానుకూల అంశాలున్నాయి. తలసరి ఆదాయం యుఎస్‌డి 4,500కి పెరగడంతో ఎగువ మధ్య-ఆదాయ దేశాల క్లబ్‌లో భారత్ చేరుతుందని క్రిసిల్ తెలిపింది. ప్రస్తుతం భారత్ 3.6 లక్షల కోట్ల డాలర్ల జిడిపితో యుఎస్, చైనా, జపాన్, జర్మనీల తర్వాత ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. నిర్మాణాత్మక సంస్కరణల ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా పుంజుకుంటుంది. తయారీ -సేవల రంగాలు దృఢమైన వృద్ధిని కనబరుస్తాయి. త్వరలో ప్రపంచ దేశాలకు గట్టిపోటీనిస్తూ అన్ని రంగాల్లో వృద్ధితో భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుందని నివేదిక అంచనా వేసింది. నిరంతర సంస్కరణలు, మెరుగైన ప్రపంచ పోటీతత్వం, కీలక రంగాల్లో అధిక సామర్థ్య వినియోగం, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్‌పై నమ్మకం, రుణదాతల బలమైన బ్యాలెన్స్ షీట్‌లు, సరఫరా గొలుసును పెంచడం ద్వారా భారతదేశ జిడిపిలో తయారీ రంగం వాటా 2031 ఆర్థిక సంవత్సరంలో అంచనా వేసిన 20 శాతానికి మించి పెరుగుతుందని క్రిసిల్ మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ అమిష్ మెహతా అన్నారు. వేగంగా వృద్ధి చెందుతున్న ఎమర్జింగ్ సెక్టార్‌లు ఎలక్ట్రానిక్స్, ఇవి, ఎనర్జీ ట్రాన్సిషన్- ఇంటెన్సివ్ పెరుగుతున్న క్యాపెక్స్‌లో 16 శాతం వాటాను కలిగిఉన్నాయి. దేశీయ ప్రపంచ డిమాండ్‌కు అనుగుణంగా తయారీ -సేవలు రెండింటికీ మంచి అవకాశాలు ఉన్నాయని క్రిసిల్‌చీఫ్ ఎకనమిస్ట్ ధర్మ కీర్తి జోషి అన్నారు.




## ఎలక్ట్రిక్ వాహనాలతోనే ఎక్కువ కాలుష్యం

**న్యూఢిల్లీ, మార్చి 6:** భూమి పైన వాతావరణం దెబ్బతింటోందని, దాన్నికాపాడేందుకని భారత్‌తో పాటు అంతర్జాతీయంగా అనేక ప్రధాన దేశాలు పర్యావరణ అనుకూల రవాణాపై దృష్టిసారించాయి. ఈక్రమంలోనే ఎలక్ట్రిక్ వాహనాలకు పెద్ద ఎత్తున డిమాండ్ ఏర్పడింది. వాహనాల కాలుష్యం తగ్గించేందుకు ఈవీలను ప్రత్యామ్నాయంగా అందరూ భావిస్తున్నారు. ప్రస్తుతం ఈవీలు చాలా వరకు సాధారణ జీవితంలో భాగంగా మారిపోయా యి. అయితే తాజా ఓ పరిశోధనా సంస్థ సంచలన అధ్యయనం విడుదల చేసింది. పెట్రోల్,డీజిల్ వాహనాల కంటే ఈవీలే ఎక్కువ కర్బన ఉద్గారాలను విడుదల చేస్తున్నాయని ప్రముఖ ఎమిషన్ అనలిటిక్స్ తన అధ్యయనంలో పేర్కొంది. రెండు రకాల వాహనాల్లోని బ్రేకింగ్, టైర్ల నుంచి విడుదలవుతున్న కాలుష్యంపై సంస్థ అధ్యయనం చేసింది. సాంప్రదాయ ఇంధన కార్ల ఇంజిన్ కంటే ఈవీల్లో బ్యాటరీల బరువు అధికంగా ఉంటుంది. దీనివల్ల బ్రేక్ వేసిన సమయంలో టైర్లపై ఎక్కువఒత్తిడి ఏర్పడి హానికారక రసాయనాలు విడుదల అవుతున్నట్లు సంస్థ తెలిపింది. ఇది పెట్రోల్, డీజిల్ కార్లలో విడుదలయ్యే దాని కంటే 1850 రెట్లు అధికమని పేర్కొంది. టైర్ల తయారీలో సింథటిక్ రబ్బర్, ముడి చమురును వినియోగిస్తారు. దీనివల్లే ఈ హానికారక రసాయనాలు వెలువడుతున్నట్లు ఎమిషన్ అనలిటిక్స్ వివరించింది. ప్రస్తుతం చాలా దేశాలు ఈవీలకు మారుతున్నాయి. భవిష్యత్తులో వీటి వినియోగం పెరిగితే, ఎలక్ట్రిక్ వాహనాల తయారీ కంపెనీలు బ్రేకింగ్ సిస్టమ్, టైర్ల నుంచి విడుదల అవుతున్న కర్బన్ ఉద్గారాలను తగ్గించడంపై దృష్టిసారించాలని సంస్థ అభిప్రాయపడింది.



## 20% క్షీణించిన ఐఐఎఫ్ఎల్

**ముంబై, మార్చి 6:** ఈ యేడాది ప్రారంభం నుంచి రిజర్వ్ బ్యాంకు తీసుకుంటున్న నిర్ణయాలు పలు సంచనాలకు కారణం అవుతున్నాయి. కరోనా తర్వాత బ్యాంకింగ్ వ్యవస్థను స్థిరంగా ఉంచే క్రమంలో ఆర్‌బిఐ కఠిన వైఖరి మంచిదే అయినప్పటికీ అటు కంపెనీలతో పాటు వాటిలో ఇన్వెస్ట్ చేసిన వ్యక్తులు ఆందోళనకు గురవుతున్నారు. రెండు రోజుల ముందు ప్రముఖ బ్రోకరేజ్ సంస్థ, గోల్డ్ లోన్ వ్యాపారంలో పేరున్న కంపెనీ ఐఐఎఫ్ఎల్ బంగారు రుణాల వ్యాపారాన్ని తక్షణం నిలిపివేయాలని ఆర్‌బిఐ ఆదేశించింది. దీంతో వరుసగా రెండో రోజు కూడా కంపెనీ షేర్లు 20శాతం క్షీణతను నమోదు చేశాయి. దీంతో చాలా మంది పెట్టుబడిదారులు కంపెనీ భవితవ్యం, లాభదాయకతపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గోల్డ్ లోన్ వ్యాపారాన్ని పూర్తిగా నిలిపివేయడం వల్ల కంపెనీ ఆదాయాలు దెబ్బతిని రానున్న త్రైమాసిక ఫలితాల్లో ప్రభావం బయటపడుతుందని వారు చెబుతున్నారు. ఐఐఎఫ్ఎల్‌పై రిజర్వ్ బ్యాంకు ఆంక్షలు మాత్రం ఇదే వ్యాపారంలో ఉన్న మణప్పురం, ముత్తూట్ ఫైనాన్స్ కంపెనీల షేర్లు లాభపడ్డాయి.




అలాగే విదేశీ బ్రోకరేజ్ హౌస్ జెఫరీస్ ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ షేర్లను డౌన్‌గ్రేడ్ చేసింది. బ్రోకరేజ్ కంపెనీ షేర్ల టార్గెట్ ధరను 765 రూపాయల నుంచి 435రూపాయలకి తగ్గించింది. గోల్డ్ లోన్ వ్యాపారంపై ఆర్‌బిఐ చర్యలు లాభదాయకతను ప్రభావితం చేస్తాయని జెఫరీస్ అభిప్రాయం వ్యక్తం చేసింది. ఈ సంవత్సరం ఇప్పటి వరకు ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ షేర్లు సుమారు 37శాతం క్షీణించాయి.


## ఆల్‌టైమ్ గరిష్టానికి సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, మార్చి 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు మరోసారి సరికొత్త జీవనకాల గరిష్టాలను నమోదు చేశాయి. అంతర్జాతీయ మార్కెట్ల మిశ్రమ సంకేతాలతో ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు, మధ్యాహ్నం తర్వాత అమాంతం పుంజుకున్నాయి. ముఖ్యంగా ప్రైవేట్ బ్యాంకు షేర్లు కొనుగోళ్ల మద్దతుతో రాణించాయి. సెన్సెక్స్ ఉదయం 73,587 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. మధ్యాహ్నం వరకు నష్టాల్లోనే కొనసాగింది. తర్వాత కొనుగోళ్ల మద్దతుతో బలంగా పుంజుకుంది. ఇంట్రాడేలో 74,151.27 పాయింట్ల వద్ద జీవనకాల గరిష్టానికి చేరింది. చివరికి 408.86 పాయింట్ల లాభంతో 74,085.99 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 117.75 పాయింట్ల లాభంతో 22,474 పాయింట్ల వద్ద నిలిచింది. ఇంట్రాడేలో 22,497.20 పాయింట్ల వద్ద జీవనకాల గరిష్టానికి చేరింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.83గా నిలిచింది. కోటాక్ మహీంద్రా బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, భారతీఎయిర్‌టెల్, సన్‌ఫార్మా, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి షేర్లు రాణించాయి. అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎన్‌టిపిసి, మారుతి సుజుకి, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఆసియా మార్కెట్లో మిశ్రమంగా ముగియగా, యూరప్ మార్కెట్లు లాభాల్లో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ 82.70 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా, ఔన్సు బంగారం 2134 డాలర్ల వద్ద కొనసాగుతోంది. స్మాల్ అండ్ మిడ్‌క్యాప్ కేటగిరీలోని కంపెనీల్లో పెట్టుబడులు పెట్టిన ఇన్వెస్టర్లు అమ్మకాలకు దిగడంతో బుధవారం సూచీలు క్షీణించాయి. అధిక వాల్యుయేషన్ల కారణంగా ఈ కేటగిరీలోని కంపెనీల షేర్లలో ముందస్తుగా లాభాల స్వీకరణకు రిటైల్ ఇన్వెస్టర్ల వెళ్లినట్లు మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. బిఎస్ఇలో మిడ్‌క్యాప్ 1.4శాతం క్షీణించగా, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 2.2శాతం దిగువన ట్రేడవుతోంది.





## పతనం దిశగా జొమాటో

**ముంబై, మార్చి 6:** దేశీయ ఫుడ్ డెలివరీ స్టార్టప్ కంపెనీ జొమాటో షేర్లు బుధవారం దాదాపు 5శాతం క్షీణతను నమోదుచేశాయి. జొమాటో కంపెనీలోని 19 కోట్ల షేర్లు అంటే కంపెనీలో దాదాపు 2.1శాతం వాటాను యాంట్ పిన్ సింగపూర్ హోల్డింగ్స్ విక్రయించనున్నట్లు తెలుస్తోంది. ఈ బ్లాక్ డీల్ విలువ దాదాపు రూ.3,112 కోట్లుగా ఒక్కో షేరు యావరేజ్ దర రూ.160గా జరిగినట్లు తెలుస్తోంది. వాస్తవానికి డీల్‌కి ముందర కంపెనీలో యాంట్ ఫిన్ 6.42శాతం వాటాను హోల్డ్ చేస్తుండగా, అది డీల్ తర్వాత 4.42 శాతానికి తగ్గనుందని తెలుస్తోంది. ఇంత భారీ మొత్తంలో పెట్టుబడిదారులు తమ డబ్బును వెనక్కి తీసుకోవడంతో దేశీయ రిటైల్ ఇన్వెస్టర్లు సైతం ఆందోళన చెందుతున్నారు. దీంతో చాలా మంది తమ వాటాలను విక్రయించేందుకు దిగటంతో స్టాక్ ఇంట్రాడేలో 4.55శాతానికిపైగా క్షీణతను నమోదు చేసింది. వాస్తవానికి యాంట్ ఫిన్ సింగపూర్ చైనా ఇ-కామర్స్ దిగ్గజం అలీబాబా అనుబంధ పెట్టుబడి సంస్థ. దీనికి ముందు సోమవారం నాడు జొమాటో కంపెనీ షేర్లు తమ కొత్త గరిష్టాలకు చేరుకుంది. ఫుడ్ డెలివరీ స్టార్టప్ లాభదాయకత పెరగడంతో పాటు భవిష్యత్తు వృద్ధిపై సానుకూలతలు షేర్ దర పెరుగుదలకు కారణంగా నిలిచాయి. గడచిన మూడు నెలల కాలంలో కంపెనీ షేర్లు 42శాతం వృద్ధిని నమోదు చేశాయి. కంపెనీ ఆదాయాలు మెరుగుపడుతూ బలమైన పనితీరును కనబరుస్తున్న ప్రస్తుత తరుణంలో స్టాక్ ధరలు భారీగా పెరిగాయి. అందుకే ఇదే సరైన సమయంగా భావించిన యాంట్ ఫిన్ తన పెట్టుబడులను ఉపసంహరించుకుందని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం టెక్ ఆధారిత ఫుడ్ డెలివరీ స్టార్టప్ జొమాటో మార్కెట్ టర్నోవర్ రూ.1.46 లక్షల కోట్లుగా ఉంది.




## ల్యాంకో అమర్‌కంటక్ పవర్‌పై అదానీ ఫోకస్

**ముంబై, మార్చి 6:** గౌతమ్ అదానీ దాదాపు యేడాది తర్వాత తిరిగి కొనుగోళ్ల దూడుకు పెంచినట్లు కనిపిస్తోంది. గతంలో మాదిరిగా దివాలా తీసిన కంపెనీలపై కొనుగోలు చేసే ప్రక్రియను అదానీ వేగవంతం చేశారు. వివరాల్లోకి వెళితే ప్రస్తుతం అదానీ గ్రూప్ దివాలా తీసిన విద్యుత్ కంపెనీని కొనుగోలు చేయబోతోంది. అదానీ గ్రూప్ సంస్థ అదానీ పవర్ దివాలా ప్రక్రియలో ఉన్న ల్యాంకో అమర్‌కంటక్ పవర్‌ను కొనుగోలు చేయడానికి రుణదాతల ఆమోదం పొందింది. వాస్తవానికి ల్యాంకో అమర్‌కంటక్ పవర్ ఛత్తీస్‌గఢ్‌లోని కోర్బా జిల్లాలో 300 మెగావాట్ల థర్మల్ పవర్ రెండు యూనిట్లను నిర్వహిస్తోంది. ఈ థర్మల్ పవర్ ప్లాంట్ సామర్థ్యాన్ని దూకుడుగా విస్తరించాలని అదానీ యోచిస్తున్నారు. దివాలా పరిష్కార ప్రక్రియ కింద కంపెనీ కొనుగోలు కోసం అదానా పవర్ ఎంత మొత్తం బిడ్ చేసింది అనేది వెల్లడించలేదు. దివాలా తీసిన ల్యాంకో అమర్‌కంటక్ పవర్‌ను కొనుగోలు చేసే రిజల్యూషన్ ప్లాన్‌కు అదానీ పవర్ రుణదాతల ఆమోదం పొందిందని కంపెనీ ప్రకటించింది. అదానీ పవర్ సమర్పించిన రిజల్యూషన్ ప్లాన్‌ను ల్యాంకో అమర్‌కంటక్ పవర్ క్రెడిటర్స్ కమిటీ ఆమోదించిందని అందులో పేర్కొంది. ల్యాంకో యూనిట్‌ను కొనుగోలు చేసేందుకు కంపెనీ లెటర్ ఆఫ్ ఇంటెంట్‌ను అందుకుంది. 2019లో రిజల్యూషన్ ప్రక్రియ కోసం ఆస్తులను ఆమోదించినట్లు కంపెనీ తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దివాలా మార్గంలో




అదానీ పవర్ కొత్త కొనుగోలు చేయడం ఇది రెండోసారి. గత యేడాది డిసెంబర్‌లో కోస్టల్ ఎనర్జీకి చెందిన రిజల్యూషన్ ప్రొఫెషనల్ నుంచి రూ.3,450 కోట్ల బిడ్‌కు అదానీ పవర్ కన్సార్టియం ఎల్‌వోఐని పొందిన విషయం విదితమే.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.